ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Guntur, Srikakulam

28-1-2024 ఆదివారం సంపుటి: 29 సంచిక: 358 పేజీలు: 10+4 వెల: 8.00

ఆమెకు 692 కోట్లు చెల్లించాల్సిందే ట్రంప్‌కు భారీ జరిమానా 5

కేరళ గవర్నర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నిరసన సెగ



## మరాఠా డిమాండ్లకు సర్కార్ ఓకే

### ఆమరణ దీక్ష విరమించిన ఉద్యమ నేత

**ముంబయి, జనవరి 27:** తమను ఒబిసిలుగా గుర్తించి, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆమరణదీక్షకు దిగిన మరాఠా ఉద్యమ నేత మనోజ్ జరంగే పాటిల్ శనివారం తన నిరసనను విరమించారు. అన్ని డిమాండ్లను మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంతో జరంగేపాటిల్ తన దీక్షను విరమించినట్లు ప్రకటించారు.
ముంబయిలో శుక్రవారం నుంచి పాటిల్ నిరాహార దీక్షకు దిగారు. ఒబిసి కేటగిరీ కింద తమకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని మరాఠాలు గత కొన్నాళ్లుగా ఆందోళనలు చేస్తున్నారు. మరాఠాలందరికీ కుంబీ సర్టిఫికెట్లు, కేజీ నుంచి పిజి వరకు ఉచిత విద్య, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో మరాఠాలకు రిజర్వేషన్లు పాటిల్ డిమాండ్లలో ఉన్నాయి. ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించకపోతే మేము ఏమి చేయగలమో చేసి చూపుతాం అని పాటిల్ హెచ్చరించాడు. దీంతో మహారాష్ట్రలోని ఏక్‌నాథ్ షిండే సర్కార్ అప్రమత్తమ యింది. శుక్రవారం రాత్రి జరంగేపాటిల్‌ను మహారాష్ట్ర మంత్రులు ఇద్దరు కలిసి, ప్రభుత్వం అన్ని డిమాండ్లను అంగీకరించిందని చెప్పారని ఆందోళనకారులు తెలి పారు.
సిఎం ఏక్‌నాథ్ షిండే సైతం దీక్షా స్థలికి చేరుకుని సంప్రదింపులు జరిపి, ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేసినట్లు తెలుస్తోంది.
ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించడంతో వాసాయ్‌లో ఆదివారం భారీ విజయోత్సవ సభను నిర్వహించాలని నిర్ణయించారు. మరాఠా సామాజికవర్గం రిజర్వేషన్ల డిమాండ్ ఆ సంఘం నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య చర్చలకు కేంద్ర బిందువుగా మారింది.

## 12 స్థానాల్లో వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థులు ఖరారు

### రేపు ఇన్‌చార్జిల ఐదో జాబితా విడుదల

### కొత్త లిస్టులో 11 మంది కొత్తవారే!

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 12 పార్లమెంటు నియోజకవర్గాలకు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్లు కీలక సమాచారం. ఇప్పటికే నాలుగు విడుతల జాబితాలను విడుదల చేసిన వైకాంగ్రెస్ పార్టీ ఆరు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులన (ఇన్‌చార్జీలను) ప్రకటించింది. ఈ క్రమంలో అయిదవ జాబితా విడుదలవుతుందనే ప్రచారం తీవ్రంగా జరుగుతున్నా, ఇప్పటి వరకు విడుదల కాలేదు. ఈ క్రమంలో సిఎం జగన్ ఉత్తరాంధ్ర నుంచి సిద్ధం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారమే లక్ష్యంగా ఈ సభ జరుగుతుంది. దాంతో సిఎం జగన్ అయిదువ జాబితాను సోమవారం విడుదల చేస్తారన్నది కీలక సమాచారం.
ఈ జాబితా దాదాపు 12మంది లోక్‌సభ నియోజక వర్గాలకు సంబంధించి ఉంటుందన్నారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని విజయ నగరం ఎంపీ స్థానం మజ్జి శ్రీనివాస్, అనకాపల్లి ఎంపి స్థానం మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు, కాకినాడ చలమలశెట్టి సునీల్‌కు, రాజమండ్రి పార్లమెంట్ గుడూరు శ్రీనివాస్, పద్మలతలో ఒక్కరికి, అమలాపురం ఉన్నమట్ల ఎలీజాకు, నరసాపురం గోకరాజు గంగరాజు లేని పక్షంలో ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి. గుంటూరు కావేటి మనోహర్ లేదా ఉమ్మారెడ్డి వెంకట రమణకు, నరసరావు పేట మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు, కర్నూలు బీవై రామయ్యకు, నంద్యాల ఎంపీకి ఖాదర్ బాషా లేని పక్షంలో ఆలీ, ఒంగోలు పార్లమెంటు స్థానానికి మాగుంట శ్రీనివాస్‌రెడ్డి లేని పక్షంలో ఇంకొకరికి, నెల్లూరు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఇచ్చే ఆలోచన చేసినట్లు చెబుతున్నారు.
అయిదవ విడుత జాబితాలో 11 మంది అసెంబ్లీ ఇన్‌చార్జీలను కొత్తవారిని ప్రకటించే అవకాశం ఉంది.

# 70 రోజుల్లో కురుక్షేత్ర ఎన్నికల యుద్ధం

### నేను అభిమన్యుణ్ని కాను.. అర్జునుడిని: సిఎం జగన్

### ఒంటరిగా పోటీ చేసే దమ్ము టిడిపికి లేదు

### దత్తపుత్రుడు సహా పార్టీలతో పొత్తులకు బాబు వెంపర్లాట

### ఉత్తరాంధ్ర నుంచి సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారాం ప్రారంభం


శనివారం ఉత్తరాంధ్ర ప్రచార సభలో ఎన్నికల నగారా మోగిస్తున్న సిఎం జగన్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో 70 రోజుల్లో సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం జరగనున్నది. ఈ కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధమైన పాండవుల సైన్యం కనిపిస్తోంది. అటు కౌరవ సైన్యం ఉంది. గజ దొంగల ముఠాఉంది కానీ ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు, అర్జునుడు. అర్జునుడికి తోడుగా కృష్ణుడిలా ఈ రాష్ట్ర ప్రజలు ఉన్నారని ముఖ్య మంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఉద్ఘాటించారు. రెండు నెలలు మనకు యుద్ధమే, ఈ రెండు నెలలు కార్యకర్తలంతా సైన్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దుష్టచతుష్టయం చేసే దుష్ప్రచారాన్ని మనందరమూ తిప్పికొట్టాలని, ఈ ఎన్నికల యుద్ధంలో 175కు 175 శాసన సభ, 25కు 25 లోక్‌సభ స్థానాలు గెలవడమే అని స్పష్టంచేశారు. 2019లో టిడిపికి వచ్చిన 23 సీట్లు కూడా రావని, ప్రస్తుతం ఎన్నికలు అభ్యర్థులు లేక టిడిపి పక్కచూపులు చూస్తోందని దుయ్యబట్టారు. విశాఖ జిల్లా భీమిలి మండలం సంగివలసలో శనివారం సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారావాన్ని ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా జరిగిన భారీ బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో వైఎస్సార్సీని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ఒంటరిగా ఎదుర్కోలేక జనసేనతో సహా పలు పార్టీల జెండాలతో జతకట్టి, కుటుంబాలను చీల్చుతూ కుట్రపన్నుతున్నారని నిప్పులు చెరి గారు. పేద ప్రజలను, రైతులను, విద్యార్థులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబుని ఆయన విరుచుకు పడ్డారు. గతంలో చంద్రబాబు 10శాతం హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో మంచి చేయాలని ఆలోచన లేదని, ఎందుకంటే చంద్రబాబు అండ్ కో పెత్తందార్లు కాబట్టి అన్నారు. టిడిపి, జనసేన పొత్తులు, జిత్తులు, కుతంత్రతాలను చిత్తు చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయితే ఏ పల్లె బాగుపడదని ఆయన అన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు ఒక్కటీ అమలు పరచలేదని, 2019 ఎన్నికలో మనపార్టీ ఇచ్చిన అన్నీ హామీలను నెరవేర్చి మీ ముందుకు వచ్చాన >>2



### పదేళ్లలో 2వేల నిరర్థక చట్టాలను రద్దు చేశాం: మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 27:** చట్టసభల్లో జరిగిన చర్చలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫాం కిందికి తీసుకొచ్చే లక్ష్యం దిశగా దేశ పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు కృషి చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ విధాన్, డిజిటల్ సంసద్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పార్ల >>2

### 40 మంది ఎంపిడిఒల బదలీ

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పలువురు అధికారులను ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆయా శాఖలో బదిలీ పర్వం జరుగుతుంది. ఈ క్రమంలోరాష్ట్రంలో 400 మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులను (ఎంపిడిఒ) ప్రభుత్వం బదిలీ చేసింది. ఎన్నికల సంఘం ఆదేశాలపై ఒకేచోట మూడేళ్లకు పైగా పనిచేస్తున్న వారికి స్థాన చలనం కల్పించింది. 2024 జూన్ 30 నాటికి మూడేళ్లు పూర్తవుతున్న వారిని సైతం బదిలీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ సూర్యకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

**92 మంది పుర కమిషనర్లు బదిలీ**

ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్రంలో 92 మంది పురపాలక కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది.

**ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు కూడా :**

ఎన్నికల నిర్వహణతో సంబంధం కలిగి, సొంత జిల్లాల్లో ఒకే చోట మూడేళ్లకు మించి పనిచేస్తున్న 92మంది ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లను ఆ శాఖ శుక్రవారం బదిలీ చేసింది.

## ప్రధాన రహదారుల విస్తరణ

### వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం

### రెండు హైవేలను కలుపుతూ కృష్ణపై బ్రిడ్జి

### రూ. 15,592 కోట్ల విలువైన ప్రాజెక్టులు: సిఎం జగన్

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రధాన రహదారుల విస్తరణ, నిర్మాణానికి పూర్తి స్థాయి కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రంలో రూ.15,592కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే పలు రహదారుల నిర్మాణం పురోగతిలో ఉంది. నిర్దేశిత వ్యవధిలో ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కార్యాచరణకు తీసుకుని రావాలని, నిధుల విషయంతో కేంద్రంతో సమ న్వయం చేసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. విజయ వాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన ఏర్పాటు పనులకు చర్యలు చేపట్టింది. ఆయా పోర్టులు, రైల్వే స్టేషన్లుకు అనుసంధానంగా రోడ్లను విస్తరిస్తుంది. పలు రహదారులను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయ రహదారులకు లింక్ చేస్తోంది. జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ, కేంద్రంనుంచి అనుమతులు, కార్యాచరణ విషయంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర అధికార యంత్రాంగం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి నేషనల్ హైవే అథారిటీతో ఎపి ప్రభుత్వ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుంటుంది. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి, మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె- పీలేరు-తిరుపతి, అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంత పురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది, ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చింద న్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ, ఎన్‌హెచ్-42కు అనుసంధానం, పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు. అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు, ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులు, ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు.
ఎన్‌హెచ్-67లో భాగంగాకావలి, ఉదయగిరి, సీతారామ పురం మధ్య ఉన్న రెండు వరుసల రహ దారిని అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు,. వైఎస్సాఆర్ కడప జిల్లా, ప్రకాశం, చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు. వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు. దీని వలన రవాణా వ్యవస్థ మెరుగు పడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమవుతుందన్నారు. >>2

## విభజన సమస్యలు అపరిష్కృతం

### జూన్‌తో ముగియనున్న గడువు

### నగదు ఆస్తులపై వీడని పీటముడి

### బడ్జెట్‌తో కేంద్రం బిజీ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం విభజన హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. పలుమార్లు కేంద్ర హోంశాఖ మధ్యవర్తిత్వంలో జరిగిన సమావేశాలు అసం పూర్తిగా మిగిలి పోవడంతో విభజన సమస్యలు తీరకుండానే ఉండిపోయాయి. వీటికి ఇంకా ఏడాదే గడువు ఉండటంతో ఇరు తెలుగు రాష్ట్రాలకు చిక్కులు తప్పేలా లేవని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తై కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కేంద్రంలో పూర్తి స్థాయి బడ్జెట్, పెండింగ్ అంశాలపై ప్రభుత్వ బిజీ అవనుంది. దీంతో చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు తీరితే చట్ట సవరణ నివార్యమేనని రాజ్యాంగ నిపుణుల భావనగా ఉంది. ఆంధ్రప్రదేవ్ పునర్విభజన చట్టంలోని 9వ షెడ్యూలలోని సంస్థల విభజన, ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. కేవలం 53 సంస్థలకు చెందిన వివాదాలే పరిష్కారానికి నోచు >>2

### బిజెపికి జైకొడుతున్న

## వైఎస్సార్సీ, టిడిపి



శనివారం ఒంగోలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

### ఎపి పిసిసి చీఫ్ షర్మిల

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసమే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిందని, ఇక్కడ టిడిపి, వైఎస్సార్సీలు బిజెపికి అమ్ముడు పోయాయని, కాబట్టే ఎపిలోకి తాను అడుగుపెట్టాల్సి వచ్చిందని ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. శనివారం ఒంగోలులో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ రక్తం ఈ బిడ్డలో >>2

## జగన్ కౌంట్‌డౌన్ షురూ!


శనివారం ఉరవకొండ బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

### ఉరవకొండలో జరిగిన 'రా కదలిరా' బహిరంగ సభలో చంద్రబాబు

### టిడిపి-జనసేన పొత్తుతోనే జగన్ పతనం ప్రారంభం

### వైఎస్సార్సీ నుండి పోటీ చేయాలంటే అభ్యర్థులకు దడ

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఓడిపోతానని జగన్‌కు తెలిసిపోయిందని అందుకే హ్యాపీగా దిగిపోతానని అంటున్నాడని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న 'రా కదలిరా' కార్యక్రమం శనివారం సాయంత్రం అనంతపురం జిల్లా ఉరవకొండలో స్థానిక ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అధ్యక్షతన జరుగగా భారీ బహిరంగ సభలో ఆయన గంటపాటు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జగన్ మొన్ననే ఓటమిని అంగీకరించాడన్నారు. 2021లో ఎవరూ నా వెంట్రుక కూడా పీకలేదన్న జగన్ 2022లో ప్లీజ్..ఫీజ్ అని అన్నాడని, 2023లో నాకు ఎవరూ లేరు మిమ్మల్నే నమ్ముకున్నానని అన్నాడని, 2024లో ఇప్పుడేమో హ్యాపీగా దిగిపోతానంటున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి-జనసేన గాలి వీస్తోందన్న చంద్రబాబు జగన్ మీటింగులకు రా కదలిరా మీటింగులకు పోలికే లేదన్నారు. జగన్ విశాఖలో 'సిద్ధం' పేరుతో మీటింగు పెట్టారని ఆయన్ను దించడానికి రాష్ట్ర



శనివారం ఉత్తరాంధ్ర ప్రచార సభకు అసంఖ్యాకంగా హాజరయిన ప్రజానీకం

# కురుక్షేత్ర ఎన్నికల యుద్ధం

>>న్నారు. రుణ మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి, వారిని నిలువునా మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు. రైతుభరోసా అంటే గుర్తుకు వచ్చేది మీ జగన్ కాదా ఆయన అన్నారు. ప్రతీ గ్రామంలో సచివాలయంతో ప్రజల వద్దకే సేవలు అందిస్తున్నామన్నాని చెప్పారు.వయస్సు, భవిష్యత్తు ఉండేది మన పార్టీని ఆయన చెప్పారు.ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం, వై ఏపీ నీడ్స్ జగన్ వంటి కార్యక్రమాలే కాకుండా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. గతానికి, ఇప్పటికీ పోల్చి ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రజలే నా స్టార్ క్యాంపెయినర్లు, పేదల భవిష్యత్తు మారాలంటే జగన్ మళ్లీ గెలవాలని చెప్పండని ఆయన అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మీ పిల్లలు చదవాలంటే, జగన్ గెలవాని చెప్పండిన్నారు. ప్రతీ నెల ఒకటిన తేదీన పెన్షన్ రావాలంటే, జగన్‌కు చెప్పండి అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందాలన్నా, రైతుభరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ అందాలన్నా మీ జగన్ సిఎం కావాలని చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు మోసపూరిత హామీలు ఇస్తాయి, నాకు అబద్ధాలు చెప్పడం రాదు, మోసపూరిత హామీలు ఇవ్వను, మీ బిడ్డ చెప్పాడంటే చేస్తాడంతే ఆయన చెప్పారు. డీబీటీ ద్వారా ప్రజలకు 2.54 లక్షల రూపాయలు, నాన్ డిబిటి ద్వారా 1.68కోట్లు అందజేశామన్నారు. విద్య, ఆరోగ్యం, పాలనా రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చామన్నారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని వర్గాలకు పదవులు పంపిణీ చేశామన్నారు. వైఎస్సార్ సీపీ కేవలం ఒక వ్యక్తికి చెందినది కాదు, ఇది జగన్‌పార్టీ కాదు, మీ అందరి పార్టీ, ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త పార్టీ అన్నారు. జగన్ ప్రజలకు సేవకుడు మాత్రమేనన్నారు. అన్నింటినీ గుర్తుపెట్టుకొని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

ఇదీ ఇలా ఉండగా, భీమిలి వేదిక నుంచి 2024 ఎన్నికల శంఖారావాన్ని పూరించారు.సిద్ధం పేరుతో నిర్వహించిన ఈ మొదటి సభకు ఉత్తరాంధ్రలో 34 నియోజకవర్గాల నుంచి లక్షలాది మంది నాయకులు,కార్యకర్తలు తరలి

## చట్టాలను రద్దు చేశాం

>>మెంటు, రాష్ట్ర శాసనసభలు ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. 84వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ సభా నిబంధనలను ఉల్లంఘించినా కొన్ని రాజకీయ పార్టీలు తమ సభ్యులను సమర్థించుకుంటున్నాయని, ఇది చట్టసభలకు మంచిదికాదని హెచ్చరించారు. చట్ట సభల ప్రతిష్ఠ అందులోని సభ్యుల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందన్నారు. ఒకప్పుడు సభలోని సభ్యులు నిబంధనలను ఉల్లంఘిస్తే సీనియర్లు వారితో మాట్లాడి, ఆ తప్పు పునరావృతం కాకుండా చూసేవారు. కానీ, ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు తప్పు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నాయి. గతంలో సభ్యుడిపై అవినీతి ఆరోపణలు వస్తే ప్రజా జీవితంలో అతడికి సంబంధాలు తెగిపోయేవి. కానీ, ఇప్పుడు దోషులుగా అవినీతి పరులను కీర్తిస్తున్నారు. ఇది కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్నీ అవమానించడమే అని మోదీ అన్నారు. నారీ శక్తి వందన్ అధినియం గురించి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించడానికి చర్యలు ప్రోత్సహించాలన్నారు. ప్రాస్లా ఆర్థిక ప్రగతికి శాసన కమిటీలు చాలా కీలకమని, నిర్దేశిత లక్ష్యం కోసం ఇవి ఎంతటా పనిచేస్తే ఆ రాష్ట్రం అంతగా అభివృద్ధి చెందుతుందని మోదీ అన్నారు. తమ ప్రభుత్వం గత పదేళ్లలో 2,000 అనవసర చట్టాలను రద్దు చేసిందని, వాటి తొలగింపు ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని వారికి అర్థమయ్యేలా చెప్పాలని చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు మోదీ సూచించారు.

## రామగుండం యూరియా 50 శాతం తెలంగాణకే

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్)లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం రాష్ట్రానికే సరఫరా చేస్తున్నట్లు ఆ సంస్థ సీఈవో అలోక్ సింఘల్ స్పష్టం చేశారు. ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిని సగం యూరియాను స్థానికంగా రాష్ట్ర అవసరాలకు కేటాయిస్తున్నట్లు తెలియచేశారు. కాగా దేశంలోని ఆరు రాష్ట్రాలకు తెలంగాణ

**ఇసిఒ అలోక్ సింఘాల్**

యూరియా పంపిణీ జరుగుతోంది. రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలాఖరు వరకూ 5.71 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది. ఇందులో తెలంగాణలో 2.22 లక్షల టన్నులను సరఫరా చేసింది.

# అపరిష్కృతం

>>కోగా మిగిలిన వాటి విషయంలో ఏపీ, తెలంగాణల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఆస్తుల విషయంలో భిన్నాభిప్రాయం సమస్యను జఠిలం చేస్తున్నాయి. 10వ షెడ్యూల్‌లోని అంశాలు ఇంకా సయోధ్యకు రాకపోవడంతో వాటిపై కూడా అయోమయం నెలకొంది. కాగా వచ్చే ఏడాదిజూన్ 2లోగా ఆస్తులు, అప్పులు, ఇతర పంపకాలు పూర్తి కావాలి. చట్టంలోని సెక్షన్ 81 ప్రకారం ఈ విభజనను పూర్తి చేయాల్సి ఉంది. ఏపీ భవన్‌కు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదు. షెడ్యూల్ 9లోని 91 సంస్థలలో 68 సంస్థలపై ఏకాభిప్రాయం వ్యకతమైంది. ఈ సంస్థలను ఒకేసారి విభజించాలన్న ఏపీ కోరిక నేపథ్యంలో జాప్యం నెలకొంది. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకొని ఏకాభిప్రాయం వ్యకతం చేయని పక్షంలో చట్టం ద్వారా అధికారాల మేరకు ఆదేశం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. ఇలాగే గతంలో హోంశాఖ ఉన్నత విద్యామండలి విభజన విషయంలో ఉత్తర్వులు ఇచ్చింది. విభజన చట్టంలో పొందుపర్చని అంశాలపై కూడా పీటముడి వీడటంలేదు. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, సింగరేణి కాలరీస్, ఆప్మెల్ విభజనతోపాటు ఉమ్మడి సంస్థలోని వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలకు చెల్లింపులు, నగదు నిల్వల పంపిణీ, విభజన, విదేశీ ఆర్థిక సంస్థల నిధులతో నిర్మించిన ప్రాజెక్టుల రుణాలు, బియ్యం సబ్సిడీలలో భాగంగా తెలంగాణ పౌరసరఫరాలనుంచి ఏపీ పౌరసరఫరాల సంస్థకు నగదు క్రెడిట్ వంటి అంశాలలో సమస్యలు పరిష్కారానికి నోచడంలేదు. ఆదేవిధంగా పన్ను రాయితీలు, విద్యా సంస్థల ఏర్పాటు, ఇతర అర్థికపరమైన అంశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టత కోరుతోంది. లేని పక్షంలో గడువు ముగిసే ఎదురయ్యే పరిణామాలపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీతో చర్చల్లో భాగంగా ప్రస్తావించారు. కాని గతంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జోనల్ కమిటీ సమావేశంలో ఎటూ తేలకుండానే ముగించిన ఎజెండాతోపాటు, కొత్తగా పలు అంశాలను చేర్చి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కోరుతోంది. అయితే కేంద్రం తాజాగా బడ్జెట్ రూపకల్పన, ఆయోధ్య ఆలయం ప్రారంభోత్సవం, ఆ తర్వాత బడ్జెట్ సమావేశాల బిజీలో ఉంది. దీని తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే పరిణామాలు మెండుగా ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కొంత సమాచారంతో కేంద్ర హోంశాకు నివేదించింది. అయినప్పటికీ ఇప్పట్లో విభజన సమస్యలపై కేంద్రం సమావేశం ఏర్పాటు చేసే పరిస్థఇతులు లేవని సమాచారం. వచ్చే జూన్‌లోగా సమస్యలు తీరని పక్షంలో చట్ట సవరణ అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో ఇరు తెలుగు రాష్ట్రాలు చొరవ చూపితేనే ఆయా సమస్యలు తీరే అవకాశం ఉందని రాజ్యాంగ నిపుణులు సలహా ఇస్తున్నారు.



శనివారం లక్నోలో ఆసియా క్రీడల విజేతలను సత్కరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# వైఎస్సార్సీ, టిడిపి

>> ప్రవహిస్తుందని, రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగాలని విభజన హామీలు నెరవేర్చడానికి తాను అడుగుపెట్టానని అన్నారు. మళ్లీ రైతు రాజ్యాం రావాలన్నా, రైతులకు రుణమాఫీ జరగాలన్నా ఒక కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. అన్ని వైపుల నుండి నాపై దాడి మొదలుపెట్టారని, ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టే పార్టీలో తాను ఎప్పుడు చేరబోనని వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆమె తెలిపారు. ఇప్పుడున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదని ఆమె పేర్కొన్నారు. నా సొంత వాళ్ల అనుకుని 3200 కిలోమీటర్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేశానని, వైసిపిని నా భుజాల మీద వేసుకుని మనసు పెట్టి పనిచేశానని అన్నారు. వైఎస్సార్సీ కోసం నా రక్తం, నా చెమటను దారపోశానని అన్నారు. ఇప్పుడు అవేమి కానరాక నేను కాంగ్రెస్ పార్టీలో చేరానని వైసీపీ వాళ్ళు నా మీద దాడి చేస్తున్నారని, నా మీద ఎన్ని రకాలు దాడులు చేసినా భయపడనని నేను రాజశేఖర్‌రెడ్డి బిడ్డనని ఆమె పేర్కొన్నారు. మీకు చేతనైంది చేసుకోండి, నేను రెడీ, యుద్దానికైనా మా కార్యకర్తలు రెడీ, నేను పోరాటం చేసి అయిన రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, హోదా తీసుకురావడానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. విశాఖస్టీల్ ఫ్యాక్టరీ కేంద్ర ప్రభుత్వం అమ్మడానికి చూస్తుందని, అందులో ఉద్యోగాలు కూడా ఉండాలని, ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం రావాలని, వైఎస్సార్ బిడ్డ అందుకోసమే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అడుగుపెట్టిందని ఆమె తెలిపారు. జగన్ యువత కోసం నిమ్జ్ కారిడార్ ఇప్పటి వరకు మొదలైందా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందా, జిల్లాకు ఒక ఎయిర్‌ఫోర్టు అన్నారు.. దానికి ఒక పేరు పెట్టారు.. బోయింగ్ విమానాలు తిప్పుతున్నారా అవి ఏమయ్యాయి, గాలికి పోయాయా అని షర్మిల ఎద్దేవ చేశారు. జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు. వైఎస్సార్ ఉన్నప్పుడు రైతులకు ఎన్నో సబ్సిడీలు ఉన్నాయి, ఇప్పుడు ఉన్నాయా, వైఎస్సార్ పాలనకు, జగనన్న పాలనకు నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. జాబ్ క్యాలెండర్ అన్న జగనన్న మాటలు ఏమయ్యాయి. 30వేల టీచర్ ఉద్యోగాలు ఏమయ్యాయి. ఏపీలో గ్రూపు-1 ఉద్యోగానికి ఎవరు అర్హులు కారా, మాట ఇస్తే మాట తప్పని మడమ తిప్పని నేత వైఎస్సార్ అని ఆమె పేర్కొన్నారు. మద్యపాన నిషేధం అన్న జగనన్న పూర్తి మద్యపాన నిషేధం చేయకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారు అని ప్రశ్నించారు. గంగవరం పోర్టు ప్రభుత్వం చేతుల్లోకి రాకుండా చేశారని, వైఎస్సార్ ఉంటే 30 ఏళ్లకు ప్రభుత్వం చేతుల్లోకి వచ్చిఉండేదని తెలిపారు. గంగవరం పోర్టు అమ్మగా వచ్చిన 600 కోట్లతో మిగతా పోర్టులు అభివృద్ధి చేశామని సిగ్గు లేకండా సజ్జల చెప్పున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన ఎలా ఉందో చూస్తున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, వైసీపీ, టీడీపీ పార్టీలు బీజేపీ తొత్తులుగా మారాయని అన్నారు. ఒక ఎంపీ సీటు కూడా బీజేపీకి ఏపీలో రాకపోయినా రాష్ట్రప్రజలను బానిసలుగా చూస్తున్నారని ఆమె విమర్శించారు. బిజెపి మతతత్వ పార్టీ కాబట్టే వైఎస్సార్ బిజెపిని పూర్తి వ్యతిరేకించారని, జగనన్న మాత్రం బిజెపికి తొత్తుగామారారని ఆమెఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంటు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతు రాజ్యాం తీసుకొస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. రైతు రుణమాఫీ జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అని అన్నారు. వైఎస్సార్ పార్టీని, తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనడానికి తాను సిద్దమేనని అన్నారు.

# ప్రధాన రహదారుల విస్తరణ

>> విజయవాడ బెంచి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన్ల ఫ్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగ వలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుంద న్నారు. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతె నను తొలిదశలో నిర్మించాల్సి వుందన్నారు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటుచేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయ మాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల,ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వహయంలో మందకొండిగా సాగింది. 2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందని సిఎం జగన్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు, పరిపాలన అనుమతులు తదితరంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతిపాదిత పనులు టెండరు స్థాయిని దాటి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు.

రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు, -అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు. తూర్పు గోదావరి, విశాఖ పట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్కదిద్దుతున్నారు. రాష్ట్రంలో నిర్మాణ ప్రతిపాదనలో వున్న జాతీయ రహదారులు, రవాణా వ్యవస్థ పటిష్ట తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేసారు. ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టిపిటి (టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్ళకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ. 3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు.

అయిదు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించి నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల పోర్టులకు పారిశ్రామికరంగం ఏర్పడుతుందన్నారు. విశాఖ పట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు, రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, నూతనంగా అనుసంధాన రహదారుల నిర్మాణం తదితరంశాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాష్ట్ర పారిశ్రామికరంగంలో అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలన్నారు, రాష్ట్రంలో రవాణా వ్యవస్థను తీర్చిదిద్దుకోవడం ప్రాధాన్యతంశంగా ప్రభుత్వం గుర్తించింద న్నారు. గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో పురోవృద్ధి జరుగలేదన్నారు. రవాణా వ్యవస్థపూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకా రంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుంద న్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి, నిధుల

## వారం - వర్జ్యం

తేది : 28-01-2024, ఆదివారం.
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం.
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
ఐ.తదియ ఉ.6.11, మఖ మ.3.52
వ.రా.12.53-2.42
దు.సా.4.33-5.18, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.10-7.50
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వారఫలాలు

**మేషం:** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు. వస్త్రకొనుగోలు.

**మిథునం:** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది. ధనలాభ సూచన.

**కర్కాటకం:** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం:** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. కొన్ని పనులు వాయిదా వేయడం మంచిది.

**కన్య:** నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి. పొదుపు నియమాలు పాటిస్తారు.

**తుల:** పెద్దలతో భ్రమిస్తారు. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**వృశ్చికం:** సంతాన విద్యా విషయ వ్యవహారాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు:** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. ధనం ఖర్చు విషయంలో చాలా జాగ్రత్త.

**మకరం:** అనుకూలమైన వాతావరణంలో ఆనందంగా కాలం గడుపుతారు. వస్త్రలాభం.

**కుంభం:** నిస్సారం భయం వేధిస్తుంది. ఉద్యోగస్తులు పరిశీలించుకొంటారు.

**మీనం:** చేసిన పన్న సహాయాన్ని భవిష్యత్తులో మరిచిపోయే పరిస్థితులు ఆర్థికముగుతారు. వాహన యోగం.

- శ్రీమతి ముదిగొండ శివకల్పల్లి, కౌ. హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:27/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 818715
2nd Prize Rs.7000/- 50778
3rd Prize Rs.3500/-
06444 11834 15766 35885 40717
51927 54542 61506 93254 94493
4th Prize Rs.200/-
0850 1112 2240 4681 4839 5906 6429
6956 9397 9838
5th Prize Rs.100/-
2837 3647 4703 5410 6337 6899 7778
8178 8883 9981
6th Prize Rs.50/-
0060 1524 2850 4594 5733 7930 8806
0072 1740 2969 4596 5836 7933 8867
0095 1818 3126 4732 5880 7946 9103
0391 1827 3174 5095 6023 7970 9177
0477 1889 3405 5114 6347 8055 9260
0493 1993 3607 5211 6383 8082 9309
0581 2081 3632 5224 6443 8122 9390
0657 2103 3750 5275 6445 8176 9420
0715 2186 3811 5333 6716 8324 9492
0896 2198 3851 5397 7066 8386 9751
0998 2308 4005 5537 7227 8463
1078 2313 4274 5663 7348 8475
1091 2525 4379 5681 7675 8698
1209 2635 4392 5685 7726 8727
1214 2833 4508 5730 7866 8798

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 272797
2nd Prize Rs.7000/- 47709
3rd Prize Rs.3500/-
13824 26109 33222 49285 63729
67856 74360 83415 94214 97513
4th Prize Rs.200/-
1006 2821 3047 4330 4907 5072 5401
5795 7713 7850
5th Prize Rs.100/-
0152 0202 2872 3797 5097 5586 6658
7119 7204 7441
6th Prize Rs.50/-
0130 1959 3793 4791 6155 7422 8992
0214 2124 3946 4798 6386 7853 9085
0412 2353 4161 4807 6422 7855 9304
0462 2387 4178 4862 6572 7864 9312
0566 2570 4183 4879 6608 7970 9588
0637 2743 4185 4935 6627 8043 9681
0641 2970 4196 4956 6790 8064 9731
0787 3044 4312 5172 6806 8387 9772
0948 3121 4395 5226 6896 8437 9960
1056 3226 4448 5325 6961 8482 9968
1413 3252 4454 5581 7005 8545
1415 3330 4562 5600 7109 8662
1426 3507 4682 5735 7131 8805
1760 3525 4763 5988 7253 8812
1818 3693 4764 6052 7401 8865

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:27/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 193429
2nd Prize Rs.7000/- 91880
3rd Prize Rs.3500/-
00261 30260 65163 67707 70337
71293 78345 93934 94593 96375
4th Prize Rs.200/-
0557 1161 2471 4281 4779 5020 5270
5533 6585 9158
5th Prize Rs.100/-
1257 2101 2133 4327 5604 5862 6624
8603 8672 9145
6th Prize Rs.50/-
0143 2031 3089 4929 6052 7543 8804
0280 2143 3213 4990 6091 7665 8977
0312 2170 3297 4995 6169 7765 9055
0320 2246 3577 5036 6250 7817 9162
0373 2369 3761 5164 6373 7838 9219
0376 2433 3795 5259 6543 7942 9504
0626 2470 3895 5372 6785 8026 9585
0813 2487 4001 5399 7044 8131 9645
1066 2547 4043 5438 7195 8239 9656
1106 2575 4372 5445 7275 8369 9667
1132 2603 4451 5539 7327 8597
1321 2640 4458 5767 7330 8605
1355 2690 4513 5807 7484 8611
1509 2757 4740 5840 7518 8705
1567 3020 4795 5864 7539 8723

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 431772
2nd Prize Rs.7000/- 71748
3rd Prize Rs.3500/-
09678 20689 23235 26044 41490
44228 77365 82866 89449 99943
4th Prize Rs.200/-
0431 0621 2243 2849 2904 6914 7659
7671 7983 8672
5th Prize Rs.100/-
0216 0613 0620 3801 4536 4958 6592
6886 7024 8528
6th Prize Rs.50/-
0237 1687 3270 4858 5928 7387 8724
0445 1720 3340 4943 6018 7452 8742
0632 1762 3389 4967 6117 7760 8775
0656 1811 3562 5025 6499 7885 8866
0694 1872 3657 5083 6541 8168 8896
0775 1891 3708 5100 6609 8187 9241
0800 2044 3713 5145 6683 8243 9396
0868 2067 3746 5256 6732 8317 9713
1002 2201 3865 5362 6813 8318 9807
1039 2266 4032 5420 6945 8325 9970
1351 2294 4076 5462 6969 8338
1369 2632 4144 5485 7006 8502
1455 2833 4353 5493 7011 8510
1472 3143 4456 5531 7017 8546
1475 3205 4720 5849 7262 8610

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:27/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 532355
2nd Prize Rs.7000/- 78753
3rd Prize Rs.3500/-
01927 09622 16821 29618 43991
54732 54913 71208 81796 99907
4th Prize Rs.200/-
0219 0925 1538 1871 2806 4040 6298
8401 8902 9120
5th Prize Rs.100/-
2580 4225 4733 5986 6572 6788 7828
8755 8776 9627
6th Prize Rs.50/-
0005 1280 2935 3996 5981 8074 8276
0037 1378 3153 4084 6185 8138 9389
0040 1414 3196 4224 6224 8406 9439
0125 1651 3235 4287 6255 8450 9498
0152 1747 3363 4393 6326 8613 9659
0162 1791 3364 4455 6690 8629 9711
0190 1899 3370 4634 7093 8651 9748
0248 2257 3385 4747 7122 8716 9823
0459 2282 3418 5080 7356 8782 9890
0498 2287 3497 5349 7480 8862 9937
0674 2374 3522 5504 7525 8961
0763 2479 3803 5623 7529 9057
0874 2694 3836 5785 7616 9069
1026 2847 3857 5810 7858 9076
1253 2892 3883 5885 8030 9273

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 697631
2nd Prize Rs.7000/- 10542
3rd Prize Rs.3500/-
07513 23601 30486 39258 57217
71363 74847 86118 88382 90348
4th Prize Rs.200/-
0284 1409 2209 2357 2366 3152 3193
3679 4331 4648
5th Prize Rs.100/-
0181 0819 1617 3740 3892 4615 5816
7929 8189 8980
6th Prize Rs.50/-
0083 1755 3709 4958 5800 6623 8279
0184 1835 3757 4961 5810 6901 8433
0649 1846 3844 5067 5878 6919 8634
0689 1858 3896 5097 5990 6963 8912
0889 2036 3943 5165 6032 6965 8957
0932 2420 3981 5320 6063 6983 9078
1010 2439 3997 5403 6103 7147 9518
1041 2756 4183 5407 6177 7161 9526
1133 2825 4202 5419 6264 7266 9571
1207 2846 4229 5441 6351 7490 9588
1282 3050 4272 5466 6403 7543
1450 3178 4349 5485 6479 7632
1559 3196 4611 5684 6498 7823
1609 3216 4823 5753 6531 8225
1729 3519 4912 5776 6554 8235

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:27/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 761473
2nd Prize Rs.7000/- 89631
3rd Prize Rs.3500/-
20488 21209 21368 37209 55653
61715 64042 70517 79056 92351
4th Prize Rs.200/-
1514 1973 2467 3970 5163 6565 6813
7670 7757 8776
5th Prize Rs.100/-
0261 2396 4397 4453 4613 5232 6285
7598 7610 9682
6th Prize Rs.50/-
0010 1654 3538 5028 6625 7775 9386
0026 1849 3604 5060 6710 7852 9412
0137 1965 3665 5158 6763 8004 9572
0257 2007 3701 5283 6768 8093 9604
0372 2023 3733 5497 6789 8615 9626
0530 2157 3862 5583 7036 8639 9856
0563 2325 3897 5731 7108 8722 9864
0569 2536 3999 5826 7215 8742 9902
0629 2567 4139 6060 7254 8839 9915
0632 2648 4157 6155 7336 8896 9930
0764 2788 4198 6201 7384 8912
0776 2846 4529 6265 7386 8926
0819 2924 4681 6429 7432 9102
1162 2934 4830 6543 7586 9123
1480 3173 4928 6596 7679 9346

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 929327
2nd Prize Rs.7000/- 36163
3rd Prize Rs.3500/-
17127 39464 43603 47754 54965
61669 67722 73023 74306 97662
4th Prize Rs.200/-
0636 1252 2754 3085 3252 7556 8675
9188 9329 9881
5th Prize Rs.100/-
1799 2843 3229 4159 4165 5800 7410
8085 8236 9524
6th Prize Rs.50/-
0161 1357 3138 4852 5775 7762 9367
0260 1376 3181 4910 5818 7857 9389
0386 1382 3447 5011 5936 7981 9459
0459 1539 3464 5017 5945 8047 9573
0555 1961 3475 5079 5948 8099 9768
0634 1999 3838 5193 6018 8237 9827
0668 2010 3895 5221 6675 8256 9898
0777 2074 3921 5242 6766 8386 9937
0804 2127 4097 5403 6776 8659 9948
0935 2254 4362 5518 6825 8694 9977
1096 2395 4389 5531 7047 8770
1212 2750 4520 5542 7218 8788
1241 2863 4557 5620 7270 8929
1242 2896 4637 5740 7508 9253
1277 3181 4817 5772 7522 9276

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:27/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 352944
2nd Prize Rs.7000/- 78137
3rd Prize Rs.3500/-
18760 27011 28255 30053 60532
65595 74891 79641 89196 97379
4th Prize Rs.200/-
3240 3751 4476 5251 5588 6029 7539
9150 9331 9471
5th Prize Rs.100/-
0197 0257 0262 2851 3968 4037 4365
4648 5858 8549
6th Prize Rs.50/-
0024 1797 3076 4603 6282 7512 9317
0192 1831 3137 4783 6435 7584 9330
0314 2039 3256 4902 6473 7699 9336
0633 2161 3280 5114 6479 7712 9581
0720 2277 3306 5387 6795 8005 9630
1051 2291 3312 5389 6919 8108 9645
1189 2341 3721 5556 6991 8352 9725
1359 2348 3776 5717 7025 8354 9750
1467 2444 3814 5796 7049 8500 9798
1514 2609 3866 5883 7076 8765 9988
1580 2762 3900 6074 7166 8787
1624 2780 3949 6092 7244 8917
1648 2798 4165 6101 7250 9037
1769 2994 4243 6197 7341 9145
1793 2996 4298 6274 7404 9245

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 643743
2nd Prize Rs.7000/- 75332
3rd Prize Rs.3500/-
07710 37117 39145 56900 60281
60385 72309 74867 77003 99373
4th Prize Rs.200/-
1240 3426 4404 4442 5331 8565 8924
9447 9800 9961
5th Prize Rs.100/-
0181 1018 3417 4293 4509 6171 6751
6826 7172 8773
6th Prize Rs.50/-
0058 1465 2706 3883 5819 7534 9149
0096 1607 2850 3968 5914 7545 9170
0308 1743 2854 3974 5953 7648 9186
0373 1764 2859 4001 6136 7828 9189
0625 1765 3092 4075 6213 8252 9194
0747 1886 3107 4204 6259 8291 9516
0749 1892 3159 4398 6441 8300 9548
0788 1992 3400 4452 6447 8696 9601
0833 2023 3502 4546 6512 8742 9602
0844 2095 3587 4813 6588 8778 9939
0973 2331 3613 4872 6917 8902
1096 2398 3648 5189 6966 8928
1164 2515 3733 5299 7115 8931
1269 2537 3795 5380 7249 9009
1413 2554 3808 5384 7340 9088

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:27/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 843200
2nd Prize Rs.7000/- 65965
3rd Prize Rs.3500/-
19206 19483 21434 32670 43849
54374 54946 76456 87550 98407
4th Prize Rs.200/-
1115 2465 3421 3756 3826 4348 4735
5011 6979 8983
5th Prize Rs.100/-
0867 2122 2259 2447 3482 4002 4740
5900 8406 9053
6th Prize Rs.50/-
0039 1444 3098 4226 5856 7015 8935
0105 1573 3128 4309 5938 7118 9081
0362 1638 3199 4325 5977 7248 9216
0400 1649 3201 4464 5986 7287 9271
0481 1680 3204 4760 6028 7327 9294
0720 1893 3205 4775 6041 7402 9463
0810 1906 3383 4854 6075 7551 9543
0827 2007 3395 4883 6093 8004 9651
0878 2367 3479 5176 6101 8041 9765
0911 2462 3548 5258 6302 8234 9931
1091 2651 3754 5388 6446 8490
1146 2707 3827 5460 6520 8519
1317 2769 3950 5520 6817 8697
1422 2838 3954 5577 6839 8798
1428 2893 4004 5667 6959 8854

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 475124
2nd Prize Rs.7000/- 31537
3rd Prize Rs.3500/-
18478 18886 29828 42118 53268
53686 64726 75989 86702 97347
4th Prize Rs.200/-
0346 1162 3258 5586 5931 7069 7377
7798 9612 9958
5th Prize Rs.100/-
2133 2710 2825 4383 4589 4611 6171
6853 8492 9503
6th Prize Rs.50/-
0418 1719 3179 4529 5980 7421 8854
0437 2030 3242 4593 6013 7483 8939
0458 2040 3360 4856 6495 7515 9204
0475 2076 3446 4904 6589 7571 9330
0825 2115 3449 5180 6872 7695 9514
0951 2210 3513 5231 7101 7787 9568
1063 2400 3539 5256 7102 7754 9581
1064 2462 3584 5346 7123 7807 9605
1241 2488 3694 5365 7166 7812 9878
1348 2585 3752 5574 7170 7841 9899
1385 2634 3844 5785 7185 7928
1418 3014 3911 5725 7214 8037
1548 3031 3927 5741 7307 8223
1598 3104 4172 5773 7376 8525
1634 3108 4201 5910 7378 8642

# చారిత్రక సంపదను భవిష్యత్తు తరాలకు అందుబాటులో ఉంచుతాం: మంత్రి రోజా

## బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షో ప్రారంభించిన మంత్రి





బాపు మ్యూజియంలో లేజర్ షోను ప్రారంభిస్తున్న మంత్రి రోజా, బాపు మ్యూజియం

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు గత చరిత్రను అత్యంత సాంకేతిక విజ్ఞానంతో వివరించే ప్రయత్నం ఏపీ ప్రభుత్వం ప్రయోగత్మకంగా కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడలు మరియు పురావస్తు ప్రదర్శన శాలల శాఖామాత్యులు శ్రీమతి ఆర్ కె రోజా. అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మ్యూజియంగా బాపూ పురావస్తు ప్రదర్శనశాల. సందర్శకులకు వారసత్వ విజ్ఞానం, చారిత్రకు అంశాలను వివరించడమే లక్ష్యం, పర్యాటకకులను ఆకర్షించేలా అంబేద్కర్ స్మృతివనం, వాపు మ్యూజియం, భవానీ ఐలాండ్, గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి రాష్ట్రంలో ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. దేశంలోనే గొప్ప వారసత్వ నిలయంగా ఆంధ్రప్రదేశ్ విరాజిల్లుతోందని. ఇందుకు విజయవాడలోని బాపు మ్యూజియమే నిదర్శనమే పర్యాటక, సాంస్కృతిక, రోజా అన్నారు. రాష్ట్ర పురవాస్తు ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో శ్రీ పింగళి వెంకయ్య గ్యాలరీ (విక్టోరియా హాల్), బాపు మ్యూజియం నందు లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్ కె రోజా మాట్లాడుతూ చరిత్ర గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే కచ్చితంగా బాపు మ్యూజియా నికి రావాలని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. అత్యంత ప్రసిద్ధి చెందిన పురావతనమైన బాపు మ్యూజియాన్ని జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఘన చరిత్ర కలిగిన బాపు మ్యూజి యంలో భావితరాలకు చాలా అవసరమైన గొప్ప చరిత్రను టెక్నాలజీ ఉపయోగించి నిక్షిప్తంచేయడం జరిగిందన్నారు. విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహం, బాపు మ్యూజియం, భవా ని ఐలాండ్ వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేశామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ నాని మాట్లాడుతూ చారిత్రక వారసత్వ సందపకు విజయవాడ కేంద్రమన్నారు. బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను ప్రారంభించడం ఆనందంగా ఉందని. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో పార్యటకం మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అనంతరం బాపుమ్యూజియంలో ప్రాక్, చారిత్రక గ్యాలరీ, బుద్ధ జైన్ గ్యాలరీ, హిందూ శిల్పకళా గ్యాలరీ, ఆయుధాలు కవచాలు గ్యాలరీని రోజా పరిశీలించారు. అనంతరం మహాత్మగాంధీ, పింగళి వెంకయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు దేవులపల్లి అమర్, రాష్ట్ర ప్రదర్శనశాల శాఖ కమిషనర్ వాణి మోహన్, డిప్యూటీ డైరెక్టర్లు రామసుబ్బారెడ్డి పి.సురేష్ అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్ వెంకట్రావు శ్రీ కె నరసింహానాయుడు, ఇతర పురావసునత మరియు ప్రదర్శనశాలల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపి ఎన్జీఓ పేరు ఎపి ఎన్జీఓ జీఓగా మార్పు

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త :** ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎన్జీఓ) పేరును ఏపి నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎన్జీఓ జీఓ) గా మారుస్తూ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. గతేడాదిలో చేసిన తీర్మానం మేరకు అసోసియేషన్ పేరుమార్పునకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేసింది. పేరు మార్పుతో నాన్ గెజిటెడ్ అధికారులే కాకుండా ఇకపై గెజిటెడ్ అధికారులకూ సభ్యత్వం లభించనుంది. విభాగాధిపతులు, దిగువన ఉండే కార్యాలయాల్లోని ఉద్యోగులకూ సభ్యత్వం ఇవ్వొచ్చు.

## ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** లక్కిరెడ్డి బాలిరెడ్డిఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ రెండవ సంవత్సరం చదువుతున్న రోషిని అనే విద్యార్థిని కళాశాల హాస్టల్ గదిలో ఉరి వేసుకొని మరణించింది. కళాశాలకు సెలవును ప్రకటించిన యాజమాన్యం. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన విద్యార్థిని కళాశాల వద్దకు చేరుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థిని మృతిదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలిస్తుండగా అడ్డుకున్న విద్యార్థిని బంధువులు ఏం జరిగిందో చెప్పాలంటూ కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించిన బంధువులు ఆత్మహత్య చేసుకుంటే వార్డెన్ పర్యవేక్షణ ఏది అంటూ ప్రశ్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన దిగారు.విద్యార్థిని ఆత్మహత్య బాధ్యత వహించాలని ఆందోళనకు దిగారు,వారు ఆందోళన కొనసాగుతున్న సందర్భంలో యాజమాన్యం, పోలీసులు వారి నచ్చచెప్పే ప్రయత్నం చేసారు.ఘటనపై పోలీసు కేసు నమోదైంది.

## 31 నుంచి ఫిబ్రవరి 6 వరకు బిఇడి కౌన్సెలింగ్

**విజయవాడ,జనవరి27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఈనెల31 నుంచి ఫిబ్రవరి 6వరకు బీఈడీ కౌన్సెలింగ్‌ను చేపడుతుంది.ఈ విషయాన్ని ఉన్నత విద్యామండలి కన్వీనర్ రామ్మోహానరావు తెలిపారు. గత ఏడాది జూలై 14న బీఈడీ ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్ ఫలితాలను విడుదల చేసారు. న్యాయ,సాంకేతిక సమస్యల కారణంగా కౌన్సిలింగ్ జరుగలేదు.ఈ క్రమంలో ఆరు నెలలు గడిచినా కౌన్సిలింగ్ నిర్వహించని దశలో కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. రాష్ట్ర వ్యాప్తంగా 411బీఈడీ కళాశాలలు ఉండగా, వీటిలో 34 వేలకుపైగా సీట్లున్నాయి.

## మెగా డీఎస్సీకోసం యువకుల ధర్నా

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నా మెగా డీఎస్సీ ఎక్కడా? అంటూ విజయవాడలో నిరుద్యోగుల దీక్షను చేపట్టారు మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలంటూ విజయవడ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగుల దీక్ష చేపట్టారు.వారు తొలుత రాఘవయ్య పార్కు నుంచి నిరసన ర్యాలీ చేసారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు, స్దానిక అలంకార్ టాకీస్ సమీపంలో ధర్నా చౌక్‌కు చేరుకు న్నారు. ఆ చౌక్ వద్ద నిరుద్యోగులు దీక్ష చేపట్టారు. డీవైఎస్ఐ ఆధ్వర్యంలో 36 గంటల నిరసన దీక్షకు పిలుపునిచ్చారు. 10 లక్షల మంది డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లలో నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంపై మండిపడ్డారు. జగనన్నా మెగా డీఎస్సీ ఎక్కడ? అంటూ ప్రశ్నించారు.

మంత్రి బొత్స సత్యనారాయణ మాటలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని ధ్వజమెత్తారు.



రంపచోడవరం ఐటిడిఏ ముందు దీక్షలు చేస్తున్న వెలుగు ఉద్యోగులు

## వైయస్ఆర్ క్రాంతి పథ ఉద్యోగులు నిరవధిక సమ్మె : ఐటిడిఏ ముందు దీక్షలు

**రంపచోడవరం- రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ముందు వైయస్ఆర్ క్రాంతి పథం (వెలుగు) ఉద్యోగులు చేపట్టిన దీక్షలు శనివారంకురెండో రోజు చేరింది, సెర్ప్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కారుణ్య నియామకాలను అమలు చేయాలంటూ పలు డిమాండ్లుతో నిరవదిక సమ్మెను చేపట్టారు. ముందుగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరేకు వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం సర్వే, ఆసరా కార్యక్రమాలు ఎక్కడికక్కడేనిలిచి పోయాయి, ఈకార్యక్రమంలో వెలుగు ఏపిడి శ్రీనివాసరావు, హెచ్ఆర్ ఏపియం అపర్ణ, ఏపియంలు దుర్గాప్రసాద్, ఆదినారాయణ, అప్పారావు, సూరయ్యమ్మ, శ్యాంబాబు, లక్ష్మిసుధాకర్, జేమ్స్, ఏడు మండలాలకు చెందిన సిసిలు పాల్గొన్నారు.

## లక్ష 30ఎకరాల పైచిలుకు భూ దోపిడీకి సిద్ధమైన జగన్

### ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి ధ్వజం



**నెల్లూరు, జనవరి, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాలపై చిలుకు భూదోపిడీకి జగనమోహన్‌రెడ్డి సిద్ధమయ్యాడని మాజీమంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపాడు. శనివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో రా కదలి రా బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఇసుక, సిలికా, మైనింగ్ క్వాడ్జలను ఎక్కడా కనిపించకుండా తంలించేశాడని ఆనం ఆరోపించాడు. మరోపైపు చీప్ లిక్కర్ ప్రజల ప్రాణాలు తీస్తూ, సొంత బ్రాండ్లు అమ్ముకుంటూ కోట్లకు కోట్లు దోచేస్తున్నారని, అంత దోచినా ధనదాహం తీరక వైసీపీ నాయకులు, ప్రధానంగా జగన్ ఇప్పుడు భూదోపిడీకి శ్రీకారం చుట్టాడన్నాడు. 13 జిల్లాల్లో ఒకొక్క జిల్లా నుండి కనీసం 10వేల ఎకరాల ప్రభుత్వభూమిని రీసర్వేలో గుర్తించి,ల్యాండ్ పుల్లింగ్‌లో ఉంచాలని, ఆతరువాత ఆ భూమిని తాము ఇచ్చిన పేర్లపై పూర్తిహక్కులు కల్పిస్తూ బదలాయింపు పత్రాలు అందచేయాలని సీసీఎల్ఏను జగన్ ఆదేశించగా అందుకు భయపడి కొంత మంది, ఇంతపెద్ద దోపిడీని అడ్డుకోవాలని మరి కొంతమంది ఐఏఎస్‌లు, సీనియర్ అధికారులు ఆస్థానాల్లో ఉన్న అధికారులు ఆ పని తాము చేయలేమంటూ కొద్దిరోజులు సెలవుపై వెళ్ళగా, వారు తిరిగివచ్చేలోపే వారిని బదిలేచేశాడని ఆరోపించాడు. ఆయా స్థానాల్లో తనకు కొమ్ము కాచే అవినీతి అధికారులను నియమించుకుని భూదోపిడికి సిద్ధమయ్యాడన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ దోపిడీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు తనవద్ద పక్కా సమాచారం ఉందన్నాడు. జగన్‌కు వంతుపాడుతున్న ఐఏఎస్ అధికారులు ఇప్పటికే రీసర్వేపేరుతో సేకరించిన భూములను తమవద్ద ఉంచుకున్నారని ఆయన వెల్లడించాడు. ఎన్నికల కమిషన్ త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే నాలుగురోజుల ముందు జగన్ బినామీలపై పూర్తిహక్కులు కల్పించ నున్నారని రామనారాయణరెడ్డి వివరించాడు. దీనిపై మీడియా తాహాశీల్దార్లపై నిఘా ఉంచాలన్నారు. మీడియా తమవంతు సమాచారాన్ని సేకరించి, ఈ భూభాగోతాన్ని బట్టబయలు చేయకపోతే లక్ష 30వేల ఎకరాలు జగన్ దేగలా తన్నుకుపోతాడని ఆయన అన్నారు.

## ప్రధాని మోడీ పురోహితుడి వేషంలో రాజకీయ జిమ్మిక్కులు

### దేశప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు, దుగ్గరాజుపట్నం దు:ఖరాజుపట్నమైంది: మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్



**తిరుపతిటౌన్,జనవరి 27ప్రభాతవార్త:** దేశప్రధాని నరేంద్రమోదీ మొదటిసారి పురోహితుడిగా మారాడని, ఇది రాజకీయజిమ్మిక్కుఅని మాజీకేంద్రమంత్రి, మాజీఎంపి డాక్టర్ చింతామోహన్ విరుచుకుపడ్డారు. దుగ్గరాజుపట్నం నేడు దుఃఖరాజుపట్నంగా మార్చేశారని విమర్శించారు. దానిని అడ్డుకున్నది చంద్రబాబునాయుడు అని గతాన్ని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలకులు జిఎస్‌టితో ప్రజల్ని దోచుకుతింటున్నారని, దేశ ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఈసారి ఆంధ్రతో పాటు కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని చింతామోహన్ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆదివారం తిరుపతిలో జరిగే కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌వైఎస్ షర్మిల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కోడికత్తి శీను అమాయకుడని, అలాంటి వ్యక్తిని జగన్ కోడికత్తి పథకంలో ఐదేళ్ళయినా నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు. కోడికత్తి శీనును వెంటనే విడుదల చేయించేలా జగన్ చూడాలని, అలాగే దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య మమేకమై, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తిరుగుతున్నామని ,కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలని ఎందరో నేతలు తిరుగు తున్నారని, ఇది కాంగ్రెస్‌కు పెద్దవిజయమన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లిగోపీ, పూతలపట్టుప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శనీశ్వరునికి విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాత వార్త:** శ్రీకా ళహ స్తీశ్వ రాలయంలో వెలసిన శనీశ్వర స్వామికి శనివా రం ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు అలం కారాలు నిర్వహించారు. .శ్రీకాళహస్తీశ్వ రాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆలయానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపధ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు .శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీతో పాటు రాహు కాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళ హస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు.

## 'మండలి' నాపై అన్యాయంగా ప్రవర్తిస్తోంది

### సమయం ఇవ్వకుండా, వివరణ కోరకుండా చర్యలకు ఉపక్రమించడం అన్యాయం : మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య



**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి శాసన మండలి నుంచి నాకు ఈనెల 8న నోటీసులు అందాయని, వాటిలో మీరు పారీన టమారినట్టు మీ ప్రవర్తన వల్ల తెలిసిందని, వారంరోజుల్లో వివరణ ఇవ్వాలని కోరారని, అందుకు నాలుగువారాల వ్యవధి కావాలని తాను కోరితే, వారం వ్యవధి మాత్రమే ఇచ్చారని ఎమ్మెల్సీ రామచంద్రయ్య పేర్కొన్నారు. శనివారం ఇక్కడి తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. మండలి నుంచి నాకు నోటీసులు అందినపుడు నా భార్య ఆరోగ్యం కూడా బాగోలేదన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా కచ్చితంగా నాలుగువారాల వ్యవధి కావాలని కోరానని తెలిపారు. ఈనెల 24న నా విజ్ఞప్తిని తెలియజేయగానే 25 ఉదయానికి నాకు సమాధానం వచ్చిందన్నారు. నా విషయంలో శాసన మండలి యంత్రాంగం ఎంత త్వరగా స్పందించారో చూడండి అని రామచంద్రయ్య పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాపై అమానవీయంగా, అన్యాయంగా , ఆవేశంతో చర్యలకు ఉపక్రమించటం సరైన విధానం కాదన్నారు.. వైకాపాకు రాజీనామా చేయటం నిజమేనని, పార్టీలోని అప్రజాస్వామిక విధానాలను, నియంతృత్వ పోకడలను నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్టు చెప్పానని అన్నారు. మండలి సభ్యుడిగా ఆ సభలో పలు కీలక ఘట్టాల్లో ప్రధాన భూమిక పోషించానని అన్నారు. నా వివరణ అడగకుండా చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఏమొచ్చిందన్నారు.. నన్ను భయపెట్టే ప్రయత్నం చేయటం ఎవరివల్లా కాదన్నారు.. నియంతృత్వంగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న సిఎంకు ప్రజలే తగిన సమాధానం చెబుతున్నారని అన్నారు.

**వైకాపాకు విధేయుడిగా ఉండాలా? రాజ్యాంగానికి బద్ధుడినై ప్రవర్తించాలా?:** మండలి చైర్మన్ నా పనితీరుని ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయన్నారు.. పెద్దల సభలో ఉన్నంత కాలం నిష్పక్షపాతంగా నిజాయితీగా పనిచేశానని రామచంద్రయ్య పేర్కొన్నారు. తాను వైకాపాకు విధేయుడినై ఉండాలా? రాజ్యాంగానికి బద్ధుడినై వ్యవహరించాలా? అనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలన్నారు. అరాచక పరిపాలన చేస్తున్న పార్టీలో కొనసాగటం ఎవరికైనా ఇష్టం ఉంటుందా? భజన బృందానికి తప్ప..అని అన్నారు. ప్రజాభిప్రాయానికి విలువ ఇవ్వని చోట మనుగడ సాగించలేమన్నారు. గత ప్రభుత్వం రాజధాని అంశంలో తీసుకున్న నిర్ణయాన్ని తిరస్కరించినందుకు, న్యాయస్థానాల ఆదేశాలు ఖాతరు చేయనందుకు ముందు సిఎం పదవికి జగన్‌రెడ్డి రాజీనామా చేయాలన్నారు.

# తిరుమల సమాచారం



## ఫిబ్రవరి 16న 'మినీ బ్రహ్మోత్సవమ్'

### రథసప్తమిన ఏడువాహనాలపై మలయప్ప

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఫిబ్రవరి 16వతేదీ రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘ మాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వ రస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలువాహనాలపై విహరిస్తారు.ఫిబ్రవరి 16వతేదీ శుక్రవారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేష వాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాల వాహనం, అశ్వవాహనం, చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. ఫిబ్రవరి 16వతేదీ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథస ప్తమి వేడుకలను వైభవంగా జరిపించేందుకు తిరు మల తిరుపతి దేవస్థానం సిద్దమవుతోంది. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమవుతున్నారు.








## అందరికీ శుభాలు కలగాలి: తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, శుభాలు కలగాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులుతెలిపారు. శనివారం ఉదయం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ లలిత, సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థలూథ్రా, తమిళనటుడు అరుల్నితి, విశాఖ ఎంఎల్‌సి వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్ కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### తెలంగాణ ఎమ్మెల్యే ఇంద్ర కిరణ్‌రెడ్డి

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని కోరుతూ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలంగాణా మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంద్రకిరణ్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు అమలుచేసిందని, ప్రజలు కూడా లబ్ధిపొందారన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఎస్వీబిసి ట్రస్టుకు విరాళం

**తిరుమల,జనవరి 27 ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్టులలో ఎస్వీబిసి ట్రస్టుకు దాత విరాళమిచ్చారు. శనివారం అమెరికాకు చెందిన ప్రవాసభారతీయుడు చంద్రశేఖర్ 10లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

**MUNICIPAL CORPORATION: TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the Work | No of Works | ECV Amount in Rupees in Crores |
|---|---|---|---|
| IFB No: Recall & 507 to 525 /GEN/23-24/To, Date: 01-2024 | Replacement of 1200mm dia damaged out fall from Industrial Estate to Sewerage Treatment Plant, Street Scaping, Supply and Fixing of 170 HP Submersible Pump Sets and Starters, Development of 100ft Road, Greenary Providing Cement Concrete Ramp and Construction of Compound wall, Laying of UDS and CC Road, Providing thermo plastic painting & Special repairs to flash mixer ad Alum tank agitator motors | 30 Works | 1007.04 |
| Total | | 30 Works | 1007.04 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market place: https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Municipal Corporation, Tirupati

గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో అడవుల లో చెట్ల నరికివేత కూడా విపరీతంగా పెరిగింది.అటవీచట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలం కావడం తో ఎన్నో సమస్యలు వస్తున్నాయి.అటవీ ప్రాం తాలు, పులులు ఉన్న ప్రాంతాలలో వాటికి రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంతోపాటు పులులు ఉన్న ప్రాం తాలలో కలుపుమొక్కలను తొలగించడం ద్వారా పాడివనగడ్డిని వేసవికాలంలో పెరిగేలా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.ఇది మంచి మేతగా తయా రవ్వడంతో పాటు పులులకు ఆశ్రయాన్ని అం దించడంలో సహాయపడుతుందని, ఆ విధంగా చేయాలని కార్యాచరణను అటవీశాఖ అధికారు లు చేశారు.ఇప్పుడు అమలుపరచిపోయారు. చిన్న చిన్న మొక్కల నివారణలో భాగంగా ఏపుగా పెరిగిన వాటిని కత్తిరించి కుప్పవేస్తున్నారు.ఈ సమయం లో అడవుల్లో మంటలు వస్తున్నాయి. అంతేకా కుండా క్రూరమృగాలకు ఆహారమైన జంతువుల సంఖ్యకూడా అడవులలో తగ్గిపోతోంది. క్రూర మృగాలకు ఆహారమైన జంతువులను మాన వులు వేటాడుతున్నారు.దీంతో అక్కడ ఆహారం దొరకకపోవడంతో క్రూరమృగాలు జనాల మధ్య కు రావాల్సినపరిస్థితి నెలకొంది. సాసర్ పిట్స్ వంటి నీటివనరులు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇవి సరిహద్దు గ్రామాలలో మానవ నివాసాలు ఉన్న ప్రాంతాలలో పులులు నిరోధం చేందుకు సహాయపడతాయి.కానీ ఇవి ఎక్కువ లేకపోవడంతో గ్రామాల మీదకు వస్తున్నాయి. అటవీశాఖ అధికారులు క్రూరమృగాలు సంచ రించే ప్రాంతాలపై పూర్తిస్థాయిలో నిఘా ఉం చాల్సి ఉంటుంది.ఎప్పటికప్పుడు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం ద్వారా మనుషులపై దాడులు నివారించడంతో, వాటికి అవసరమైన ఆహారపదార్థాలను అడువుల్లో అందుబాటు ఉం చాల్సిన బాధ్యత అటవీశాఖపైఉంది. అడవు లలో జంతు అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన శిక్షలతో పాటు అడవులలో పర్యటనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వన్యప్రాణులకు రక్షణ కరవు

**తిరుమలరావు**

అడవులలో ఉన్న వన్యప్రాణుల రక్షణ, ఆహారం కరవైంది. అభివృద్ధి పేరుతో అడవులు అంతమవుతు న్నాయి. ఈ పరిస్థితులు వన్యమృగాల పాలిట శాపంగా మారుతున్నాయి. పర్యావరణ మార్పులతో పాటు అడవులలో తిరుగాడాల్సిన జీవాలు జనాల్లోకి వస్తూ మృత్యువాత పడుతు న్నాయి. మరోవైపు జనాలను సైతం భయాందోళనలకు గురిచే స్తున్నాయి. ఆహారం కోసం అరణ్యాలను వదిలి జనావాసాల్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు ప్రాణాలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. జనావాసాల్లోకి వచ్చిన వన్య మృగాలు ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ జిల్లాలో జరి గిన సంఘటనే ఉదాహరణ. ఆహారం కోసం అడవిలోకి వచ్చిన పశువులను తినడంతో, అక్కడి పశువుల యజమానులు పులుల ను చంపాలన్న పరిస్థితినెలకొంది. రెండుపులులు మృత్యువాత పడ్డాయి. మరో పులి ఇంకా జాడదొరకలేదు.అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం అంటూ వేస్తున్న విశ్వత వేషాలు జంతు,జీవరాశులకు నష్టం చేకూరుస్తున్నాయి. ప్రకృతి విధ్వంసం కావడంతో, అడవు ల్లో ఉండాల్సిన జీవరాశులు జనావాసాల మధ్య తిరుగుతున్నా యి. జనావాసాల్లోకి వన్యమృగాలు రావడంతో మానవ మర ణాలు, వాటి మరణాలు కూడా సంభవిస్తున్నాయి. గత కొంత కాలం క్రితం తిరుమల సంఘటనతో పాటు, ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ ఘటనలు చూస్తే అర్థంఅవుతుంది. ఇటీవల కాలం లో జరుగుతున్న ఎన్నో మానవమరణాలకు కారణం అవుతు న్నాయి. గత కొద్దిరోజుల క్రితం తిరుమలలో జరిగిన సంఘ టన సమయంలో అధికారులు హైలెవల్ అంతా ఇంతాకాదు. తిరుమలకు కాలినడకన వెళ్తున్న చిన్నారిని చిరుత బాల్కెల్లింది. తిరుమలతో పాటు కరీంనగర్ జిల్లాలో ఓ ఎలుగుబంటి హల్ చేసిన ఘటన, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద నిర్మాణాలు చేస్త డంతో తరుచుగా మొసళ్లు బయటకురావడం ఘటనలు తరుచు గా జరుగుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లాలో పులులు మరణించాయి.పులులు దాడులు చేస్తున్నాయ ని, పశువులను చంపేస్తున్నాయన్న కోపంతో కొందరు కాపరులు పులులను హతమార్చాలని నిర్ణయించుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అటవీశాఖ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. కొమరంభీం జిల్లాలోని దరిగాం అటవీ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురిని అదు పులో తీసుకుని అటవీశాఖ అధికారులు విచారిస్తేపులిని మట్టు బెట్టేందుకు విష ప్రయోగం చేసినట్లు వారు అంగీకరించారు.పులి దాడిలో మృతి చెందిన పశువుపై గడ్డి మందును చల్లారని, వేటాడిన పశువును తినేందుకు పులి వస్తుందని వారు అక్కడే



కాపుకాసి ఉన్నట్లు తెలిసింది. ఈ పశువును తినడానికి మూడు పులులు వచ్చాయి. వీటిలో రెండు పులులు మృతి చెందగా మూడవ పులి పరిస్థితి ఏమిటన్న అంశంపై దృష్టి సారించారు. సాధారణంగా పులి విషాహారం తిన్నవెంటనే ఎక్కువ మొత్తంలో నీరు తాగేందుకు ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో సమీపంలోని జలవనరులు ఎక్కడఉన్నాయో అక్కడికి వడివడిగా చేరుకుంటుం ది. దీనితో పులులు మృతి చెందిన ప్రదేశానికి నాలుగైదు కిలో మీటర్ల దూరంలో ఉన్న జలవనరుల వద్ద గాలింపు చర్యలు చేప ట్టారు. అటవీశాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ అధికా రులు, పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. 72 బృందాల్లో 380 మందికి పైగా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. దరిగాం, షెర్కపల్లి తదితర ప్రాంతాలకు చెందిన గ్రామ స్తులు ఇక్కడిఅడవుల్లో పశువులను మేపుతుంటారు. 2015 నుంచి పులుల కదలికలు గణనీయంగా పెరిగాయి. దరిగాం, షెర్కపల్లి ప్రాంతం కాగజ్‌నగర్, ఆసీఫాబాద్ అటవీ డివిజన్‌లకు సరిహద్దుగా ఉంది. మహారాష్ట్రతో పాటు ఛత్తీస్‌గడ్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పులులు ఇక్కడికి వచ్చి ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. 2015 నుంచి ఇప్పటి వరకు సుమారు 35 పులిపిల్లలు జన్మిం చినట్లు అటవీ శాఖ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడ నుంచి తాడోబా, ఇంద్రావతి అభయా రణ్యాలకు రాకపో కలు సాగిస్తుంటాయి. బెజ్జూరు, పెంచికల్ పేట్, కాగజ్‌నగర్, సిర్పూర్ తదితర మండలాల్లోని అటవీ ప్రాంతంలో సహజ సిద్ధంగా ఏర్పడిన జలవనరులు ఉన్నాయి. అదేవిధంగా గుహలు కూడా ఉన్నాయి. ఇక్కడ అనేక జంతువులు జీవనం సాగిస్తున్నాయి. ప్రధానంగా వన్యమృగాలకు అటవీ ప్రాంతం అనుకూలంగా ఉంటే బయటకు వచ్చేందుకు ఏమాత్రం ఆసక్తి చూపించవు.అలా బయటకు వస్తు న్నాయంటే ఆహారం దొరకకనే బయటకు వస్తున్నాయన్నది స్పష్టంగా తెలుస్తోంది. పులులకు ఆహారమైన జింకలు, అడవి పందులు ఇటీవల కాలంలో తగ్గిపోయాయి. దీంతో ఆహారం కోసం జనావాసాల్లోకి వస్తున్నాయి.ఒక్క పులులే కాదు కోతుల సంఖ్యకూడా జనవాసాల మద్య విపరీతంగా పెరిగిపోతున్నాయి. కోతలుకు కావాల్సిన పండ్లతోటలు ఇటీవల కాలంలో కనిపించ కుండాపోయాయి. ఇక వీటితో పాటు శ్రీకాకుళంతో పాటు పలు జిల్లాల్లో ఏనుగుల దాడులు కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాఒక్కొక్క ప్రాంతాలలో ఒక్కో వన్యమృగాల జనావాసాల మధ్యకు వస్తు న్నాయి. అడవుల సంఖ్య తగ్గుతుండడంతో వన్యమృగాలు జన జీవనంలోకి వస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 1950 నాటికి భూభాగంలో 14శాతం భూమి అరణ్యాలతో నిండి ఉండేది. అడవిలో దొరికే విలువైన కలప,ప్రకృతి సిద్ధమైన గనుల తవ్వకాలకు చేపట్టిన మైనింగ్ కార్యక్రమాలు, పారిశ్రామీక రణకు అటవీ ప్రాంతాలను ఎంచుకోవడంద్వారా ప్రస్తుతం అటవీ ప్రాంతం 14శాతం నుంచి ఆరుశాతానికి పడిపోయింది. వన్య ప్రాణులు సహజసిద్ధంగా ఏర్పరుచుకున్న ఆవాసాలు కూడా ధ్వంసం అయ్యాయి.దీంతోవన్యప్రాణులుజనా వాసాల మీదకువచ్చి దాడి చేస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం అందించే వివరాల ప్రకారం దేశం లోన ప్రతి సంవత్సరం ఏనుగులు దాడుల వల్ల 1500మంది మృత్యువాత పడుతుండ గా,పులుల దాడులవల్ల 100మంది మరణి స్తున్నారు. వేలాదిపశువులు, పంటల ధ్వం సం కారణంగా రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. శాస్త్రీయమైన విధానా లతో ఏనుగులు, పలులు వంటి జంతువుల జనారణ్యంలోకి రాకుండా చర్యలు చేపట్టడం లో మన ప్రభుత్వం యాంత్రాంగాలు విఫలం అయ్యాయి. పంటలు, ఆస్తులు నష్టపోయిన వారిని ఎలాఆదుకోవాలి అనేఅంశాలపైకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించలేదు. అడవులలో ఉన్న వన్య మృగాలు బయటకు రావడానికి మనంచేస్తున్న తప్పిదాలే ఇం దుకు ప్రధానకారణం. అభివృద్ధి అంటూ చేస్తున్న కార్యక్రమాలు, మైనింగ్ పేరుతోచేస్తున్న దోపిడీలు ప్రధాన కారణాలు. అభివృద్ధి పేరుతో మనం అడవుల విస్తీర్ణంతగిపోతుంది.అడవుల ఆక్రమణ లు సైతం పెరిగిపోతున్నాయి.ప్రాజెక్టుల పేరు తో ప్రభుత్వమే అడవులను ధ్వంసంచేస్తుంది. ప్రత్యామ్యాయంగా చెట్లను నాటు తున్నామంటూ, కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామంటూ ప్రకట నలు చేస్తుంది.అయితే ప్రకృతిసిద్ధంగా ఉన్నఅడవులకు,ప్రభుత్వం అడవుల నిర్మాణాలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. క్రూరమైన మృగాలకు సహజసిద్ధమైన అడవుల్లోమాత్రమే భద్రతఉంటుంది. అలాకాకుండా నిర్మితమైన అడువులతో అవి ఉండేందుకు ఆసక్తి చూపించవు.అడవులలో రహదారి మార్గాలు ఏర్పాటుచేసి అడవు లను వాణిజ్య, ఆదాయమార్గాలుగా ఉపయోగించుకుంటున్నారు. దీంతో అడువులలో మానవ సంచారం పెరిగిపోతుంది. అక్కడ ఉండాల్సిన జీవాలు బయటకు వస్తున్నాయి. ●

---

శ్రీరామ
ఉత్తరప్రదేశ్

# అయోధ్య.. ఆ తర్వాత!

**ఎ.వి.వి ప్రసాద్**

అయోధ్య,ఎవరు అవునన్నా,ఎంత మంది కాదన్నా వర్తమానభారత్ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టమే, సాకారమైన ఒక చారిత్రక స్వప్ప నమే.1992 డిసెంబర్-6ను చరిత్ర నుంచి ఎలా తీసివేయలేమో,2024 జనవరి 22ను కూడా అలాగే విస్మరించలేం. ఒక విధ్వంసానికి ఆ తేదీ సాక్షిగా నిలిస్తే, ఒక అసాధారణ నిర్మాణానికి ఈతేదీ అద్దంపడుతూ కనిపిస్తుంది. ఆ రెండు తేదీల నడుమ ఎంతో న్యాయపోరాటం నడిచింది.మతవాదానికి, లౌకిక విధానానికి మధ్య ఎంతో సంఘర్షణ తలెత్తింది. ఔనని వారున్నప్పుడు వారిపక్కనే కాదనేవారు కూడా ఉంటారు గనుక న్యాయవ్యవస్థ కూడా ఒక దశలో తీవ్ర సందిగ్ధానికి గురైంది.చివరికి గత సోమవారం (22, జనవరి) భవ్యమందిరం లో దివ్వరాముని విగ్రహం కొలువుదీరింది. ప్రధాని మోడీ అడుగడుగునా తానే నిలబడి నిర్వహించినట్లుగా ప్రాణప్రతిష్ట కార్యక్రమం యావత్తు కనిపించింది. ఇంత అట్టహాసంగా, ఇటీవలి కాలంలో నిర్వహించిన ధార్మిక కార్య క్రమం బహుశా ఇదేనేమో! దేశ విదేశాల నుంచి 'వివిఐపి' అతిథులే దాదాపు 7,200 మంది వచ్చినట్లు అంచనా. ఇక విఐపిలు, సాధారణ భక్తులు, సాధుసంతులు, రాజకీయ నేతలు, ఆధ్యాత్మిక వేత్తలు, వివిధ రంగాలకు చెందిన వారు పిలిస్తే వచ్చినవారు, పిలవకపోయినా వచ్చినవారు అసంఖ్యాకం. లక్షలోపు జనాభా కలిగిన చిన్న పట్టణమైన అయోధ్య బాలరాముని ప్రతిష్ఠాపన సందర్భంగా కొన్ని లక్షల మంది రాకతో తీవ్రమైన ఒత్తిడిని చవిచూసింది. వారిని కంట్రోల్ చేయడం పోలీసు విభాగం అదుపు తప్పింది. ప్రవాహంలా వస్తున్న ప్రజలను అదు పు చేయలేక ఒక దశలో పట్టణ సరిహద్దులను పాక్షికంగానైనా మూసివేయవలసి వచ్చింది. ఏ నోటవిన్నా, 'జైశ్రీరామ్' నినాదమే. ఆ ప్రభంజ నంలో ఇతర నాయకుల స్వరాలన్ని మూగబో యాయి. అయోధ్య ఘట్టాన్ని వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు, నాయకులు, సంస్థలు చాలా ఉన్నా,ఎవరూ దానిని అడ్డుకొనే ప్రయత్నం మాత్రం చేయలేదు.అంటే పరోక్షంగా వారు సైతం సహకరించినట్లే భావించాలి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది ముందు అయోధ్యఘట్టం ఆవి ష్కృతం కావడం, ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాత్రమే ఈ ఘట్టంలో కేంద్రీకృతమవడంతో ఎన్నికలపై దీని ప్రభావం ఎంత ఉంటుందనే విశ్లేషణలు జరుగుతున్నాయి. ప్రధాని, యుపి గవర్నర్, ముఖ్యమంత్రి మినహా అధికార హోదాల్లో ప్రధాన కార్యక్రమంలో కని పించినవారు ఎక్కువలేరనే చెప్పాలి.అంటే కార్య క్రమానికి రాజకీయ రంగును ఎవరూ అద్దకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నారనే అనిపిస్తుంది. కొందరు రాజకీయ నాయకులను ఆహ్వానించినా



ప్రధాని మోడీ

వారికి అల్లంత దూరం లోనే ఆసనాలు వేశారు గాని ప్రతిష్ఠాపన వేడుక అంతర్భాగంలోకి గాని, అనంతరం ప్రధాని ప్రసం గించిన వేదికపైగాని వారి కి స్థానం లభించకపోవడా న్ని బట్టిచూస్తే ఇది పూర్తి ధార్మిక కార్యక్రమంగా మా త్రమే వారు దీనిని నిర్వ హించారనే విషయం స్పష్ట మవుతుంది. గతంలో కాంగ్రెస్ హయాంలోనే విధ్వంస ఘట్టం జరిగింది గనుక ఇప్పుడు దానిని ఎన్నికలకు ఉపయోగించుకుందామనుకొని ఆ పార్టీ అగ్రనేతలైన సోనియా, రాహుల్, ఖర్గే లలో ఎవరైనా వచ్చిఉంటే వారికి కూడా మిగిలిన అం దరి మాదిరిగానే అల్లంత దూరంలోనే ఆస నాలు లభించి ఉండేవి. వారు గాని, 'ఇండియా' కూటమి లోని ఇతర నేతలుగాని ఎవరూ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి రాకపోవడంతో 'రాజకీయ రంగు'కు చాలా దూరంగా మొత్తం కార్యక్రమ మంతా జరిగిందని కూడాచెప్పవచ్చు. ఇలా రాజకీయాలకు చాలాదూరంగా అయోధ్య కార్య క్రమం మొత్తం జరగడంతో తర్వాత జరిగే కార్య క్రమాలపై దీని ప్రభావం ఎక్కువగానే పడుతుం దనిపిస్తుంది. సంఘ్‌పరివార్ 38 సంవత్సరాల పాటు జరిపిన పోరాటమేగాక, అసాధారణ రీతిలో ఆలయాన్ని పునర్నిర్మించి, బాలరాముని పునఃప్రతిష్ఠించడంలో కూడా ప్రదర్శించిన శక్తియుక్తులన్నీ ఈ ఘట్టంలో కనిపించాయని చెప్పవచ్చు. రామజన్మభూమి వివాదం 1988లో చాలా స్వల్పస్థాయిలో ఉన్నప్పుడు తొలుత బిజెపి మద్దతివ్వగా, తర్వాత కాంగ్రెస్ కూడా వంతపాడింది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ రెండు పార్టీలు ఉద్యమానికి మద్దతిచ్చాయి. ధార్మిక సంస్థలు నడుంకట్టి ఉద్యమాన్ని ముందు కు తీసుకువెళ్లినా బిజెపి, కాంగ్రెస్‌లు యథాశక్తి సహకరించడంతో గత నాలుగు దశాబ్దాలలో అనేకానేక పరిణామాలు సంభవించాయి. అయితే మందిర ప్రారంభం, విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగే సమయానికి కాంగ్రెస్‌సహ ఏ రాజకీయ పార్టీ ఆ ఛాయలకు కూడా రాకపోవడం, బిజెపియే అంతా తానై కనిపించడంతో ఆ ప్రభావం ఎన్నిక లపై తప్పక కనిపిస్తుందనే చెప్పాలి. దీనికిప్రత్యా మ్నాయంగా విపక్షాలవద్ద విడివిడిగా గాని, 'ఇండియా' కూటమిలో ఉమ్మడిగా గానిఎటువంటి కార్యక్రమాలు ప్రస్తుతానికి లేనట్లేకని పిస్తుంది. రాహుల్ నిర్వహిస్తున్న రెండోవిడత జోడోన్యాయ్ యాత్ర అడుగడుగునా అవరోధాలు ఎదుర్కొవ డం, అధిక భాగం బస్సుయాత్ర కావ డం తగిన ప్రభావం చూపలేవనే అభిప్రాయం వినిపి స్తోంది. 1991లో సోమనాథ్ నుంచి అయోధ్య వరకు అద్వానీ రథయాత్ర చేసినప్పటి నుంచి బిజెపి 'అయోధ్య'లో పూర్తికాలపు భాగస్వామిగా మారిపోవడం,ఆఖరి ఆవిష్కృత ఘట్టంలో ప్రధాని మోడీ ఒక్కరే 'విశ్వరూపం'తో కనిపించ డం ఎన్ని కల సమయంలో తగినంత ప్రభావం చూపుతా యనే అనిపిస్తుంది. మొదటినుంచి తాను కూడా ఎంతోకొంత పాత్ర పోషించినా, ఆఖరి ఘట్టంలో మాత్రం కాంగ్రెస్ అదృశ్యం కావడంతో ఎన్నికల్లో దానిని ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మిగిలినవన్నీ ఎలాఉన్నా, అయోధ్య, హఠాత్తుగా లక్షకోట్ల వ్యాపారానికి తెరతీసింది. 85వేలకోట్లు వ్యయంకాగలఅయోధ్య పునరాభివృద్ధి బృహ త్ప్రణాళిక అమలు జరుగు తోంది. దేశంలో అతి పెద్ద పర్యాటక ప్రాంతంగా మారుతోంది. ఇంత కంటె ఏం కావాలి! ●

---

స్కాం
దక్షిణకొరియా

# భర్తపదవికి ప్రథమమహిళ ఎసరు!

**గన్ని మోహన్**

అధికారంలో ఉన్న నాయకులను ప్రతిపక్షాలు ఎక్కడ ఏ చిన్నసాకు దొరికినా ఇరుకునపెట్టేందుకు నిరం తరం డేగకళ్లతో ఎదురుచూస్తుంటా యి. ఉప్పు నిప్పుగా కొనసాగుతున్న ఉత్తర దక్షిణకొరియాల్లో ఈపరిస్థితి ఇప్పుడు మరింత ఎక్కువగా ఉంది. ఒకరిపై ఒకరు నిఘాను పెంచుకునే ఉన్నారు. అందు లోను అభివృద్ధిపరంగా దూసుకుపోతున్న దక్షిణ కొరియాలో అయితే ఈపరిస్థితి అధికారపక్షానికి ముళ్లబాటగానే ఉంటుంది.ఇప్పుడు దక్షిణకొరియా ప్రథమ మహిళ కిమ్ కియోన్ హీ2250 డాలర్ల విలువైన లగ్జరీ హ్యాండ్‌బ్యాగ్‌ను ముడుపులుగా తీసుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు అధికారం లో ఉన్న పీపుల్ పవర్‌పార్టీకి తలనొప్పిగా మారాయి. కొరియన్ అమెరికన్ పాస్టర్ రెవరెండ్ అబ్రహం చోయ్ రహస్యంగా తన చేతివాచ్ కెమేరా సాయంతో వీటిని రికార్డుచేసి ఆపై యూట్యూబ్ చానెల్‌కు వదలడంతో ఇప్పుడు ఆ విడియో దేశవ్యాప్తం అయింది. విపక్షాలు డెమొక్రటిక్‌పార్టీ అయితే పాలనా వ్యవహారాల్లో ఆమె జోక్యం ఉందనడానికి ఈ ముడుపులే ఉదాహరణ అని విమర్శల దాడిచేస్తోంది. వచ్చే ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలకు వెళుతున్న నేషనల్ అసెంబ్లీలో మెజార్టీ స్థానాలు తెచ్చు కుని, పార్టీప్రతిష్టను పరిరక్షించుకోవాలంటే ఆమె భర్త దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్‌కు ఇప్పుడు ఈ దుమారం చిక్కులు తెచ్చిపెట్టింది. దేశ రాజకీయాల్లో ఇప్పుడు ప్రథమ మహిళ కిమ్ కేంద్ర బిందువుగా మారింది. కొరియన్ అమెరికన్ పాస్టర్ ఎందుకు గిఫ్ట్ ఇచ్చాడు. ఏం ఆశించి ఈమెకు లంచం ఎరచూపాడన్నది ఇప్పుడు పిపిపిలో నిరంతర చర్చగామారింది. రిస్ట్‌వాచ్‌లో ని స్పైకెమేరాతో అంతగోప్యంగా ఎందుకు విడియోగ్రఫీ చేసాడని ప్రశ్నిస్తే ప్రతిపక్షాల కోసమే ఇదంతా చేస్తున్నాడని కొందరు, అమెరికా వ్యతిరేక కూటమి దేశాల కుట్రలేనని మరికొందరు వాదిస్తున్నారు. మొత్తం గా చూస్తే అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ తన సతీమణి కారణంగా ఇప్పుడు ఎన్నికల్లో అప్ర తిష్టను మూటగట్టుకుంటున్నారు. దక్షిణ కొరియా చట్టాలప్రకారం ప్రజాప్రతినిధులు,వారి భార్యలు ఎవరైనా సరే ఒక మిలియన్ కొరియన్ వాన్‌లకు మంచి తీసుకోకూడదు. అంటే 750 డాలర్లకు మించిన గిఫ్ట్‌లు తీసుకోకూడదు. ఏడాదిలో అయితే మూడు మిలియన్‌ల వాన్‌లు అంటే 2250 అమెరికా డాలర్లకు మించి బహుమతులు ఆశించకూడదు. అంతేకాకుండా వీటిని అవినీతి నిరోధకశాఖ, పౌరహక్కుల కమిషన్‌కు నివేధిం చాలి. అవినీతిని నిర్మూలించి ప్రభుత్వపరంగా పారదర్శకతను పెంచాలన్న లక్ష్యంతో 2016లో ఈ చట్టం అమలు చేసారు. ప్రభుత్వ ప్రజా




కిమ్‌కియోన్‌హీ

ప్రతినిధి లేదా సతీమణికి వచ్చిన బహుమతులు ఇతరత్రా కూడా ప్రభుత్వ హోదాతోనే వచ్చినందున వాటిని ప్రభుత్వ ట్రెజరీకి కూడా అప్పగించాలి. అలా చేస్తే ఆరోపణల నుంచి తప్పించుకోవచ్చు. ఇప్పుడు అధికారపక్షం అదే పనిలో ఉంది. గతం లో పార్క్ గ్యూన్‌హై ఇలాంటి అవినీతి ఆరోప ణలపైనే పదవీచ్యుతిపొంది, కారాగారవాసం కూడా చేయాల్సి వచ్చింది. తన మిత్రుడు చోసూన్‌సిల్ కారణంగానే గత అధ్యక్షుడు పార్క్ గ్యూన్‌హై జైలుకు పోయాడు. ఇప్పుడు అదే రీతిలో ఒకేసారి 2250 డాలర్ల విలువైన గిఫ్ట్‌ను తీసుకోవడం ద్వారా తనభర్తకు పదవీగండం తెచ్చిపెట్టింది ఈ ప్రథమ మహిళ. వాస్తవానికి కిమ్‌కియోన్‌హీకి వివాదాలు కొత్తేమీ కాదు. తన భర్త అధ్యక్షుడిగా రాకముందు నుంచే ఆమెను వివాదాలు చుట్టుముట్టాయి. అత్యంత విలాస వంతంగా జీవించడమే ఆమెకు ఇష్టం. తనను తాను ప్రముఖ ఫ్రెంచ్‌రాణి మేరీ ఆంటోయినెట్టి తో పోల్చుకుంటారు. అయితే అదే రాణిని ప్రతి పక్ష నేతలు నెటిజ్ల ఆరోపణలతో విచారణల కారణంగా ఆమెకు మరణశిక్ష కూడా విధించారు. అయితే అధ్యక్షుడి సతీమణి కిమ్‌మాత్రం బయటి ప్రపంచానికి అంతగా తెలిసేందుకు ఇష్టపడదు. సాంస్కృతిక కార్యకలాపాల్లో మునిగి ఉంటుంది. సామాజిక అంశాలపై ఆమె కీలక కృషి చేస్తుందని, స్నేహపూర్వకంగానే ఉంటుం దని చెపుతుంటారు. 12ఏళ్లక్రితం స్టాక్ ధరల అవకతవకల ఆరోపణలు ఆమెను చుట్టుముట్టా యి. ఇందుకోసం ఒక ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమించి విచారణచేయించాలని డిమాండ్‌చేస్తే అధికార పిపిపి మాత్రం ఇదంతా ప్రతిపక్షం కుట్రఅని అడ్డుకోవడంతో ఆగిపోయింది. అంతకు ముందు విపక్ష డెమొక్రటిక్‌పార్టీ నాయకుడు లీజాయ్ మ్యుంగ్‌పై ఉన్న అవినీతి అభియోగాలు కప్పిపుచ్చుకునేందుకే ఈ విచారణ అంటూ తెచ్చారని చెపుతూ పార్లమెంటులో వీటోద్వారా బిల్లు అమలుకాకుండా యూన్‌సక్ ఇయోల్ బైట పడ్డారు. మొత్తంగా చూస్తే ఇప్పుడు ప్రథమ మహిళ కిమ్ వ్యవహారంతో వచ్చే ఏప్రిల్ పదో తేదీ జరిగే నేషనల్ అసెంబ్లీఎన్నికల్లో యూన్‌సక్ ఇయోల్ ఆయనపార్టీ బయటపడుతుందా అన్నది సందిగ్ధంగా మారింది.300సీట్ల నేషనల్ అసెంబ్లీ లో విపక్ష డెమొక్రటిక్ పార్టీనుంచి గెలిచేందుకు ఈసారి పోరాటం చేయక తప్పదని అంచనా. ఈ కుంభకోణంతో ఇప్పుడు ఓటర్లలో పిపిపిపట్ల నమ్మకం తగ్గుతుందన్న అంచనాలున్నాయి. 2027లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఈ కుంభకోణం ప్రభావం పిపిపిపై ఎక్కువ ఉంటుం దని అంచనా. దక్షిణకొరియా ప్రజల్లో ఎక్కువగా నైతిక విలువలు,నీతినియమాలకు యువతపట్టం కడుతుంది. ఇప్పుడు యూన్‌సక్ సియోల్‌కు తన సతీమణి చేసిన నిర్వాకం వల్ల ఆనమ్మకం కోల్పో తామేమోనన్న భయం కూడా వెంటాడుతోంది. గతంలో కూడా కొందరు అధ్యక్షులు ఇలాగే ముడుపులకు ఆశపడి, రహస్య కెమేరాల్లో పట్టు బడి పదవులు కోల్పోయి,కారాగారవాసం చేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. దక్షిణకొరియాలో అవినీతికి పాల్పడే రాజకీయ నేతలు, ప్రజాప్రతి నిధులకు ప్రజల్లో అంతగా విశ్వాసం ఉండదు. అందువల్లనే ఇప్పుడు యూన్‌సక్ ఇయోల్‌కు రానున్న ఎన్నికలు విషమ పరీక్షగా మారాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●


---

# రహదారులపై మృత్యుకేళి ఆగేదెలా?



డాక్టర్ నీలం సంపత్

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020 నాటి కే దేశంలో రహదారి ప్రమాదాలను సగానికి సగం తగ్గిస్తామంటూ బ్రజీ లియా ఒప్పందంపై సంతకం చేసిన భారతదేశం సదరు గడువును2024 కు పెంచి అది కూడా సాధ్యంకాదనే సత్యాన్ని గ్రహించి చివరిగా 2030 వరకు ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని ప్రకటించడం గమనార్హం. నిజానికి వివిధ ప్రపంచ బ్యాంక్ ప్రాధికార రోడ్డు ప్రమాదాల నివా రణ పథకాల అమలుతో ప్రపంచంలో రోడ్డు ప్రమాదాలు ఐదు శాతం తగ్గగా, ఐరోపా దేశాలలో మాత్రం రహదారి ప్రమాదాలు 2016 నాటికే ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన లక్ష్యమైన యాభైశాతం మేరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించ గలగడం అభినందనీయమే. అయితే సర్కారు లెక్కల ప్రకా రమే ప్రపంచ సరళికి భిన్నంగా మనదేశంలో మాత్రం గతే డాదితో పోల్చినప్పుడు రోడ్డుప్రమాదాలు పదకొండు శాతం, మృతుల సంఖ్య తొమ్మిది శాతం, క్షతగాత్రుల సంఖ్య పది హేను శాతానికిపైగా పెరగడం నిస్సందేహంగా ఆందోళన కలిగించేదేనని చెప్పకతప్పదు. నిజానికి దేశ రహదారులలో రెండు శాతంగా ఉన్న జాతీయరహదారులపై అరవై రెండు శాతం ప్రమాదాలు జరగడం, దానికి కారణం మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతుండడం, రహదారుల నిర్మా ణంలో లోపాలతోపాటు ప్రమాదకరమైన మలుపులు, లోప భూయిష్టమైన రోడ్ సైనేజ్‌లతోపాటు ఇంకా అనేక కారణా లు ఉన్నప్పటికీ కేవలం డ్రైవర్ల తప్పిదాల మూలానే ప్రమా దాలు జరుగుతున్నాయనే ప్రభుత్వవాదనను అఖిల భారత మోటారు ట్రాన్స్‌పోర్టర్‌ల సంఘం తోసిరాజంటోంది. ఈ నేపథ్యంలో సదరు రోడ్డు ప్రమాదాలలో పాలుపంచుకున్న వాహనాలేవో, సదరు వాహనాలను నడిపిన డ్రైవర్లెవరో తెలిసే అవకాశమే లేని హిట్ అండ్ రన్‌వాహనాలు డ్రైవర్లే రోడ్డు ప్రమాదాలలో సింహభాగాన్ని ఆక్రమించుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. ఈ తరహా ప్రమాదాల్లో గతమూడేళ్ల కాలంలో నుండి యేటా నలభైవేల పైచిలుకు వివిధ రకాల వాహనచోదకులు, రోడ్డు యూజర్లు ప్రాణాలను కోల్పోతున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు నిజానికి చోద కుల నిర్లక్ష్యంతో తప్పులతో జరిగే ఈ మరణాల ఘటనల తో పోల్చినప్పుడు దేశంలో నేరపూరిత లక్ష్యంతో, ఉద్దేశ పూర్వకంగా జరుగుతున్న హత్యలు ఇందులో సగం కూడా లేకపోవడం ప్రభుత్వాన్ని ఆలోచింపచేసిన నేపథ్యంలో నిన్న టికినిన్న భారత శిక్షాస్మృతి నుండి భారత న్యాయ సంహి తగా పేరు మార్చబడిన నేర న్యాయచట్టాలలో ఓ కీలక సవరణను ప్రతిపాదించి ఆమోదించడం దేశవ్యాప్త చర్చకు డ్రైవర్ల ఆందోళనకు తెరదీసింది. ఈ చట్టం ఇండియన్ పీన ల్ కోడ్ రూపంలో ఉన్నప్పుడు హిట్ అండ్ రన్ కేసుల్లో ఐపిసి సెక్షన్ 304(ఏ) కింద అభియోగంమోపి రెండేళ్లజైలు శిక్షతో పాటు సాధారణ జరిమానా లేదా నేరాన్ని బట్టి రెం డింటినీ ఏకకాలంలో విధించేది. అయితే భారత న్యాయ సంహితగా మారిన తర్వాత ఇలాంటి ఘోర ప్రమాదాలను అరికట్టడం కోసం రెండు సెక్షన్ ద్వారా శిక్షలను ఖరారు చేయాలనే సవరణను తీసుకురావడం గమనార్హం.మొదటిది సెక్షన్104(1) ప్రకారం ప్రమాదాన్ని చేసిన వారు మానవతా దృక్పథంతో ప్రమాదాల బాధితులను, క్షతగాత్రులను తక్షణ మే ప్రమాద స్థలం నుండి హాస్పిటల్‌కు చేర్చడం, ఒకవేళ అలా చేయడానికి ప్రయత్నిస్తే సంఘటన స్థలంలో ప్రజలు తమపై దాడి చేసి గాయపరుస్తారేమోనని భయపడినప్పుడు వంద డయల్ ద్వారా పోలీసులకు సమాచారమిచ్చినప్పుడు లేదా నేరుగా పోలీసులకు లొంగిపోయినప్పుడు, మెజిస్ట్రేట్ ఎదుట హాజరై ప్రమాద సంఘటన విషయాన్ని తెలియ చేసినప్పుడు సదరు రోడ్డు ప్రమాదాల ఘటనలో గాయపడి న వారు ప్రాణాలు కోల్పోయినా ఆ నేరం బెయిలబుల్ నేరంగా భావించబడి గరిష్టంగా ఐదు సంవత్సరాల జైలుశిక్ష తోపాటు తక్కువ జరిమానాలే విధించబడతాయి. రెండోది



సెక్షన్ 104(2)ప్రకారం ప్రమాదాలు చేసిన డ్రైవర్లపై చర్యల కు పూనుకోకుండా ప్రమాదస్థలం నుండి పారిపోయి అజ్ఞా తంలోకి వెళ్లినప్పుడు వారు చేసిన నేరం నాన్ బెయిలబుల్ నేరంగా గుర్తించబడి సదరు నేరానికి పాల్పడి పారిపోయిన వారికి గరిష్టంగా పది సంవత్సరాల జైలుశిక్షతోపాటు ఏడు లక్షల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగు తుంది.ఓ మనిషి సాటి మనిషి మరణానికి కారకుడై ప్రమా ద స్థలాల నుండి పారిపోతున్న క్రమంలో ప్రమాదాల బారి నపడినవారు గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్య సహాయం అం దక మరణిస్తున్నారు.ప్రమాదాలను చేసిన వాహనాల వివ రాలు తెలియక చట్టబద్ధంగా మరణించినవారికి, క్షతగాత్రు లకు అందాల్సిన థర్డ్‌పార్టీ బీమా సదుపాయాలు అందడం లేదు. రోడ్డు యూజర్ల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యతలో భాగంగానే భారత న్యాయసంహిత లోని సెక్షన్ 104(2) నిబంధనను చేర్చి అందులో భాగంగానే భారీ జరిమానాలు, కఠిన శిక్షలకు తెరదీయాల్సివచ్చిందని ప్రభుత్వంవాదిస్తోంది. ఈ వాదనని తోసిపుచ్చుతున్న లారీ, ట్రక్ డ్రైవర్లు మాత్రం అత్తెసరు జీతంతో ఆరుగాలం తమ కుటుంబాలకుదూరంగా భిన్న వాతావరణ పరిస్థితులలో వాహనాలను నడుపుతున్న మేము మా నియంత్రణలో లేనికారణాలతో రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పదేళ్ల జైలు శిక్షతోపాటు భారీ జరిమానాలు మా కుటుంబాలకు తీరని నష్టాన్నికలిగిస్తాయి.కాబట్టి గతం లోలాగే రెండేళ్లకు మించకుండా జైలుశిక్షను విధించాల్సిందే. అలాగే స్వల్ప మొత్తం జరిమానాలతో సరిపెట్టే విధంగామళ్లీ చట్టాన్ని మార్చాల్సిందేనంటూ దేశవ్యాప్త ఉద్యమానికి తెర దీయడంతో దేశంలోసాధారణ జనజీవనం స్తంభించడంగమ నార్హం. ఈ ఆకస్మాత్ పరిణామంతో దిగొచ్చిన కేంద్ర ప్రభు త్వం సవరించిన సదరు చట్టనిబంధనల అమలును తాత్కా లికంగా నిలిపి వేయడంతోపాటు మీతో సమగ్రచర్చల తర్వా తనే అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సమ్మె విర మణతో దేశంఊపిరిపీల్చుకుందని చెప్పకతప్పదు. ఈ దేశ రహదారులపై హిట్అండ్ రన్ రూపంలో ఘోరప్రమాదాలు చోటు చేసుకోవడంతోప్రజాప్రభుత్వం సదరు దురదృష్టకర సంఘటనలను నివారించడానికి అవసరమైన చట్టపరమైన చర్యలను అనివార్యంగా తీసుకోవాల్సిందే. అందులో భాగం గానే భారత న్యాయసంహితలో సెక్షన్104(2)ద్వారా ప్రమా దాలను చేసి పారిపోతున్న వారిపై కఠిన శిక్షతోపాటు భారీ జరిమానాలను ప్రతిపాదించడం జరిగిందనీ, తద్వారా హిట్ అండ్ రన్ దుర్ఘటనలు గణనీయంగా తగ్గుతాయని న్యాయ నిపుణుల నిశ్చితాభిప్రాయం.మరోవైపు ప్రభుత్వాలు సైతం రోడ్డు, రవాణాశాఖలతోపాటు పోలీసుశాఖలకు హిట్ అండ్ రన్ ప్రమాదాలను నిరోధించడానికి అవసరమైన సిసి సర్వేయలెన్స్‌తో కూడిన నిఘా నేత్రాల ఏర్పాటు, మితిమీరి న వేగాన్ని రికార్డు చేసే స్పీడ్ గన్‌లతో కూడిన రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌ని అభివృద్ధి చేసి అందించడంతోపాటు, వాహనా ల ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయడానికి అవసరమైన సంఖ్యలో రవాణాశాఖ సిబ్బందిని నియామకం చేయడంతో పాటు వారికవసరమైన అన్ని అవస్థాపనాసౌకర్యాలను తక్షణ మే సమకూర్చాలి.మెజార్టీ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పి దాలతోనే జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రభుత్వే తర సేవాసంస్థలతో సమన్వయంతో అన్ని రకాల వాహ నాల చోదకులతోపాటు రోడ్డుయూజర్లందరికీ దేశ రహదారు లపై భద్రతతో కూడిన ప్రయాణాన్ని కొనసాగించడానికి అవ సరమైన అవగాహనను కలిగించడం ద్వారారోడ్డు ప్రమాదా లను గణనీయంగా తగ్గించవచ్చు.అదే విధంగా మారుతున్న వాహనాల ఫీచర్లను, రహదారుల స్థితిగతులను, స్వభావా న్నిబట్టి డ్రైవర్లకు ఎప్పటికప్పుడు డ్రైవింగ్‌లో పునశ్చరణ శిక్షణను ఇప్పించడం ద్వారా మాత్రమే వారిని ఉత్తమ వాహన చోదకులుగా మార్చవచ్చు. అది జరిగినప్పుడే ఐక్య రాజ్యసమితి ఆశించిన మేరకు ఈ దేశంలో రహదారి ప్రమాదాలను యాభైశాతం తగ్గించాలనే ప్రభుత్వలక్ష్యం కూడా నెరవేరుతుంది. ఈ నేపథ్యంలోనే దేశంలో ప్రతి యేటా మోర్త్ నేతృత్వంలో కొనసాగే 35వ నేషనల్ రోడ్ సేఫ్టీ ఉత్సవాలను ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 14వరకు జరపాలని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న స్టేక్ హోల్డర్లందరికీ మోర్త్ విస్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగింది. నెల రోజులపాటు జరిగే సదరు అవ గాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వర్తించడం కోసం జిల్లాకు ఒకలక్ష నుండి మూడు లక్షల రూపాయల నిధులను కేటాయించడం అభినందనీయమే. ●

# దేశంలో 96 కోట్ల మంది ఓటర్లు



## వీరిలో 47 కోట్ల మంది మహిళా ఓటర్లు

**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన ఓటర్ల సంఖ్య 96 కోట్లకు చేరిందని కేంద్ర ఎన్నికల కమిషన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరిలో మహిళా ఓటర్లు 47 కోట్ల మంది ఉన్నారని ఇసి తెలిపింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 96 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులని పేర్కొంది. ఈ సంఖ్య 2019 సార్వత్రిక ఎన్నికల్లో 91 కోట్లు ఉండగా ప్రస్తుతం దానికంటే 5 కోట్ల అధికం కావడం విశేషం. అలాగే, అర్హులైన ఓటర్లలో 1.73 కోట్ల మంది 18,19 యేళ్ల వయసువారు ఉన్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా 18వ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం 12 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, దాదాపు 1.5 కోట్ల మంది సిబ్బందిని విధుల్లో నియమించనున్నట్లు ఇసి వర్గాలు వెల్లడించాయి. గతేడాది రాజకీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ పంపిన ఓ లేఖ ప్రకారం దేశంలో 1951లో 17.32 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉండగా 1957 నాటికి 19.37 కోట్లు ఉన్నారు. ఇక 2019 నాటికి ఈ సంఖ్య 91.20 కోట్లకు చేరింది. తొలి సాధరణ ఎన్నికల్లో 45 శాతం పోలింగ్ నమోదయింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇది 67 శాతంగా ఉంది. మొత్తం ఓటర్లలో 18 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. కాగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేంద్ర ఎన్నికల కమిషన్ పనితీరుపై ప్రశంసలు కురిపించారు. మన ప్రజాస్వామ్యం విశాలత, ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నందుకు ఇసిని అభినందించారు. ఇసి ఇప్పటివరకు 17 పార్లమెంట్ ఎన్నికలు, 400కి పైగా అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించిందని ఆమె పేర్కొన్నారు. కాగా, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇసి ఓటర్ల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఎన్నికల పండుగ దేశానికి గర్వకారణం అనే ట్యాగ్‌లైన్‌తో దీనిని చేపట్టింది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ రాజకీయ పార్టీలు విభజన కంటే ప్రేరణ కల్పించే చర్చల్లో పాల్గొనాలని కోరారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లకు ఏర్పాట్లు చేయడం అంత సులభం కాదు. అన్ని రకాల సవాళ్లు ఉన్నప్పటికీ, ఎన్నికల కమిషన్ బృందం ఈ కష్టమైన పనిని నిర్వహిస్తుంది. ఇది మన ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం అని రాష్ట్రపతి అన్నారు. కాగా, మరో నెల రోజుల్లో ఎన్నికలకు షెడ్యూల్ వెల్లడి కానుంది.



### 11 సీట్ల ఫార్ములా ప్రకటించిన

# సమాజ్‌వాదీ పార్టీ

## చర్చలు కొనసాగుతున్నాయన్న కాంగ్రెస్

**లక్నో, జనవరి 27:** బీహార్ రాజకీయాల్లో తలెత్తిన హైడ్రామా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిపై పోరాటానికి ఏర్పడిన ఇండియా కూటమికి గట్టి దెబ్బగా విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య సీట్ల ఒప్పందంపై అవగాహన కుదిరిన సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ ప్రకటించారు. 'కాంగ్రెస్‌తో మా స్నేహపూర్వక కూటమి 11 బలమైన సీట్లతో శుభారంభమైంది. గెలుపు ఈక్వేషన్లతో ఈ ట్రెండ్ ముందుకు సాగుతుంది. ఇండియా కూటమి, పిడిఎ వ్యూహం చరిత్రను మారుస్తుంది'అని అఖిలేష్ ట్వీట్ చేశారు.

**కాంగ్రెస్ స్పందన..**

అఖిలేష్ ట్వీట్ వెలువడిన కొద్దిసేపటికే కాంగ్రెస్ స్పందించింది. డీల్ ఇంకా కుదరలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌కు సంబంధించిన అఖిలేష్ యాదవ్, అశోక్‌గెహ్లాట్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వారు కలుసుకుంటారని, చర్చలు ముగిసిన తర్వాతే ఫార్ములా (సీట్ల పంపకం) ఏమిటనేది చెప్పగలమని ఆయన అన్నారు. కాగా, తనకు ఇంకా ఎలాంటి సమాచారం లేదని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ తెలిపారు. సీట్ల పంపకాలపై సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉండగా.. రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్‌ఎల్‌డి)తో ఇప్పటికే సీట్ల పంపకాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఖరారు చేసింది. ఆ ప్రకారం ఆర్‌ఎల్‌డి 7 సీట్లలో పోటీ చేయనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 71 సీట్లు గెలుచుకోగా, సమాజ్‌వాదీ పార్టీ 5 సీట్లు, కాంగ్రెస్-2, ఆర్‌ఎల్‌డి ఒక సీటు గెలుచుకున్నాయి.

కాగా, పశ్చిమబెంగాల్‌లో 'ఇండియా' కూటమితో పొత్తు లేదని మమతాబెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి పలు ప్రతిపాదనలు ఇచ్చినప్పటికీ వాటిని నిర్ద్వంద్వంగా ఆ పార్టీ తోసిపుచ్చినందున టిఎంసి ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తుందని ఆమె తెలిపారు. మరోవైపు, పంజాబ్‌లోనూ కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని 'ఆప్' ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఇటీవల తెలిపారు.

# పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభణ

## మూడువారాల్లో 200 మంది చిన్నారుల మృతి!

**ఇస్లామాబాద్, జనవరి 27:** పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభిస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు సుమారు 10వేలకు పైగా న్యుమోనియా కేసులు నమోదయ్యాయి. ఈ మూడు వారాల్లో న్యుమోనియా కారణంగా పంజాబ్ ప్రావిలో 200మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ప్రావిన్స్ జనవరి తేదీ నుంచి ఇప్పటి 10,520 కేసులు నమోదైనట్లు పంజాబ్ ప్రభుత్వం తెలిపింది. మొత్తం 220మంది చిన్నారులు మరణించినట్లు పేర్కొంది. ఐదేళ్ల లోపు వారే. పంజాబ్ రాజధాని లాహోర్‌లో అతిశీతల కారణంగా ఈ మరణాలు సంభవించినట్లు తెలిపింది. ప్రాణాలు కోల్పోయినవారు పోషకాహార లోపంతో చనిపోయినట్లు న్యూమోనియా వాక్సిన్ తీసుకోని వారేనని స్పష్టం చేసింది. దీనికారణంగా ఆపధర్మ ప్రభుత్వం ఉదయం పాఠశాలలు తెరుచుకోవడంపై నిషేధం విధించింది.

# ఒక్కో ఆప్ ఎమ్మెల్యేకు రూ.25 కోట్లు ఆఫర్ చేసింది



## బిజెపిపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ, జనవరి 27:** తమ ప్రభుత్వాన్ని కూల్చేయడానికి బిజెపి కుట్రలు చేస్తోందని ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఆఫర్ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. తమ ఎమ్మెల్యేలతో బిజెపి చర్చలు జరుపుతోందని, ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి ముఖ్యమంత్రిని త్వరలో అరెస్టు చేస్తామని బెదిరించిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు వ్యూహరచన చేస్తోందని ఈ మేరకు కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఆప్‌కు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలతో బిజెపి ఇటీవల సంప్రదింపులు జరిపింది. కొద్ది రోజుల్లో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తామని తర్వాత ఎమ్మెల్యేలను చీల్చి తమ వైపు తిప్పుకుంటామని చెప్పారు. ఇప్పటికే 21 మంది ఆప్ శాసన సభ్యులతో మాట్లాడాం. మరికొంత మందితోనూ టచ్‌లో ఉన్నాం. అనంతరం ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని కూల్చివేస్తాం. మీరు కూడా మా వెంట రావాలి రూ.25 కోట్లు ఇస్తాం, బిజెపి టికెట్‌పై పోటీ చేయాల్సి ఉంటుంది అని చెప్పినట్లు కేజ్రీవాల్ ఆరోపించారు.

21 మంది ఎమ్మెల్యే లను సంప్రదించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ కేవలం ఏడుగురు ఎమ్మెల్యేలను మాత్రమే సంప్రదించారని ఆప్‌కి అందుబాటులో ఉన్న సమాచారం సూచిస్తోందని, వారందరూ వారి ఆఫర్‌ను గట్టిగా తిరస్కరించారని కేజ్రీవాల్ చెప్పారు. మద్యం కుంభకోణంలో నన్ను అరెస్టు చేయలేక ఢిల్లీలోని మా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి కుట్ర పన్నుతోంది. కానీ వారి ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావు. దేవుడు, ప్రజలు ఎల్లప్పుడూ మాకు మద్దతుగా ఉంటారు.

మా ఎమ్మెల్యేలంతా కూడా గట్టిగానే కలిసి ఉన్నారు. ఈసారి కూడా ఈ వ్యక్తులు తమ దుర్మార్గపు కుట్రల్లో విఫలమవుతారు అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఆప్ చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక తన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజలు ఆప్ పట్ల అపారమైన ప్రేమను కలిగి ఉన్నారని, ఎన్నికల్లో బిజెపిని ఓడించారని అన్నారు. అయితే గతంలోనూ కేజ్రీవాల్ ఇటువంటి ఆరోపణలు చేయడం గమనార్హం.



# తండ్రి కాబోతున్న ముఖ్యమంత్రి

**చండీగఢ్, జనవరి 27:** రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తన వ్యక్తిగత విషయానికి సంబంధించిన గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో తాను తండ్రి కాబోతున్నట్లు చెప్పారు. తన భార్య గురుప్రీత్‌కౌర్ ప్రస్తుతం ఏడు నెలల గర్భిణీ అని వెల్లడించారు. రిపబ్లిక్ డే సందర్భంగా లూథియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మాన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రజలనుద్దేశించి ప్రజలనుద్దేశించి ప్రసంగించిన భగవంత్‌మాన్ తన భార్య డాక్టర్ గురుప్రీత్‌కౌర్ గర్భవతి అని మార్చిలో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు ప్రకటించారు. మార్చిలో ఒక శుభవార్త వస్తుంది.

నా భార్య డాక్టర్ గురుప్రీత్ కౌర్ 7 నెలల గర్భవతి. ఒక సామాజిక సమస్యపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రకటన చేస్తున్నా అని మాన్ ప్రకటించారు. కొందరు లింగనిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయడాన్ని వ్యతిరేకించాలన్నారు. ఆరోగ్యం ప్రకృతిప్రసాదించిన అతి పెద్ద వరమన్న మాన్ అబ్బాయి అయినా అమ్మాయి అయినా సరి సమానంగా ప్రేమించాలన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలు అనే తేడాలు వద్దని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

పుట్టబోయే బిడ్డ లింగాన్ని గుర్తించేందుకు ప్రయత్నించవద్దని ప్రజలకు విజప్తి చేశారు. దేవుని ఆశీర్వాదం ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. తాము కూడా ఇప్పటి వరకు పుట్టేది ఆడ, మగ అనేది తెలుసుకోలేదని తెలుసుకోవాలనుకోవటం లేదని అన్నారు. కాగా భగవంత్‌మాన్ పంజాబ్ సిఎంగా బాధ్యతలు చేపట్టాక డాక్టర్ గురుప్రీత్ కౌర్‌ను జులై 2022లో వివాహం చేసుకున్నారు. ఆమె మాన్‌కి రెండవ భార్య. అంతకుముందే అతను మరో పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్నారు. వీరి వివాహానికి ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సన్నిహితులు హాజరయ్యారు.

# నేడు సుప్రీంకోర్టు వజ్రోత్సవ వేడుకలు

## హాజరుకానున్న ప్రధాని మోడీ

### ఒకే వేదికపై 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు


**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టును 1950 జనవరి 28 న ప్రారంభించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సిజెఐ) వైవి చంద్రచూడ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ వేడుకలకు న్యూఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుద్దీపాల ధగధగలతో క్యాంపస్ వెలిగిపోతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వేడుకలను సుప్రీంకోర్టు అడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు. వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే చారిత్రక వేడుకలకు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, దేశంలోని 25 హైకోర్టులకు చెందిన ప్రధాన న్యాయమూర్తులు సైతం ఒకే వేదికను పంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా 75 సంవత్సరాల సావనీర్‌ను ప్రధాని ఆవిష్కరిస్తారు. ఎన్నెన్నో చారిత్రక సన్నివేశాలు, సందర్భాలు, తీర్పులు సావనీర్‌లో అందుబాటులోకి తెచ్చారు. అంతేగాక సర్వోన్నత న్యాయస్థానానికి సంబంధించిన డిజిటల్ సుప్రీంకోర్టు రిపోర్ట్స్, డిజిటల్ కోర్టులు 2.0 కొత్త వెబ్‌సైట్‌ను లాంచ్ చేస్తారు. ఈ వెబ్‌సైట్‌లో సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగానే చూసే అవకాశం ఉంది. 1950 నుంచి ఇప్పటి వరకు 519 వాల్యూమ్స్, 36,308 కేసుల రిపోర్టులను గూర్చి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చారు.

# దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 159

## ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,24,894కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,89,827మంది కోలుకోగా 1623మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,444కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,035కి చేరగా, 80,26,127 మంది వరకు కోలుకున్నారు.

# 'ఆమెకు రూ. 692 కోట్లు చెల్లించాల్సిందే'




## ట్రంప్‌నకు భారీ జరిమానా

**న్యూయార్క్, జనవరి 27:** అమెరికా అధ్యక్ష పీఠంపై రెండోసారి కూర్చోవాలని కలలు కంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టు కేసుల్లో వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో న్యూయార్క్‌లోని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ట్రంప్ ఆమెకు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.692 కోట్లకు పైమాటే) చెల్లించాలని ఆదేశించింది. కొన్నేళ్ల క్రితం తనపై లైంగిక వేధింపులకు పాల్పడిన ట్రంప్ .. ఇప్పుడు పరువు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కరోల్ ఇటీవల దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా ట్రంప్‌నకు ఏ భారీ జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చింది. ఆమెకు నష్టపరిహారం కింద 18.3 మిలియన్ డాలర్లతో పాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా మరో 65 మిలియన్ డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసుపై ఫెడరల్ కోర్టులో విచారణ జరుగుతుండగా ట్రంప్ అనూహ్యంగా కోర్టుహాలు నుంచి బయటకు వెళ్లి పోయాడు. కాగా .. ఈ వ్యవహారంలో ట్రంప్‌నకు ఇప్పటికే మరో కోర్టు జరిమానా విధించింది. కరోల్ ట్రంప్ లైంగికంగా వేధించారని గతేడాది మే నెలలో కోర్టు నిర్ధారించింది. అందుకు గాను ఆమెకు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. అయితే, కరోల్ తన రచనలను విక్రయించుకోవడం కోసం అసత్య ఆరోపణలు చెస్తున్నారని ట్రంప్ విమర్శించడంతో పరువునష్టం కేసు దాఖలైంది. దీనిపైనే తాజాగా మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు విచారించి.. అమెకు అదనంగా మరో 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ జరిమానాపై ట్రంప్ స్పందిస్తూ బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఈ తీర్పు హాస్యాస్పదం. మన న్యాయవ్యవస్థ నియంత్రణ కోల్పో యింది. దీన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు' అని మండిపడ్డారు. దీనిపైకోర్టులో అప్పీలు చేయనున్నట్టు తెలిపారు. 1996లో మాన్‌హటన్‌లోని ఓ డిపార్ట్‌మెంట్‌స్టోర్‌లో కరోల్‌కు ట్రంప్ పరిచయమయ్యారు. అప్పుడు వేరే మహిళకు లోదుస్తులను బహుమతిగా ఇవ్వాలంటూ ట్రంప్ తనతో మాట కలిపారని ఆమె తెలిపారు. ఆ సమయంలో ఒంటరిగా ఉన్నతనపై లైంగిక దాడికి పాల్పడానదరని ఆరోపించారు.

దాంతో తాను షాక్‌కు గురయ్యానని.. అత్యాచార బాధితురాలిగా తనను తానుచూసుకోలేకపోవడం వల్లనే అప్పట్లో పోలీసులకు పిర్యాదు చేయలేదన్నారు. అయితే, ఈ ఘటన జరిగిన కొన్నేళ్ల తర్వాత ఓ పుస్తకంలో ఆమె వెల్లడించిన వివరాలను న్యూయార్క్ మ్యాగజైన్ 2019లో ప్రచురించింది. వాటిపై ట్రంప్ స్పందిస్తూ. ఆమెనుద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# నిజ్జర్ హత్య కేసులో భారత్ నుంచి పూర్తి సహకారం

## కెనడా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ కీలక వ్యాఖ్యలు




**ఒట్టావో, జనవరి 27:** ఖలిస్తానీ ఉద్యమ నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ నుంచి పూర్తి సహకారం అందుతోందని కెనడా తాజా మాజీ నేషనల్ సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ అడ్వైజర్ జోడీ థామస్ తెలిపారు. శుక్రవారం ఆమె తన పదవి నుంచి పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. 'నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ పూర్తిగా సహకరిస్తోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ బలోపేతమయ్యే దిశగా ముందుకు వెళుతున్నాయి. నిజ్జన్ హత్య కేసులో ఇంటిగ్రేటెడ్ హోమిసైడ్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విచారణ చేస్తోంది. విచారణ సాఫీగా సాగేందుకు భారత్ మాతో కలిసి పనిచేస్తోంది' అని థామస్ చెప్పారు. కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఉన్న సర్రే నగరంలో 2023 జూన్ 18న నిజ్జర్ హత్య జరిగింది. ఈ హత్యకు భారత్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ (రా) వింగ్‌కు చెందిన ఏజెంట్లకు ఉన్న లింకుపై విచారణ చేపట్టామని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అప్పట్లో ఆ దేశ హౌజ్ ఆఫ్ కామన్స్‌లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యల తర్వాత ఇరు దేశాలు రాయబారులను పరస్పరం బహిష్కరించాయి. ట్రూడో వ్యాఖ్యలు అభ్యంతరకరమని అప్పట్లో భారత్ ఖండించింది.

# కేరళ గవర్నర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నిరసన సెగ

**తిరువనంతపురం, జనవరి 27:** తన కాన్వాయ్ వెళ్తుంగా ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలు నిరసన తెలపడంతో కేరళ గవర్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. కెరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ అనూహనయంగా వ్యవహరించారు. తన కారు దిగి, రోడ్డుపక్కన ఒక షాపు ముందు బైఠాయించారు. తనపై నిరసన తెలిపిన ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలను అరెస్టుచేయాలంటూ డిమండ్ చేస్తూ అలా అభ్యంతరం వ్యక్తం చేశారు. కొల్లాం జిల్లాలో ఈ ఘటన జరిగింది. గవర్నర్ ఓ కార్యక్రమానికి వెళ్తుండగా, అధికార సిపిఎం అనుబంధ సంస్థ ఎస్‌ఎఫ్‌ఐకు చెందిన కార్యకర్తలు నిబంధనలు విరుద్ధంగ నల్లజెండాలను ప్రదర్శించి నరసన తెలపడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. ఆయన వెంటనే కారుదిగి, దగ్గర్లోని షాపు నుంచి కుర్చీతీసుకుని రోడ్డు పక్కన వేసుకుని కూర్చున్నారు. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా దృశ్యాలు టీవీ ఛానెళ్లలో ప్రసారం అయ్యాయి. కేరళలో గవర్నర్, సీఎంలమధ్య చాలా కాలంగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం పంపించిన ఏ బిల్లులను గవర్నర్ ఆమోదించక పోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోక్యం వంటి అంశాలపై ఇద్దరి మధ్యా గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోకనయం వంటి అంశాలపై ఇద్ద మధ్యా బేధాభిప్రాయాలు నెలకొన్నాయి. ఈక్రమంలోనే తాజా ఘటన చోటు చేసుకుంది.

# మళ్లీ రాఘవేంద్రనే ఎంపిగా గెలిపించండి

## శామనూరు ఎమ్మెల్యే శివశంకరప్ప సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆయన సాక్షాత్తు దావణగెరె జిల్లా ఇంఛార్జీ మంత్రి తండ్రి. ఆరుసార్లు కాంగ్రెస్ ఎంఎల్ఏగా గెలుపొంది మూడుసార్లు మంత్రిగా పనిచేసిని సీనియర్ నాయకుడు. ఆయనే శామనూరు శివ శంకరప్ప.

సంచలన వ్యాఖ్యలకు పేరుమోసిన శివశంకరప్ప కాంగ్రెస్‌లో పెద్దాయనగానే చెలామణి అవుతున్నారు. 92 సంవత్సరాల వయస్సున్న ఈయన అఖిలభారత వీరశైవలింగాయత మహాసభకు అధ్యక్షుడు. లింగాయత నాయకులంటే ఒకింత ప్రీతి జాస్తి. ఇటీవల ఈయన కర్ణాటక ప్రభుత్వం జరిపిన కులగణన నివేదికను ఎట్టి పరిస్థితుల్లోను ప్రకటించకూడదని డిమాండ్ చేసి సిద్దరామయ్యను ఇరుకున పెట్టారు. ఆ నివేదిక ప్రకటిస్తే లింగాయతులకు అన్యాయం జరుగుతుందని బాహాటంగానే సర్కారుపై ధ్వజమెత్తిన వ్యక్తి. ఆయనే సాక్షాత్తు శివమొగ్గలో జరిగిన లింగాయత మఠం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అక్కడ మాజీ సిఎం యడ్యూరప్ప తనయుడు తాజా బిజెపి ఎంపీ బివై. రాఘవేంద్రను పొగడ్తలతో ముంచెత్తారు. రాఘవేంద్ర మాబాగా శివమొగ్గ జిల్లాను అభివృద్ధి చేస్తున్నారని ఈయనే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి ఓటువేసి గెలిపించాలని సభలో పిలుపిచ్చారు. దీంతో కంగుతినటం కాంగ్రెస్ నాయకుల వంతయ్యింది.

శివమొగ్గ సీటును ఎలాగైనా గెలవాలని ఆజిల్లా ఇంఛార్జీ మంత్రి మాజీ సిఎం ఎస్. బంగారప్ప తనయుడు మధు బంగారప్ప రేయనకపగలనక కృషి చేస్తుంటే తమ పార్టీ సీనియర్ నాయకుడు శివశంకరప్ప కాంగ్రెస్ నాయకత్వాన్ని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేసి ఇబ్బందికి గురి చేశారని అన్నారు. దీనిపై హోం మినిస్టర్ జి. పరమేశ్వర స్పందిస్తూ పెద్దాయన అలా మాట్లాడటం తగదని చెప్పారు. ఆయన కాస్తంత ముందు వెనకా చూసుకుని మాట్లాడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. సిఎం మాత్రం దీనిపై ఎటువంటి స్పందన చూపలేదు. ఒకవంక కాంగ్రెస్ కర్ణాటకలో కనీసం 20 సీట్లను గెలవాలని కృతనిశ్చయంతో ఉంటే శివశంకరప్ప వ్యాఖ్యలు వీరికి ముళ్లుగా పరిణమించాయి.

# కాలనీ ఇల్లు మంజూరు కాక అష్ట కష్టాలు

చాట్రాయి, జనవరి 27, ప్రభాతవార్త : అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రకటన మండలంలో అమలు కాలేదు. కాలనీ ఇల్లు మంజూరులో నియోజకవర్గాన్ని రెండు ఫేజ్ లుగా విడదీయడంతో చాట్రాయి మండలం రెండో ఫేజ్ లోకి వచ్చింది. అయితే కొంతమందికి ఇల్లు మంజూరు కాగా ఇల్లు కావలసిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పటంతో చాట్రాయి మండలంలో 1540 మంజూరు కోసం ఉన్నతాధికారులకు పంపారు. ఇల్లు మంజూరు అవుతాయని లబ్ధిదారులు ఎదురుచూపులు చూస్తున్నప్పటికీ నేటి వరకు మంజూరుకు నోచుకోలేదు. ఇల్లు మంజూరు అవుతాయని ఆశతో కొందరు ఇల్లు మొదలుపెట్టి కట్టడం ప్రారంభించారు. కొందరు పునాది దశలో ఆగిపోగా మరికొందరు లెంటల్ లెవెల్, ఇంకొందరు స్లాబ్ కూడా పోసి మంజూరు కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అర్హులందరికీ ఇల్లు వస్తాయని మీరు ఎటువంటి సందేహాలు పెట్టుకోవద్దని పాలకులు ప్రకటనలు చేయటంతో ప్రజలు నమ్మి ఇల్లు మొదలుపెట్టారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఇక ఇల్లు మంజూరు కావడం కష్టమేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తే 1,80,000 వస్తాయనే ఆశతో ఇల్లు మొదలుపెట్టి పుస్తెలు తాకట్టు పెట్టామని ప్రభుత్వం మంజూరు చేయకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఇల్లు మంజూరు చేసి రూపాయి కొట్టి చంద్రబాబు నాయుడు మోసం చేసి వెళ్లారని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కూడా ఇల్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగనన్న కాలనీలంటూ హడావిడి చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్




పార్టీ ప్రభుత్వం ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇల్లు మంజూరు చేయక పోవటంపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఇల్లు మంజూరు చేయాలని ఇంటి నిర్మాణం మొదలుపెట్టిన ప్రతి ఒక్కరికి బిల్లులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# నూజివీడులో త్రిముఖ పోటీ జరగనుంది



చాట్రాయి(నూజివీడు), జనవరి 27, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరిగే అవకాశాలు ఎక్కువగా కనపడుతున్నాయి. ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా డాక్టర్ చిన్నం రామకోటయ్య రంగంలోకి దిగేందుకు సన్నద్ధం అవుతుండటంతో పోటీ రసవత్తరంగా జరిగే అవకాశాలు కనబడుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రస్తుత ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు పేరు ఖరారు అయినట్లు వినవస్తున్నప్పటికీ ఆఖరి క్షణంలో అభ్యర్థి మారే అవకాశాలు కనబడుతున్నట్లు ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. అయితే మేకా ప్రతాప్ అప్పారావుకు నూజివీడు నియోజకవర్గం లోని నూజివీడు పట్టణం, మరియు రూరల్ మండలాలలో పట్టు ఎక్కువగా ఉండటంతో వేరే వారికి సీటు కేటాయిస్తే పరిస్థితి ఎలా ఉంటుందనే విషయంపై పార్టీ వర్గాలు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జరిపించిన సర్వే నివేదికలో ప్రస్తుత ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావుకు వ్యతిరేకత ఉన్నట్లు రావటంతో అభ్యర్థిని మార్చే పరిస్థితిలో ఆ పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ ప్రతాప్ అప్పారావు మాత్రం ముచ్చటగా మూడోసారి శాసనసభ్యుడిగా విజయం సాధిస్తానని తనకే సీటు ఇవ్వాలని పట్టుపడుతున్నట్టు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా తెలుగుదేశం పార్టీ నుండి ఇప్పటివరకు నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసిన ముద్ర బోయిన వెంకటేశ్వరరావుకు సీటు కేటాయించే విషయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం వెనుకంజ వేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పెనమలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తెలుగుదేశం తీర్థం పుచ్చుకోవటంతో అదే సామాజిక వర్గానికి చెందిన వారు కావటంతో ఆయనకు నూజివీడు టికెట్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. నూజివీడు నియోజకవర్గం నుండి రెండుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఓటమిపాలు అయిన ముద్ర బోయిన వెంకటేశ్వరరావుకు టికెట్ ఇస్తే తిరిగి ఓడిపోయే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు ఆ పార్టీ సర్వేలో తేలడంతో కొత్త అభ్యర్థిని బరిలోకి దింపేందుకు తెదేపా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. కొలుసు పార్థసారథి కొత్త అభ్యర్థి కావటంతో విజయం సమయాసమవుతుందని తెలుగుదేశం పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. రెండు ప్రధాన పార్టీలను ఢీకొట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్న నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలలో అసమ్మతి నేతలను కలుసుకొని ఆయన వెంట తిప్పుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే నూజివీడు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పాగా వేయగా ప్రధాన పార్టీల్లో గుబులు మొదలైంది. ఏ పార్టీ ఓట్లు అత్యధికంగా చీలుస్తారు అని రెండు పార్టీలు చర్చలు జరుపుతున్నారు. రామకోటయ్య స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగితే పరిస్థితి ఎలా ఉంటుందని విషయంపై నియోజకవర్గం అంతా చర్చలు జరుగుతున్నాయి. రామకోటయ్య ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజలను ఆకట్టుకునే విధంగా వాగ్దానాలు చేయడంతో పాటు దేవాలయాలు చర్చిలు నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందించడం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాలలో దారుణంగా ఉన్న అంతర్గత రహదారులను బాగుచేయించి ప్రజలను ఆకట్టుకుంటున్నారు. రామకోటయ్య నియోజకవర్గం లో ఏ గ్రామానికి వెళ్లినా వేల సంఖ్యలో ప్రజలు హాజరై నీరాజనాలు పలుకుతుండటంతో ప్రధాన పార్టీల నేతలు చెవులు కొరుక్కుంటున్నారు. ఈ విధంగా నూజివీడు నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఏ దారితీస్తుందో అనే ఆలోచనలో నేతలు ఉన్నారు. ఏది ఏమైనా నూజివీడు నియోజకవర్గం ఈసారి ఎన్నికలు రసవత్తరంగా జరిగే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థిని రంగంలోకి దిపితే చతుర్ముఖ పోటీ జరిగే అవకాశాలు ఉన్నాయి.

# పెరుగు గూడెంలో పులి ముద్రలు

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు సెక్షన్ రామసింగవరం బీట్ పరిధిలోగల దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామ సమీపంలో సంచరిస్తున్న జంతువు పాదముద్రలు పరిశీలించిన తరువాత అవి పెద్దపులి పాద ముద్రలుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు జిల్లా అటవీశాఖ అధికారి రవీంద్రధామ తెలిపారు. ఏలూరు అటవీ క్షేత్రం ఏలూరు సెక్షన్ రామసింగవరం బీట్ పరిధిలో గల దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామ సమీపంలో మొక్కజొన్న తోటలో శరీరంపై బంగారు మచ్చలు కలిగిన జంతువును ఈ నెల 26వ తేదీన కొంతమంది చూసి ఆ జంతువు పెద్ద పులిలాగ ఉందని సమాచారం అందించడంతో ఆ ప్రదేశాన్ని అటవీశాఖ సిబ్బంది క్షుణంగా పరిశీలించి ఆ జంతువు పాదముద్రలు సుమారు 18 సె.మీ. నిలువు 18 సె.మీ. అడ్డంగా ఉందని తెలుసుకుని అవి పెద్దపులి పాదముద్రలుగా ప్రాథమికంగా నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ ప్రదేశంలో పెద్ద పులి సంచరిస్తుందన్న వార్త గ్రామ ప్రజలకు తెలియడంతో వారు భయభ్రాంతులకు గురికాకుండా ఉండేందుకు అటవీశాఖ సిబ్బందిని బృందాలుగా విభజించి పెద్దపులి కదలికలను నిరంతరం గమనిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో కనిపించిన పెద్దపులి గ్రామానికి చెందిన ప్రజలకు గానీ, పశువులకు గానీ ఎటువంటి హానీ జరగలేదని, అయితే గ్రామ ప్రజలు అడవి జంతువు సంచరిస్తున్న ప్రదేశానికి ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా గేదెలను, ఆవులను, మేకలను ఆ ప్రదేశానికి మేపేందుకు తీసుకు వెళ్ళవద్దని హితవు పలికారు. పెద్దపులి కదలికలు గురించి సమీప గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్ద పులి గురించి సమాచారం ఎవరికైనా తెలిస్తే అటవీశాఖకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబరు.1800-425-5909 కు తెలియజేయాలని ఆయన కోరారు. పెద్దపులి ద్వారా ప్రజల పెంపుడు జంతువులకు గానీ, వారికి గానీ, ఏ విదమైన నష్టం కలిగితే అటువంటివారు పైన తెలిపిన టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేస్తే ప్రభుత్వం వారికి వెంటనే అటవీశాఖ ద్వారా నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. పశువుల పాకల వద్ద రాత్రిపూట ఎక్కువ వెలుతురు వచ్చే విధంగా దీపాలను ఏర్పాటు చేసుకోవాలని రాత్రి సమయంలో బయట తిరగవద్దని సూచించారు. అలాగే పులికి ప్రజలు




ఎవరైనా ఉద్దేశ్య పూర్వకంగా గాయపరచడం, చంపడం వంటివి చేస్తే వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం శిక్షార్హులని ఆయన స్పష్టం చేశారు. కాగా వివిధ సామాజిక మాధ్యమాలలో పులి గురించి వస్తున్న అవాస్తవాలను నమ్మరాదని ఆయన కోరారు.

# కళాశాలకు భూషణం... పద్మ విభూషణ్ చిరు - డాక్టర్ చినిమిల్లి









నరసాపురం వై.యన్.కళాశాల, ప్రభాతవార్త : మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ అవార్డు రావడంతో వై ఎన్ కళాశాల పులకరించిపోయింది. కళాశాల పూర్వ విద్యార్థి ఈ వేదికనుండే చిరు నటుడుగా ప్రస్థానం ప్రారంభించి మన ఊరి పాండవుల తో కలిసి ఒక్కొక్క అడుగు ముందుకు వెళుతూ చిరంజీవిగా మెగాస్టార్గా డాక్టరేట్ గా పద్మశ్రీగా పద్మభూషణగా దేశంలోనే అత్యున్నత పదవుల లో రెండోదైన పద్మ విభూషణ్ అవార్డుకు ఎంపిక కావడం నరసాపురం మొగల్తూరు ప్రాంత ప్రజలలోను వై ఎన్ కళాశాల ప్రాంగణంలోనూ చిరంజీవి గురించి గత రెండు రోజులుగా చర్చ. ఈ ప్రాంత విద్యార్థిగా ఇక్కడ నుండే వెళ్లి ఎవరెస్ట్ అంతటి శిఖరానికి ఎదిగిన మెగాస్టార్కు అభినందన వెల్లువ. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు అభినందన లేఖ పంపారు. ఆయన మాటల్లోనే పూర్తి పాఠం. పద్మవిభూషణ్ చిరంజీవి కి అభినందనలు తెలిపిన వై. యన్.కళాశాల డా. చినమిల్లి స్థానిక శ్రీ వై. యన్. కళాశాల పూర్వ విద్యార్థి, కొణిదల శివ శంకర వరప్రసాద్ తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రవేశించి ప్రతిభతో, కృషితో ఉత్తమ నటుడుగా, మెగాస్టార్ గా సాధించిన ఎన్నో విజయాల స్ఫూర్తితో అత్యున్నత శిఖరాలు అధిరోహించమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా గతంలో పద్మభూషణ్ పురస్కారాన్ని పొంది శ్రీ వై యన్ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేసి, భారత రెండవ అత్యున్నత పౌరపురస్కారం పద్మవిభూషణ్ అందుకోబోతున్న మెగాస్టార్ డా. చిరంజీవి గారికి శ్రీ వై. యన్.కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు మరియు పాలకవర్గ సభ్యులు, ప్రిన్సిపాల్, డీన్, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ స్టాఫ్ శుభాకాంక్షలు తెలియజేసారు. మెగాస్టార్ డా. చిరంజీవి శ్రీ వై యన్ కళాశాల పూర్వ విద్యార్థిగా ఉన్న రోజులలోనే రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొన్నారు, కళాశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో అనేక ప్రదర్శనలలో తననటనతో ఆకట్టుకోవడమే కాకుండా ఉత్తమ నటుడిగా కళాశాలలో గుర్తింపు పొందారు. సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా. చినమిల్లి మాట్లాడుతూ "మెగాస్టార్ డా. చిరంజీవి తను ఎం.పి గా ఉండగా ఎం.పి లాడ్స్ నుంచి కళాశాలకు 50 లక్షలు ఇచ్చారని, దానికి ఆయన పేరుపై ఒక బిల్డింగ్ కట్టామని తెలియచేసారు. గత సంవత్సరం హైదరాబాద్ లో జరిగిన కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో శ్రీ వై యన్ కళాశాల అభివృద్ధి కి తన సొంత నిధులతో మరింత విరాళం ఇస్తానన్నారని తెలుపుతూ, కళాశాలకే కాకుండా పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎన్నో విధాలుగా సహాయం అందించారని, అదేవిధంగా పేరుపాలెం గ్రామాన్ని దత్తత తీసుకొని 6 కోట్లు తో అభివృద్ధి చేసారు. కోవిడ్ సమయంలో వివిధ ప్రాంతాలకు ఆక్సీజన్ సిలేండర్స్ అందచేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడారని, ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ మెగాస్టార్ డా. చిరంజీవి చేస్తున్న సేవాభావాన్ని కొనియాడడమే కాకుండా, పద్మ విభూషణ్ రావడం ఆయన స్వయంకృషి కి దక్కిన గౌరవమని, అటువంటి గొప్ప వ్యక్తి మా కళాశాల పూర్వ విద్యార్థి కావడం మాకెంతో గర్వకారణంగా ఉందని అన్నారు. వినయ భుషణుడికి, విజయ భుషణుడికి జాతీయ జాతీయస్థాయి లో పద్మవిభుషణ్ గౌరవం దక్కడం అత్యంత ఆనందకరం అని, విద్యార్థిని విద్యార్థులకు ఇతనొక మార్గదర్శి, స్ఫూర్తి దాత డా. చిరంజీవి అని డా. చినమిల్లి అన్నారు.

# ప్రతి ఆడబిడ్డకు ఆసరా.... జగనన్న



నరసాపురం రూరల్ ప్రభాతవార్త :మహిళల సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మండలంలో గొంది,చిట్టవరం,కొత్తనవరసపురం,పాత నవరసాపురం, సరిపల్లి, లిఖితపూడి,కొప్పర్రు, మల్లవరం, మల్లవరం లంక, కె బేతపూడి, సీతారాంపురం నార్త్, సీతారాంపురం సౌత్, గ్రామాలకు చెందిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత డ్వాక్రా సంఘాల మహిళలకు శనివారం సీతారాంపురం సౌత్ గ్రామంలో హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమం కు రాష్ట్రప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 10, గ్రామాలకు చెందిన 404 డ్వాక్రా గ్రూపులు 4040 మంది అక్క చెల్లెమ్మలకు రూ: 6.97, కోట్లు విలువ గల నమూనా చెక్కును ఆయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించడంలో మహిళలను ముందు వరసలో నిలబెట్టారని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో పేదలు బలహీన వర్గాల మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అనుకున్న సమయానికి ఐదు సంవత్సరాల కాలంలో 99 శాతం పైగా అమలు చేసే మనీ ఆయన అన్నారు. ప్రతి వ్యక్తికి ప్రతి మహిళకు ఐదు సంవత్సరాల కాలంలో వ్యక్తిగతంగా రూ:2.50 లక్షలు ప్రత్యక్షంగా ప్రభుత్వం లబ్ధి చేకూర్చడం జరిగిందని ఆయన అన్నారు. మరింతగా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మరిన్ని కార్యక్రమాలు చేయడానికి మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు.. పేదరికం అనే రాక్షిసిని జయించడానికి ఆసరా, చేయూత, అమ్మఒడి, కాపు నేస్తం, రైతు భరోసా, వంటి పథకాలను ప్రవేశపెట్టి మహిళ యొక్క స్థితిగతులను మార్చడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలో 15 77 డ్వాక్రా మహిళల గ్రూపులకు 15,770 మహిళ సభ్యులకు ఒక్క నాలుగో విడత లో రూ:15 కోట్ల 78 లక్షల 68,వేలు వారి బ్యాంకు ఖాతాల్లోజమ చేయడం జరిగిందన్నారు .గడచిన ఐదు సంవత్సరాలలో మొత్తం నాలుగు విడతలు కలిపి రూ:63 కోట్ల 18 లక్షల 74,వేలు డ్వాక్రా సంఘాల మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈరోజు సీతారాంపురం సౌత్ గ్రామంలో 10 గ్రామాలకు జరిగిన కార్యక్రమంలో 404 డ్వాక్రా సంఘాల గ్రూపులకు 4040 మహిళా సభ్యులకు రూ :6 కోట్ల 97 లక్షలు రూపాయలు జమ చేయగా మొత్తం నాలుగు విడుదల కలిపి 27 కోట్ల 88 లక్షల57 వేలు రూపాయలు డ్వాక్రా అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని చూసి బ్యాంకులు నమ్మకం కలిగింది అన్నారు.రూ:20 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండా రుణాలు ఇస్తున్నారని ఆయన అన్నారు. విద్య వైద్యానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం నిధులను ఖర్చు పెడుతుందని ఆయన అన్నారు. మంచి చదువులు చదువుకోవాలని టాబ్లు అందించి మధ్యాహ్న భోజనం అమలుపరుస్తూ పిల్లల భవిష్యత్తును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు. నాడు నేడులో కోట్లాది రూపాయలతో స్కూలు రూపు రేఖలు మార్చి అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఒకటో తేదీన పొద్దు పొడవక ముందే ప్రతి ఇంటికి వెళ్లి అవ్వ తాతలకు పించనులు, ఇవ్వటం జరుగు తుంది అని అన్నారు. రేషన్ షాపులు వద్ద పడుగాపుల పడి ఉండకుండా నేరుగా రేషన్ బియ్యం వారి వద్దకు వెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలకి ఈ ప్రభుత్వానికి పాలనలో మార్పును గమనించాలని అన్నారు. ఏ ఆపద వచ్చిన ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, జడ్పీ చైర్మన్ బొక్కా రాధాకృష్ణ ఎంపీపీ మైలా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామాలు సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వర్లు, పులపర్తి భ్రమరాంబ, ఎంపీటీసీ ఇంజేటి మేరీ, లేస్ పార్క్ సొసైటీ అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు పులపర్తి ప్రతాప్, జే వి ఆర్, అద్దంకి బ్రహ్మజీ, దొంగ మోహన్ రావు, కదలి అలివేలు మంగతాయారు, ఎండి ఓ ఏం వి రమణ,ఏ పి యమ్ పద్మ, సమైక్య ప్రెసిడెంట్లు వివో లు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ గా రెండేళ్లు పూర్తిచేసుకున్న ప్రసన్న వెంకటేష్ ను సత్కరించిన జిల్లా అధికారులు

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి రెండేళు పూర్తిచేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు పలువురు న్యాయ, పోలీస్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ గా రెండు సంవత్సరాలు పూర్తిచేసుకొని మూడవ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా జిల్లా అధికారుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ పురుషోత్తమకుమార్, ఐజి జివిజి.అశోక్ కుమార్, పూలమాల శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేసారు. ఒక జిల్లాని ప్రగతి పథంలో తీసుకువెళ్లడం సామన్యమైన విషయంకాదని జిల్లా కలెక్టర్ గా అన్ని విభాగాల్లోను అధికారులను సమన్వయపరిచి మార్గదర్శకత్వాన్ని అందిస్తూ తగిన సలహాలు, సూచనలతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి వె.ప్రసన్న వెంకటేష్ కృషిచేస్తున్నారని పలువురు పేర్కొన్నారు. అదే విధంగా గోదావరి వరద ముంచెత్తిన ప్రకృతి మిఛాంగ్ తుఫాన్ రూపంలో విశ్వరూపం ధరించినా మొక్కవోని ధైర్యంతో సహాయ పునరావాస చర్యలను నిర్వహించి గౌరవ ముఖ్యమంత్రి ప్రశంసలను కూడా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చూరగొన్నారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతంతో వృత్తే దైవంగా భావిస్తున్న జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రానున్న రోజుల్లో కూడా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ పురుషోత్తమ కుమార్ మాట్లాడుతూ ఆయా రంగాల్లో జిల్లాను ముందు వరుసలో ఉంచేందుకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కృషి అభినందనీయమని ఇదే స్ఫూర్తితో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవలో అంకిత భావంతో ప్రగతి దిశగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ నిరంతర కృషి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మొదటి అధనపు జిల్లా జడ్జి జి. రామ్ గోపాల్ తో పాటు పలువురు న్యాయమూర్తులు, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఎ పివో యం సూర్యతేజ, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, అసిస్టెంట్



ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డిఎఫ్ఓ రవీంధ్రదామ, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్ సూర్యచంద్రరావు, డిఆర్ఓ యం.వెంకటేశ్వర్లు, ఆర్డిఓలు ఎన్ఎస్ కె ఖాజావలి, ఎ.అద్దయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జివివి సత్యనారాయణ, కె.బాబ్జి, బానుశ్రీ, హౌసింగ్ పిడి కె.రవికుమార్, డిఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజు,తహశీల్దార్ బి. సోమశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు నియోజకవర్గంలో వైయస్సార్ ఆసరా నిధులు రూ. 46.40 కోట్లు విడుదల

నిడదవోలు జనవరి 27 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గానికి వైయస్సార్ ఆసరా పథకం కింద రూ 46.40 కోట్ల రూపాయలు నిధులు విడుదలైనట్లు ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు తెలిపారు.వై.యస్.ఆర్ ఆసరా పథకం " వారోత్సవాలు భాగంగా నిడదవోలు పట్టణం గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజీ నందు నిడదవోలు పట్టణంలోని 28 వార్డుల లబ్ధిదారులకు వైయస్సార్ ఆసరా 4వ విడత నగదు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. నిడదవోలు పట్టణానికి 4,39,00,000 కోట్లు చెక్కును పట్టణ డ్వాక్రా సంఘాల అక్కచెల్లెమ్మలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న డ్వాక్రా సంఘాల అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీ మేరకు తాను అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారని అన్నారు. రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో అక్కాచెల్లెమ్మలందరు జగనన్నకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు కుమారుడు వరుణ్ సాయి మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, ఎస్సీ ఎస్టీ సెల్ మోనాటరింగ్ కమిటీ సభ్యురాలు,మునిసిపల్



కమిషనర్, పట్టణ మెప్మా సమాఖ్య సెక్రటరీ, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# నేడు మందలపర్రు లో వెంకటేశ్వరస్వామి వైభవో త్సములు

నిడమర్రు ప్రభాతవార్త :నిడమర్రు మండలం మందల పర్రు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు గాదిరాజు సుబ్బరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి స్వామివారి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకొచ్చిన స్వామివారి ప్రతిరూపం విగ్రహాలు కు పూజలు నిర్వహించబడును. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడును ఉదయం ఏడు గంటలకు సుప్రభాత సేవ ఏడున్నర గంటలకు తోమాల కొలువు సహస్రనామార్చిన గంటలకు తిరుమం జనసేవ ఉత్తవర్ల సమర్పణ 12:30 గంటలకు బ్రహ్మశ్రీ ఆకిర్ల విభీషణ శర్మ చే ఉపన్యా సం మధ్యాహ్నం 1:00 నుండి రెండు గంటల వరకు భోజన విరామ సమయం మధ్యాహ్నం రెండు గంటల నుండి బ్రహ్మశ్రీ పగడాల ఆనంద తీర్థ చార్యులు చే ఉపన్యాసం నాలుగు గంటల నుండి సాంస్కృతి కార్యక్రమాలు సాయంత్రం 6 గంటలకు శ్రీవారికి కల్యాణ మహోత్సవం నిర్వహించబడును కావున భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని టిటిడి బోర్డు సభ్యులు గాదిరాజు సుబ్బరాజు కోరారు. స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించేందుకు భారీ ఎత్తున షెడ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా మంచినీటి సౌకర్యం వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులతోపాటు శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజుతోపాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు నాయకులు పాల్గొంటారని తెలిపారు

# కాటన్ దొర విగ్రహ దాత కు సన్మానం



నిడమర్రు ప్రభాకర్ వార్త : నిడమర్రు మండలం నిడమర్రు గ్రామంలో రిపబ్లిక్ డే సందర్భముగా కాటన్ దొర విగ్రహ దాత కు సన్మానం గ్రామ మాజీ సర్పంచ్ ఇంటి ఉదయ భాస్కరరావు ( చంటి ) 4లక్షల రూపాయలతో నిడమర్రు నుండి అటు కొల్లేరు ఇటు అడవికో లను వెళ్లే మూడు ప్రధాన రహదారుల మధ్యన కాలువ గట్టున స్నానాల రేవును మాలలు వేసుకునే భక్తులకు మహిళలకు మార్చుకునే రూము తో కాటన్ దొర (గుర్రంపై ) విగ్రహాన్ని నిర్మించి. చుట్టూ ఫినిషింగ్ వర్క్ చేయించి మొక్కలు నాటిన రైతు బిడ్డ కూరాకుల అవల్దర్ ( బాబులు)కి రిపబ్లిక్ దే సందర్భంగా చాలువా పూలమాలతో సన్మానిచి న నిడమర్రు మాజీ సర్పంచ్ బిజెపి మండల కన్వీనర్ ఇంటి ఉదయభాస్కరరావు ( చంటి)బిజెపి కిసాన్ మోక్ష అధ్యక్షులు సాన సత్యనారాయణ అతిధిగా పాల్గొన్న రు ఆయన మాట్లాడుతూ రైతు బిడ్డ కాటన్ దొర విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో నిడమర్రు మండల అధ్యక్షులు అచ్యుత భాస్కరరావు గణపవరంమండల అధ్యక్షులు కొయ్య వెంకట సుబ్బారావు. పసుపులేటి సుబ్బారావు. దేవి రెడ్డి సుబ్బారావు. జాలెం ప్రభు. హై స్కూల్ ఉపాధ్యాయులు. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ల కుటుంబాలకు ఫామిలీ కౌన్సిలింగ్



అత్తిలి – జనవరి 27( ప్రభాత వార్త ):తణుకు డిపో లో రోడ్ భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ కానుకొలను వకులాదేవి డ్రైవర్స్ కుటుంబాలకు ఫ్యామిలీ కౌన్సలింగ్ ఇచ్చారు. . పసుపు, కుంకుమ, గాజులు, బ్లౌస్ పీస్ కిట్స్ ను వచ్చిన మహిళల కు అందించారు.డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా ఆర్టీసీ జోనల్ చైర్మన్ , బోర్డు డైరెక్టర్ పిన్నెంటి మహేష్ పాల్గొని గారేజ్ ఆవరణలో మొక్కను నాటి సిబ్బంది ని డిపో సమస్య లు అడిగి తెలుసుకున్నారు . డిపో నుండి అత్యుత్తమ సేవలందిస్తున్న గారేజ్ ఇంచార్జి గూడూరి శ్రీనివాసరావు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్ లను సత్కరించారు. డిసెంబర్ నెలలో ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్ లు ఖండవల్లి స్వప్న, ఎలిపే సునీత, పడాల వెంకటేశ్వర్లు లకు ప్రశంసా పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పశ్చిమ గోదావరి జిల్లా మాజీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గెల్లు ప్రసాద్,తణుకు డిపో యూనియన్ నాయకులు సిర్రా శాంసన్,బయ్యే సుబ్బారావు, తగరంపూడి శ్రీనివాసు, నూతలపాటి శ్రీనివాసు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తన్నీరు పున్నయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్ వెన్నా రమణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ కొత్తలంక శేఖర్, సూపరిండెంట్ షేక్ చిన్న పెంటు సాహెబ్, సూపరవైజర్ లు,గారేజ్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# రుస్తుంభాదా సీతారాంపురం గ్రామాలలో రికార్డ్ స్థాయిలో అభివృద్ధి

## ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ముదునూరి





నరసాపురం రూరల్ ప్రభాతవార్త :మౌలిక వసతుల కు అధిక ప్రాధాన్యత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు శనివారం మండలంలోని రుస్తుం బాధ సీతారాంపురం గ్రామాలలో రూ:4 కోట్ల 31 లక్షలు విలువగల వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. తొలుత రుస్తుం బాధ బల్లకట్టు వంతెన వద్ద నుండి రుస్తుం బాధ మంగళ గుంట పాలెం కొప్పరు ప్రధాన రహదారి వరకు రూ:2.70 కోట్లతో నిర్మించిన బిటి రహదారి, రుస్తుం బాధ అంకాలమ్మ గుడి వద్ద రూ:22 లక్షలతో నిర్మించిన పలు సిమ్మెంటు రహదారులు, ప్రారంభోత్సవములు, రుస్తుంభాద గ్రామ సచివాలయం వద్ద రూ:76.3 లక్షలతో నిర్మించే ఓ హెచ్ ఆర్, పైపులైను, సీతారాంపురం సౌత్ గ్రామంలో రూ:65.6 లక్షలతో నిర్మించే మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతంగా చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నరసాపురం నియోజకవర్గమునకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసుకుని రోడ్లు భవనములు నిర్మాణము చేయుట జరుగుతుందని ఆయన అన్నారు. రూ:2.80 కోట్లు ఖర్చుతో సిపిడబ్ల్యూ స్కీం ఓ హెచ్ ఆర్ నిర్మాణమునకు నిధులు ఖర్చు చేయడం జరిగిందని కోటి 35 లక్షలు తో అన్ని ఆవాసములకు పైపులైన్లు వేయటం జరిగిందని అన్నారు. వచ్చే వేసవి నాటికి మారుమూల ప్రాంతాలకు కూడా స్వచ్ఛమైన త్రాగునీరు అందే విధముగా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను గుత్తేదారులను ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. త్రాగునీటికి ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పీ టి సి బొక్క రాధాకృష్ణ, ఎంపీపీ మై లా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామ సర్పంచ్ బందెల భారతి, కడలి అలివేలు మంగతాయారు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయాలి :జె.సి. రాంసుందరరెడ్డి



భీమవరం జనవరి 27 ప్రభాతవార్త : జనవరి 31 వ తేదీ నుండి జరిగే జిల్లా స్థాయి "ఆడుదాం ఆంధ్ర" పోటీలను ఇదే స్ఫూర్తితో విజయవంతం చెయ్యాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరు నందు జనవరి 31 వ తేదీ నుండి పిబ్రవరి 05 వ తేదీ వరకు జరిగే జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలపై ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, డిఎల్డివో ఏవి అప్పారావు, తహశీల్దారు వై రవికుమార్, పురపాలక సంఘ కమీషనరు యం శ్యామల, యంపిడివో కె వెంకట లక్ష్మి, డియస్డివో యం రాజేష్, పిడి పిఇటి అసోసియేషన్ సెక్రటరీ యం డి కుదుష్, యస్ జియఫ్ సెక్రెటరీ పియస్ యన్ మల్లేశ్వరరావు, చీఫ్ కోచ్ డా.యం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

పెనుమంట్ర, జనవరి–27, ప్రభాతవార్త: :ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆదివారం ఉదయం పది గంటల నుండి ఆంధ్ర శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేను రాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ తో కలిసి నియోజకవర్గంలో పెనుమంట్ర మండలంలో ఓడూరు, ఆలమూరు, వెలగలేరు, మార్టేరు, గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం పది గంటలకు ఓడూరు గ్రామం నందు రైతు భరోసా కేంద్రం, సచివాలయము, వెల్నెస్ సెంటర్ ను ప్రారంభిస్తారు. ఆలమూరు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించబడిన నీటి కాలువలకు, ఎస్సీ కమ్యూనిటీ హాల్, నాడు– నేడు కార్యక్రమంలో భాగంగా కోమటి చెరువు నందు పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. వెలగలేరు గ్రామం నందు సచివాలయం రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మార్టేరు నుండి పాలకొల్లు రూ. 25.00 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులు లకు శంకుస్థాపన కార్యక్రమం జరుగునని ఎంపీపీ కర్రి వాసు రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హాజరు కావలని కోరారు.

# పారిజాతగిరి శాశ్వత అన్నదానానికి భక్తుడు మొదటి జీతం విరాళం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో భక్తులు తెల్లవారు జామున 5 గంటలకు ప్రభాత సేవ, ఆరాధన, బాల భోగం నివేదనతో తోమాలసేవ తీర్థప్రసాద గోష్ఠి అనంతరం భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో అష్టోత్తర పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగారెడ్డిగూడెంకు చెందిన భక్తులు గుడిపూడి సత్యనారాయణ, వెంకటనాగమణి కుమారుడు హర్షిద్ రాహుల్‌కు శ్రీ స్వామివారి అనుగ్రహంతో ఉద్యోగం రావడంతో మొక్కుబడిగా మొదటి జీతం రూ. 1,00,232లు విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబుకు అందజేశారు. ఈవో రాంబాబు మాట్లాడుతూ శ్రీస్వామివారి శాశ్వత అన్నదానానికి విరాళం ఇచ్చే భక్తులకు ఈ దేవాలయంలో (8జీ) ఆదాయపు పన్ను మినహాయింపు కలదని తెలిపారు. దాతలను ఆలయ అర్చకులు నల్లూరు రవికుమారాచార్యులు వేద పండితులు ఆశీస్సులు అందజేసి, స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలతో సన్మానించారు. అన్నదాతలుగా మోతుకూరి మారుతీ వెంకటసత్య ఆంజనేయ గుప్తా, పద్మావతి, గవర వీరరాఘవులు, వెంకటపద్మావతిలు జరిపించారని ఈవో రాంబాబు తెలిపారు.

# టౌన్ కానిస్టేబుల్ కు ప్రశంసా పత్రం

అత్తిలి – జనవరి 26( ప్రభాత వార్త ):విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రిపబ్లిక్ డే సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి , ఎస్పీ రవి ప్రకాష్ చేతుల మీదుగా తణుకు టౌన్ కానిస్టేబుల్ గుబ్బల శ్రీనివాస్ ప్రసంసాపత్రం అందు కున్నారు. .టౌన్ సిఐ నాగరాజు కానిస్టేబుల్ శ్రీనివాస్ ని అభినందించారు.

# బల్లిపాడు లో ఉచిత హెూమియో వైద్యశిబిరం

అత్తిలి – జనవరి 27( ప్రభాత వార్త ):శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బల్లిపాడు గ్రామంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఆకివీడు కి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ దండు పద్మావతి సహకారంతో ఉచిత హెూమియో వైద్య సేవలు అందించారు. బల్లిపాడు ఆశ్రమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు మండ పాకలో వైద్యశిబిరం

అత్తిలి – జనవరి 27( ప్రభాత వార్త):తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మండపాక పంచాయతీ ఆఫీస్ వద్ద ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో ప్రముఖ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ సత్తి రవికాంత్ చేత చెవి ముక్కు గొంతు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితముగా ఎండోస్కోపి చేసి మందులు ఇస్తారు .. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉత్తమ బిఎల్ ఓ గా ఫైజాబేగం




అత్తిలి – జనవరి 27( ప్రభాత వార్త ):రాష్ట్రస్థాయిలోఉత్తమ బి ఎల్ ఓ గా ప్రతిభ కనబరిచిన తణుకు 25 వ వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి ఫైమా బేగం కు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ది. ఈ సందర్భంగా తణుకు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. అప్పారావు సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం చే శారు.

# టౌన్ కానిస్టేబుల్ కు ప్రశంసా పత్రం



అత్తిలి – జనవరి 26( ప్రభాత వార్త ):విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రిపబ్లిక్ డే సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి , ఎస్పీ రవి ప్రకాష్ చేతుల మీదుగా తణుకు టౌన్ కానిస్టేబుల్ గుబ్బల శ్రీనివాస్ ప్రసంసాపత్రం అందు కున్నారు. .టౌన్ సిఐ నాగరాజు కానిస్టేబుల్ శ్రీనివాస్ ని అభినందించారు.

# ప్రజా దీవెన పాదయాత్ర పై సమావేశం .

అత్తిలి – జనవరి 27( ప్రభాత వార్త ):తణుకు మండలం మండపాక గ్రామంలో సోమవారం నాడు జరగబోయే రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు ప్రజాదీవేన పాదయాత్రకు కార్యాచరణగా తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు , కార్యకర్తల సమావేశం జరిగింది. పాదయాత్ర ను విజయవంతం చేయాలని నిర్ణయించారు.

# అభినందన వేడుకలు



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం బావా యిపాలెం గ్రామములో స్వయం కృషికి మరో పేరు అయినశ్రీ మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ పురస్కారానికిఎంపిక కావటంతోనిడమర్రు మండలం బావయిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో అభినందన వేడుకలు నిర్వహించారు ఈ సంబరాల్లో భాగంగా చిరంజీవి అభిమానులుజనసేన శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేశారుఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్వయం కృషితో పైకొచ్చిన వ్యక్తి అని బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయటంతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. కష్టపడి పైకోచ్చే ప్రతి వారికీ చిరంజీవి దిక్సూచి అని పేర్కొన్నారు.అయన పడ్డ కష్టానికి ఫలితమే ఈ పురస్కారం అని కొనియాడారుఅయన నడత వ్యక్తిత్వంమానవత్వం,శ్రమసేవా దృక్పధంకృషి తరాతరాలకి ఆదర్శం అని తెలిపారుఈ కార్యక్రమంలో నిడమర్రు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నిమ్మల దొరబాబు,జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు బొబ్బిలి నాగ సాయి వినాయక.ముత్యాల కాశీ, తోట శ్రీను అలుమోలు అరుణ్,అలుమోలు రామ్ చరణ్ జవ్వాది బాలాజీ వాకమూడి ఇంద్ర కుమార్ గౌతు వెంకన్న,గోలి సాయి పుండారికాక్షుడు తానేటి జోగేశ్వరావుమీసాల హరి బాబుఇల్లిందల సురేష్, వెజ్జు బాబు నాయుడులంక రాంబాబుముదునూరి ప్రసాద్ మరియు మెగా అభిమానులు జనసేన నాయకులు,గ్రామ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## జంతువులను ప్రేమిద్దాం .. మానవత్వం చాటుకుందాం




భీమవరం జనవరి 27 ప్రభాతవార్త : విద్యార్థి దశ నుంచి జంతువులను ప్రేమించి ఆదరించడం అలవర్చుకోవాలని, జంతువులు కూడా శారీరక ప్రక్రియలో మనుషులతో సమానమని జిల్లా పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాఫర్ హుస్సేన్ అన్నారు. పిఎస్ఎం బాలికొన్నత పాఠశాలలో జంతువులను ప్రేమిద్దాం .. మానవత్వం చాటుకుందామంటూ ర్యాలీ నిర్వహించారు. జంతువులను ప్రేమిద్దాం .. మానవత్వం చాటుకావాలని అన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎ సత్యనారయణ జంతువుల పరిరక్షణ పై వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జంతు పరిరక్షణపై 4 పాఠశాలలో విద్యార్థులకు పోటీలను నిర్వహించామని, 30న బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ సుధరాణి, వారణాసి రాధాకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి కొవ్వలి సేవలు





నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణం రాయపేటలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు మిత్రుడు బండారు విశ్వ మోహన్ కుమార్ సతీమణి భాగ్య లక్ష్మి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు యతి రాజ రామ్మోహన్ నాయుడు గారికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు అనంతరం ప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించ బడిన అన్న ప్రసాద షేడ్ లో భక్తుల సౌకర్యార్థం రామ్మోహన్ నాయుడు గారి స్ఫూర్తి తో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వ మోహన్ కుమార్ ధన సహాయంతో సీలింగ్ ఫ్యాన్లు యతి రాజ రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా కమిటీ వారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొప్పినీడి చిన గంగయ్య దామిసెట్టి మురళీ కృష్ణ నిమ్మకాయల గోపాల రావు సంకు భాస్కర్ నాయుడు మల్లాది మూర్తి కోటిపల్లి కన్నబాబు నందా రామ కృష్ణ నిమ్మకాయల బాబ్జీ బోగిరెడ్డి ముత్యం కుంచే ఈశ్వర రావు చినిమిల్లి నాగు తదితరులు పాల్గొన్నారు.

# తణుకు లో శ్రీకృష్ణ దేవరాయలు జయంతి .




అత్తిలి– జనవరి 27( ప్రభాత వార్త):సాహితీ సమరాంగణ సార్వభౌమ, విజయనగర సామ్రాజ్యాధినేత, ఆంధ్రభోజుడు శ్రీ కృష్ణదేవరాయల కాలంలో రాయలసీమలో ప్రజలు వీధుల్లో రత్నాలను రాశులుగా పోసి అమ్మినారు. అంతటి ఘన కీర్తి చరిత్ర కలిగిన చక్రవర్తి, దేశ భాషలందు తెలుగు లెస్స అని నినదించిన మహారాజు, దక్షిణ భారతదేశం మొత్తాన్ని ఏక ఛత్రాధిపత్యంగా పరిపాలన చేసిన హంపి విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల వారు క్రీస్తు శకం 1471 వ సంవత్సరం జనవరి 27వ తేదీన జన్మించారు అని మన చరిత్ర చెబుతోంది. శ్రీ కృష్ణ దేవ రాయల వారి జన్మదినోత్సవం సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ జనవరి 27న శ్రీ కృష్ణ దేవరాయల 553 వ జయంతి సందర్భంగా తణుకు నగరంలోని స్థానిక వంగవీటి మోహన రంగా రోడ్డు, హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద వున్న పార్కులో ఉన్న శ్రీకృష్ణ దేవరాయల విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా యువసేన అధ్యక్షులు బడేటి సాయిరామ్ ,కాపు సంక్షేమ సేన తణుకు నియోజక వర్గ అధ్యక్షులు బెజవాడ సూరి ,తణుకు టౌన్ అధ్యక్షులు ఆకుల సతీష్ , కాపు సంక్షేమ సేన జిల్లా సెక్రెటరీ పసుపులేటి గణేష్ , బడేటి కృష్ణ ,చిక్కాల మోహన్ ,గూన వెంకటేశ్వరరావు , ఆకుల ప్రసాద్ , బారం రాము ,పోతుల సోమేష్ ,కొప్పిసెట్టి మురళి పాల్గొన్నారు.

# భక్తుల తో పోటెత్తిన వెంకన్న ఆలయాలు .



అత్తిలి – జనవరి27( ప్రభాత వార్త ) అత్తిలి మండలం ఈడూరులో గల వరాల వేంకటేశ్వరస్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు . స్వామి వారికీ సుప్రభాత స. తోమాల సేవ తో పాటు ప్రత్యేక అర్చనలు ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 2500 మంది భక్తులకు అన్నదానం చేసారు. అత్తిలి బాలాజీ వేంకటేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో తోమాల సేవ , నవనీత హారతి కార్యక్రమాలు నిర్వహించారు.

# టీడీపీ లోకి చేరిన బ్రాహ్మణులు



అత్తిలి – జనవరి 27( ప్రభాత వార్త):తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ సమక్షంలో పురోహితులు టిడిపి పార్టీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి బ్రాహ్మణులకి, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఎన్నో పథకాలు పెడతాం అని ఆశ చూపి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే బ్రాహ్మణులకు గౌరవం దక్కుతుందని భావించి ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరడానికి ముందుకు రావటం చాలా సంతోషం అని అన్నారు. ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరిన పురోహితులు అందరికీ స్వాగతం పలుకుతూ తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా స్వాగతిస్తు తెలుగుదేశం ,జనసేన అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్ ,తణుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# కొవ్వలిని సత్కరించిన ఎలక్ట్రిషన్ స






నరసాపురం ప్రభాతవార్త :ఎలక్ట్రిషియన్స్ డే సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఉంగరాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ను ఆవిష్కరించి వారి సమస్యలు తెలుసుకుని అండగా ఉంటానని మాట ఇచ్చిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ లికొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు. నాయుడుని దుస్సాలువాల తో పుష్పగుచ్చాలతో సత్కరించిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు రావి రమేష్ బాబు, అధ్యక్షులు కడిలి దొరబాబు,ఉపాధ్యక్షులు మోటూరి సుధాకర్,కార్యదర్శి కర్రి ప్రభాకర్,ట్రెజరర్ సింగంశెట్టి బాబ్జి,జాయింట్ ట్రెజరర్ వేంద్ర నాగరాజు,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు కొవ్వలి ఫాలోవర్స్ పాల్గొన్నారు

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ధర్మరాజు



నిడమర్రు ప్రభాకర్ వార్త : నిడమర్రు మండలం( ఉం గుటూరు) రావులపర్రు గ్రామానికి చెందిన కాలవ భోగేష్. వెంకాయమ్మ కుమార్తె నాగలక్ష్మి రజస్వల కార్య క్రమంలోపాల్గొన్న జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గం ఇన్చార్జి పచ్చమట్ల ధర్మరాజు జనసే న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం నాచుగుంట గ్రామములో ఏర్పాటు చేసిన బైబిల్ మిషన్ మహాసభలకు హాజరె ప్రార్థనలో పాల్గొ ని పాస్టర్ తో అశ్రువాసన్నలు తీసుకున్నారు ఆయనతోపాటుగా జనసేన నాయకులు తోట పవన్ ఇల్లందుల సురేష్. వంగా రఘు కందులపాటి సత్యనారాయణ విజ్జు బాబు నాయుడు జనసేన నాయకులు హాజరయ్యారు

## ఆనందంలో మెగా అభిమానులు కేకులు కట్ చేస్తూ... పండుగగా...

భీమవరం జనవరి 27 ప్రభాతవార్త :మెగాస్టార్ చిరంజీవి కి భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ అవార్డు రావడం పట్ల భీమవరం చిరంజీవి అభిమానులు హర్షం వ్యక్తం చేసారు. స్థానిక రెస్ట్ హౌస్ రోడ్డు లో ఉండపల్లి కాంప్లెక్స్ లో రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు భీమవరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మొగల్ల వెంకట రమణ ముఖ్య అతిధులు గా విచ్చేసి భీమవరం మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు చల్లా రాము మరియు అభిమానులు మధ్య కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ చిరంజీవి గారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం పట్ల కేంద్రం ప్రభుత్వం పద్మ విభూషణ్ ప్రకటించిన పట్ల అభినందనియమని అన్నారు అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు . ఈ



కార్యక్రమం లో అభిమానులు చింతా లక్ష్మణ్ కొపర్తి కోటి కొమ్మన శ్రీను తోట శేషు ములగాల సంజయ్ అగిశెట్టి సిడ్నీ యాతం స్వామి ఎర్రంశెట్టి శ్రీను గంధం భరత్ కోటికలపూడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలరాముని విగ్రహ ప్రతిష్టకు వెళ్లి వచ్చిన వారికి స్వాగతాలు, సత్కారాలు

భీమవరం జనవరి 27 ప్రభాతవార్త : అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్టకు నెలరోజుల కిందట ఆహ్వానం అందుకుని భీమవరం పట్టణంలో అక్షింతలు ఆహ్వానాలు రామాలయ చిత్రపటాలు అందరికీ అందించి 20న అయోధ్యకు వెళ్లి 3 రోజులు బలరాముని ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చిన వబిలిశెట్టి శ్రీవేంకటేశ్వర్లు, గరికముక్కు సుబ్బయ్యలను శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో అభినందన సత్కారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 3 రోజులపాటు శ్రీరామ నామ స్మరణ తప్ప భోజనం, నిద్ర మరిచిపోయామని, బలరాముని దర్శనంతో పారవశ్యం చెందామని, దేవాలయం దగ్గరే ఉన్నామని అన్నారు. బలరాముని విగ్రహ ప్రతిష్టకు 7500 మందిని ఆహ్వానించారని, వారిలో ఉభయ గోదావరి జిల్లాల నుంచి మాకు ఆహ్వానం అందుకుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని తిలకించామని



అన్నారు. ముందుగా భీమవరం వచ్చిన వీరు ఇరువురిని విశ్వ హిందూ పరిషత్, శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించి సత్కరించారు.

## నేడు ఓడూరులో ప్రారంభోత్సవాలు

పెనుమంట్ర, జనవరి-27, ప్రభాతవార్త: మండలంలో ఓడూరులో రూ.43.60 లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ. 20.80 లక్షల తో వెల్ నెస్ సెంటర్ ను . శాసన మండలి చైర్మన్ కొయ్య మోషన్ రాజు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ పాల్గొని ప్రారంభోత్సవాలు చేస్తారని బుర్రా రవి కుమార్ తెలిపారు. తమ గ్రామంలో అభివృద్దే ధ్యేయంగా సర్పంచ్ బుర్ర రవికుమార్ అభివృద్ధి పనులలో బాగంగా ఇప్పటికే గ్రామంలో కాలనీలలో ఎంపీపీ నిధులతో డ్రైనేజీలు నిర్మించారు. గ్రామ అభివృద్ధికి కారణమైన సర్పంచ్ బుర్ర రవికుమార్ నీ గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

పోడూరు, జనవరి-27, ప్రభాతవార్త: ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, రాష్ట్ర శాసనస మండలి చైర్మన్ కోయ్యే మోషేను రాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీతో కలిసి ఆచంట నియోజకవర్గం పెనుమంట్ర మరియు పోడూరు మండలంలో క్రింది తెలిపిన గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని మండలంలోని తూర్పు పాలెం ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు తెలిపారు. నేడు ఉదయం 10:00 గంటలకు పెనుమంట్ర మండలం ఓడూరు గ్రామం నందు రైతు భరోసా మరియు సచివాలయము, వెల్నెస్ సెంటర్ ను ప్రారంభిస్తారు. 10:30 కు ఆలమూరు గ్రామం నందు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించబడిన నీటి కాలువలకు, ఎస్సీ కమ్యూనిటీ హాల్, నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా కోమటి చెరువు నందు పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. 10:45 గంటలకు వెలగలేరు గ్రామం నందు సచివాలయం మరియు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11:00 గంటలకు రాష్ట్ర రహదారి మార్టేరు నుండి పాలకొల్లు రూ. 25.00 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులు లకు శంకుస్థాపన చేస్తారు.

## నారా భువనేశ్వరి ని కలిసిన శివరామరాజు...

ఉండి. జనవరి 27.ప్రభాత వార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నీ ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకురి వెంకట శివరామరాజు రాజమండ్రిలో మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. భువనేశ్వరి శివ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి శివరామరాజుతో కొద్దిసేపు ముచ్చటించారు. నియోజవర్గంలో పార్టీ కార్యక్రమాలపై, కార్యకర్తల యోగక్షేమాలు గురించి భువనేశ్వరి ఆరా తీశారు. పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉండాలని శివ కు సూచించారు. శివరామరాజు భువనేశ్వరి కి పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తల యోగక్షేమాలు, నియోజవర్గంలో పార్టీ పరిస్థితులను వివరించారు. భువనేశ్వరి ని కలిసిన సందర్భంగా ఉండి నియోజకవర్గ టిడిపి టిక్కెట్ తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనుకు టిక్కెట్టు వస్తే గెలుపు



నల్లేరు మీద నడకలా ఉంటుందని భీమా వ్యక్తం చేశారు. భువనేశ్వరుని కలిసిన వారిలో శివరామరాజు తో పాటు మాజీ ఎమ్మెల్యే శేషారావు ప్రస్తుత ఎమ్మెల్యే బుచ్చియా చౌదరి ఉన్నారు.

## గుడాలను కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

పాలకొల్లు (పోడూరు), జనవరి-27, ప్రభాతవార్త: పాలకొల్లు వైకాపా కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించబడిన పాలకొల్లు టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట రత్నరాజు, యలమంచిలి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద హరి కుమార్ పాలకొల్లు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏనుగుపల్లి చంద్రశేఖర్, పోడూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తండ శ్రీను పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని వచ్చే 2024 ఎన్నికలలో పాలకొల్లులో గుడాల గోపిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించుకొని వైకాపా జెండాను



ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడి సిఐగా ఎం సుధాకర్...

లింగపాలెం ప్రభాతవార్త జనవరి 27....తలపూడి సీఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.సుధాకర్ .గతంలో ఈయన భీమడోలు ఎస్సైగా,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్సై గా పని చేశారు.సీఐ గా విజయవాడ ట్రాఫిక్ లో పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా చింతలపూడి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా గతంలో ఇప్పటివరకు పనిచేసిన మల్లేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సుధాకర్ ను చింతలపూడి ఎస్సై కుటుంబరావు,దర్మజిగుడెం ఎస్సై చె న్నారావు లు మర్యాద పూర్వకంగా కలిశారు.



## నియోజకవర్గ అభివృద్ధి కోసం పోటీ చేస్తున్నా
### చిన్నం రామకోటయ్య



ఆగిరిపల్లి జనవరి 27 ప్రభాతవార్త. : నూజివీడు నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిన్నం రామకోటయ్య శనివారం ఆగిరిపల్లిలో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడుపలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మద్దతు దారులు, అభిమానులు పాల్గొన్నారు.

**చిన్నంకు పలువురు మద్దతు**

మండలం పరిధిలోరాజవరం కు చెందిన తోటకూర కుమార్, గోపాలపురం కు చెందిన తోటకూర సుబ్బారావు, తోటపల్లికి చెందిన వీరంకి శ్రీనివాసరావు ఆయన అనుచరులు మద్దతు పలకగా రామకోటయ్య వారికి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎస్సై చంటిబాబుని సత్కరించిన సిబ్బంది

ఆగిరిపల్లి జనవరి 26 ప్రభాతవార్త. :స్థానిక ఎస్సై ఎన్ చంటిబాబు జిల్లా బదిలీల్లో భాగంగా విజయవాడ కార్పొరేషన్ కు బదిలీ అయ్యారు. శుక్రవారం సిబ్బంది ఆయనను సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. మండలంలో గత మూడు సంవత్సరములుగా ఉత్తమ సేవలు అందించి సిబ్బందితో మమేకమైఅనేక సమస్యలు పరిష్కరించి న చంటిబాబు కు పలువురు అభినందనలు తెలిపారు.



## జనసేన ను మరింత బలోపేతం చేయాలి
### చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి, జనవరి-27, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో మండల కమిటీ, గ్రామ కమిటీ, క్రియాశీలక వాలంటీర్లు, పార్టీ యాక్టివ్ పీపుల్స్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ చిర్రి బాలరాజు శనివారం తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవి కుమార్, పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి, గ్రామస్థాయిలో పార్టీ యొక్క బలోపేతం కోసం చేయవలసినటువంటి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడటం జరిగింది. ప్రతి కార్యకర్త ఇంటిపై జెండా ఎగరవెయ్యడం, ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీలు వేసి నాయకత్వాన్ని బలపరుచుకోవడం, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు, పార్టీ సింబల్ గాజు గ్లాస్ గుర్తు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, బూత్ కమిటీలు నియామకాలు, టీడీపీ, బీజేపీ నాయకుల వద్దకు వెళ్లి మాట్లాడి కలిసి పని చేసే విధంగా కార్యచరణ రూపొందించడం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలలో పార్టీ ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగున్నర సంవత్సరాల్లో చేసిన సేవ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, మేనిఫెస్టో అంశాలతోపాటు పంచాయితీ సమస్యలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, లీగల్ సెల్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు క్రియాశీలక వాలంటీర్స్ పాల్గొన్నారు.

## హయగ్రీవ విద్యా సంస్థలో లింగ వివక్ష పై అవగాహన సదస్సు




చింతలపూడి ప్రభాత వార్త జనవరి 27....హయగ్రీవ విద్య సంస్థలు చింతలపూడి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవల సంస్థ అమరావతి వారి అదేశముల మేరకు హయగ్రీవ విద్య సంస్థల కాలేజి మరియు హైస్కూల్ విద్యార్థి, విద్యార్థినులకు గుడ్ టచ్ మరియు బాడ్ టచ్, లింగ వివక్ష గురించి, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల చట్టం, నిర్బంధ విద్య హక్కు చట్టం గురించి తెలియ చేస్తూ, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి మాధవి మాట్లాడుతూ ఆడ అయిన మగ అయిన ఎదుటివారు వారి ప్రమేయం లేకుండా ఒంటిమీద చెయ్యి వేయకూడదని, గుడ్ టచ్ మరియు బాడ్ టచ్ లో బాగంగా ఎక్కడ ముట్టుకుంటే మంచి స్పర్శ, ఎక్కడ ముట్టుకుంటే చెడు స్పర్శ తెలియ చేశారు, తల్లితండ్రులు తో సహా, బంధువులు, మిత్రులు కూడా తాకకుడని ప్రదేశములో టచ్ చేస్తే శిక్ష కు అర్హులని, చదువుకునే ప్రదేశములో, బయట ఎక్కడయినా ఎవరైనా తాకితే వెంటనే 1098 చైల్డ్ లైన్, 100 పోలీస్ కు తెలుపాలని, న్యాయవాది కొవ్వూరీ కనక దుర్గ భవాని మాట్లాడుతూ 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు ను షాప్స్ లో , ఇళ్లలో పనికి పెట్టుకొరాదని అలా చేస్తే శిక్ష కు అర్హులని, 18 సంవత్సరాలు నిండకుండా పెళ్ళిళ్ళు చేయకూడదని, ఎవరైనా చేస్తే శిక్ష కు అర్హులని, తెలిపారు,

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్‌కు పుష్కర గ్రహీత అవార్డు వచ్చిన ఒసదర్భంగా శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెలఅచ్యుతరామయ్య అధ్యక్షతన కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు పార్టీల కతీతంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి) మాట్లాడుతూ కమిషనర్ భవానీప్రసాద్ పట్టణ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

## మావుళ్ళమ్మను దర్శించుకున్న ఎండోమెట్ కమీషనర్ సత్యనారాయణ



భీమవరం జనవరి 27 ప్రభాతవార్త : రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాక కమిషనర్ ఎస్. సత్యనారాయణశ నివారం మావుళ్ళమ్మ అమ్మను దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజీ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు,వేదపారాయనుదారులు వేదఆశీర్వచనంఅందచేసినారు.ఈ కార్యక్రమం లో దేవదాయ ధర్మదాయ శాఖ డి.సి.(విజయరాజు) ఆయనవెంట ఉన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు ధర్మకర్తలు ముత్యాల రామారావు, రామాయణం సత్యనారాయణ, చెల్లంగి శేషగిరి, ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ పాల్గొని శేషవస్త్రం ప్రసాదాలు అందించారు.

## కోపల్లే లో వై.సీ.పీ.నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిక

కాళ్ల జనవరి 27, (ప్రభాతవార్త): రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి విజయం సాధించడం ఖాయమని, వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి ఎక్కువమంది వలసలు వస్తున్నారని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని కోపల్లెలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు గుండాబత్తుల నాగేశ్వరరావు , గ్రామ పార్టీ అధ్యక్షులు దంతులూరి ప్రతాప్ రాజు , గ్రామ కార్యదర్శి బుడి వెంకట పరాలు అధ్యక్షతన ఇంటింటికి తెలుగుదేశం, ఇంటింటికి రాంబాబు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు దంతులూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో వైసీపీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. కోపల్లె గ్రామ వైసిపి అధ్యక్షుడు దంతులూరి శ్రీనివాసరాజు, ఉండి ఏఎంసీ డైరెక్టర్ బుంగా ఆదాం డైరెక్టర్ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యే మంతెన రామరాజు సమక్షంలో టిడిపిలోకి చేరారు. టిడిపి కండువా కప్పి ఎమ్మెల్యే మంతెన రామరాజు వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లోకి చేరిన దంతులూరి



శ్రీనివాసరాజు, వైసీపీ సీనియర్ నాయకులు కొవ్వూరి శ్రీనివాసరాజు, ఏఎంసి డైరెక్టర్ బుంగా ఆదాము, కాపా రాజశేఖర్, లంక శ్రీను, లంక గోపి, నక్క వెంకన్న, గండికోట భోగేష్ వారి అనుచరులు శాసనసభ్యులు మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) ఆధ్వర్యంలో పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలో చేరారు. వారిని శాసనసభ్యులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూడి నాగ మణి, ఉప సర్పంచ్ బూడి వెంకట పర్రాలు, క్లస్టర్ ఇంచార్జి తోట ఫణిబాబు, వీరవల్లి శ్రీనివాసరావు, మహాశక్తి టీము సభ్యులు బోధనపు రత్నకుమారి, కొట్టు ఇందిర, తిరుమలశెట్టి లీలావతి, పోతల పద్మ కుమారి, టిడిపి నాయకులు పుప్పాల బుజ్జి, బూడి సత్యనారాయణ, బాలం బాపూజీ, వీరవల్లి సత్యనారాయణ, నాగరాజు, ఆముదాలపల్లి వీరబ్రహ్మం, మంతెన సుబ్బరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి
## బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్

జీలుగుమిల్లి, జనవరి-27, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేసి పార్టీ విజయానికి ప్రతి ఒకరు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండల కేంద్రం జీలుగుమిల్లిలో బిజెపి పోలవరం నియోజకవర్గ సమావేశం నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ శక్తి కేంద్రాల ద్వారా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పార్టీని బలోపేతం చేయడానికి దిశా నిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తన పార్టీ అభ్యర్థుల గెలుపుకు సోపానాలు కానున్నయని అన్నారు. మరో అతిధి బిజెపి జిల్లా ఇంచార్జ్ ఏపీ ఆర్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో మిగిలిన రెండు పార్టీలను ఎదుర్కొని విజయం సాధించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బిజెపి ప్రభుత్వ పథకాల వల్లే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధి చెందిందని అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వ పరిపాలన మధ్య వ్యత్యాసానికి జీలుగుమిల్లి దేవరపల్లి జాతీయ రహదారి ఉదాహరణ అని గుర్తు చేశారు. గతంలో ఈ రాష్ట్ర రహదారి దుస్థితి ఏంటో ఈ ప్రాంత ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి రెండవ తేదీ నుండి తమ పార్లమెంట్ అభ్యర్థి తపన చౌదరి విజయం కోసం జబర్దస్త్ టీం ద్వారా బిజెపి పరిపాలన విధానాలను సంస్కృతిక కార్యక్రమాలు ద్వారా వివరించనున్నామని అన్నార్ను. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాద్, ఎస్టీ మోర్చా నాయకులు మొడియం శ్రీనివాసరావు, నాయకులు కరిబండి నాగరాజు, కోడూరి లక్ష్మీనారాయణ, కొండపల్లి ప్రసాద్, ఏడు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి...

ఉండి. జనవరి27. ప్రభాత వార్త.:మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని భీమవరం మహిళా న్యాయవాదులు గాయత్రి, ఉమారాణి, బాలాజీ, పిలుపునిచ్చారు. ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలు మేరకు భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో ఉండి మండల వెలుగు సమైక్య కార్యాలయం లో డ్వాక్రా మహిళలకు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు లో మహిళ న్యాయవాదులు జి. గాయత్రి , జి. ఉమారాణి హాజరై డ్వాక్రా మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన శనివారం కల్పించారు. మహిళల అక్రమ రవాణా, వ్యాపార, లైంగిక దోపిడీ, గృహింస చట్టం బాధితులకు నష్టపరిహారం, మొదలుకు వాటిపై అవగాహన కల్పించారు. పి. ఎల్.



వి. పాలూరు బాలాజీ మాట్లాడుతూ మానవజాతి అభివృద్ధిలో స్త్రీ మూర్తి కీలకమైనది అన్నారు. సమాజంలో స్త్రీలు పట్ల గౌరవం కలిగి నడుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శేష వేణి, శశికళ భీమవరం కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యార్థుల ప్రతిభ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : గ్లోబల్ ఇండియన్ కౌన్సిల్ జీఐసీ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ స్పెల్ బీ కాంపిటేషన్‌లో నేషన్ రౌండ్‌లో ఉత్తీర్ణత సాధించి, ఇంటర్నేషనల్ స్థాయి ఫైనాన్స్‌కు స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థులు అర్హత సాధించారు. అమెరికాలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో పోటీ పడి ఆన్‌లైన్‌లో జరిగిన ఫైనల్‌లో ముగ్గురు ప్రతిభ విద్యార్థులు సాధించడం విశేషమని ప్రపతిభ స్కూలు ప్రిన్సిపల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి శనివారం విలేఖర్లకు తెలిపారు. టి.మానస జాయ్ (7వ తరగతి), పి.శ్రీరాజ్ (5వ తరగతి) ద్వితీయ స్థానాన్ని సంపాదించి 150 అమెరికన్ డాలర్లు (రూ.12వేలు), జే.జశ్వంత్ (10వ తరగతి) 100 అమెరికన్ డాలర్లు (రూ.8వేలు), ప్రైజ్ మనీ కైవసం చేసుకున్నారని తెలిపారు. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో నివసిస్తున్న జంగారెడ్డిగూడెంకు చెందిన జంగా



నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు నగదు బహుమతులు అమెరికాలోని నార్త్ సౌత్ ఫౌండేషన్ అనుబంధమైన జంగారెడ్డిగూడెంలోని ఇన్ఫినిక్స్ టెక్నాలజీస్ స్పాన్సర్ చేయడం జరిగిందన్నారు. ప్రతిభ స్కూలులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విజేతలకు ఇన్ఫినిక్‌ఎస సంస్థ తరపున గంగాధర్, శ్రీనివాస్ మాస్టార్లు చెక్ రూపంలో నగదు ఇవ్వడం జరిగిందన్నారు. విజేతలు, తల్లిదండ్రులను ప్రతిభ యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు అందరూ విజేతలను అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

## ఆధ్యాత్మిక వేత్త పర్రిపాటి ఇకలేరు

భీమవరం జనవరి 27 ప్రభాతవార్త :ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సంఘసేవకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్రిపాటి నాగేశ్వరరావు శనివారం అనారోగ్య కారణాల వలన స్వగృహం లోనే మరణించారు. నాగేశ్వరావు 11-06-1938 సం.లో యనమదుర్రు గ్రామం లో జన్మించారు.వయస్సు 86సం.లు. వ్యాపార రీత్యా భీమవరం పట్టణంలో స్థిరపడ్డారు. ఈయనకు ముగ్గురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు . ఈయన స%శీ%గీత,నృత్య కళాశాల స్థాపించి అనేక మంది విద్యార్థులు లకు ఉచితంగా శిక్షణ ఇప్పించారు. అనేక అధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గోనేవారు. భీమవరం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా కూడా పనిచేశారు. భీమవరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక పట్టణ కమిటీ కోశాదికారిగా పనిచేశాసారు.



## పెనుమాకలంకలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన కామినేని

మండవల్లి జనవరి 27 (ప్రభాతవార్త) మండలంలోని పెనుమాకలంక గ్రామంలో మాజీ మంత్రి వర్యులు డా కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా సురక్షిత మంచి నీటి వాటర్ ప్లాంట్ నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లేరు సమస్యలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం



లేదు అని మండిపడ్డారు, 5వ కాంటూరు నుంచి 3వ కాంటూరు కి తీసుకు రావాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.ఈ నాలుగు సంవత్సరాలుగా ప్రజలు పడే ఇబ్బందులు , రాజధాని లేని రాష్ట్రం మనదే అని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకపోవడంతో రైతులు నష్టోతున్నారన్నారు. కరెంటు బిల్లుల మోత మోగిస్తోంది , నియోజకవర్గంలో తీవ్రస్థాయిలో అరాచకాలు పెరిపోతున్నాయి అని , సామాజిక న్యాయం పేరుతో బలహీన వర్గాలకు తీవ్ర నష్టం కలుగుతోందని ఈ దుర్మార్గపు పాలన పోవడం లో ప్రజల పాత్ర ఉండాలని అందరూ కలిసికట్టు గా ఈ అరాచక పాలన మీద పోరాడాలని మీ అందరికీ అందుబాటు లో ఉంటాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలే ఏసురాజు, పైడిమర్రి మాల్యాద్రి,కొల్లి బాబి, ముళ్లపూడి సత్తి బాబు, తదితర మిత్రపక్షాల నాయకులు , కార్యకర్తలు , అభిమానులు హాజరైయ్యారు.

## ధర్మారావు ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి

పోడూరు, జనవరి-27, ప్రభాతవార్త: ధర్మారావు ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి అని జీవముగల దేవుని సన్నిధి చర్చి నిర్వాహకులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. పోడూరు మండలం వేడంగిపాలెం గ్రామ కుమ్మరిపాలెం లో శనివారం జీవముగల దేవుని సన్నిధి చర్చికి 25 సిమెంట్ బస్తాలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకురాలు మాట్లాడుతూ చర్చికి అవసరమైన సిమెంట్ బస్తాలను ఎమ్మెల్యే రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను చేస్తున్న రామానాయుడు భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీను, గ్రామ టిడిపి నాయకులు మేడిశెట్టి



బుజ్జి, గుడాల శివప్రసాద్, లంకలపల్లి గంటయ్యనాయుడు తదితర నాయకులూ పాల్గొన్నారు.

# సంతాన సామర్థ్యాన్ని పెంచే జామ !

పచ్చగా నవనవలాడే జామ పండుని చూసి మనసు పారేసుకోనివారెవరో చెప్పండి. అయితే, ఇది రుచిలోనే కాదు.. పోషకాలను శరీరానికి అందించడంలోనూ మేటే, మరి ఈ పోషకాల ప్రయోజనాలు తెలుసుకుందామా !

- జామపండులో పీచు ఎక్కువ. గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువ. అందువల్లే మనకు ఆకస్మాత్తుగా చక్కెర నిల్వలు పడిపోకుండా చేసి సమతుల్యంగా ఉంచుతుంది. అలాగే రక్తపోటునూ అదుపులో ఉంచుతుంది.



ఇందులోని ట్రైగ్లిజరాయిడ్లు చెడు కొవ్వుని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

- జామలో విటమిన్ సి, లైకోపీన్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఇక ఈ పండులో ఉండే మెగ్నీషియం. శరీరం ఇతర పోషకాలను సరిగా స్వీకరించేలా చేస్తుంది.
- జామ శరీరం నుంచి హానికారక ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపి. శరీరంలో క్యాన్సర్ కణాలు వృద్ధికాకుండా అడ్డుకుంటుంది. బ్రెస్ట్ క్యాన్సర్ నిరోధకంగానూ పనిచేస్తుంది.
- ఫైబర్ ఎక్కువగా ఉండే జామపండు జీర్ణ ప్రక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది. ఇక ఇందులోని ఫోలేట్ సంతాన సామర్థ్యాన్ని పెంచితే. ఫోలిక్ యాసిడ్ గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. ❑

## చెలి చిట్కా



దుస్తులపై పడే పరిమ ళాల మర కల్ని తొల గించా లంటే.. ఆప్రాంతంపై వెనిగర్, నీళ్ల కలిపి చల్లండి. కాసేపయ్యాక రుద్ది ఉత్తికితే సరిపోతుంది. ❑

# స్ఫూర్తి నింపిన పద్మాలు

ఒక్క అడుగు ఏం చేయగలదు? మార్పునకు నాంది కాగలదు. వేల జీవితాలను మార్చగలదు. నడిచిన మార్గంలో బలమైన ముద్ర వేయగలదు. అందుకు ఉదాహరణలే ఈ మహిళలు! ఒంటరి భావన వదిలి ముందడుగు వేశారు. తమ తమ రంగాల్లో రాణించారు. స్ఫూర్తిని నింపారు. ఆ కృషికి గుర్తింపే ఈ 'పద్మ' పురస్కారాలు. వారిలో కొందరి గురించి తెలుసుకుందాం..

**రాణి అడిగారనే...** నేను పుట్టింది మచిలీపట్నంలోనే అయినా.. నాలోని కళాకారిణికి ప్రాణం పోసింది. కపిలేశ్వరపురంలోని 'శ్రీసర్వారాయ హరికథా పాఠశాల'. అమ్మా, నాన్న ఇద్దరూ సంగీత విద్వాంసులే ఇంటి విద్య ఒంట పట్టదని బయటే సంగీతం నేర్పిస్తూ.. బిఎ చదివితే మంచి టీచర్ ఉద్యోగం వస్తుందనేవారు నాన్న. అప్పుడు నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. రామానాయుడు పేటలో మేముంటున్న ఇంటికి దగ్గర్లో పెద్దబంగ్లా ఉండేది. అక్కడుండే నా స్నేహితురాళ్లని కలవడానికి వెళ్లి సరదాకి ఓ పాట పాడాను. అది విని పక్కగదిలో ఉన్న కపిలేశ్వరపురం రాణి ఎంతో ముచ్చటపడ్డారు. వాళ్ల ఊళ్లోని హరికథా పాఠశాలలో చేరమని అడిగారు. ఆ విషయం ఇంట్లో చెప్పలేదు నేను. ఎందుకంటే మేం ఆరుగురు పిల్లలం. కుటుంబాన్ని వదిలి వేరే ఊరు వెళ్లడం నాకు ఇష్టం లేదు. నటరాజ రామకృష్ణగారి ఆధ్వర్యంలో ఒక కోర్సు ప్రకారం అక్కడ సంగీతం, సాహిత్యం, నాట్యం, సంస్కృతం నేర్పేవారు. అన్నీ ఉచితం. గొప్పగొప్ప గురువులు ఉండేవారు. .ఉజ్జయినిలో మహాకవి కాళిదాసు ఉత్సవాలు జరుగుతున్నాయి. మీ ఉమతో కుమార సంభవం హరికథా ప్రదర్శన చేయిస్తే బాగుంటుంది అని నటరాజ రామకృష్ణగారే మా స్కూల్‌కి ఫోన్‌చేశారు. అలా అంతర్జాతీయ వేదికపై మొదటిసారి సంస్కృతంలో హరికథా ప్రదర్శన ఇచ్చా. సాహిత్యం, సంగీతం, నృత్యం కలిసిన ఈ కళని చూసి ఎంతో మంది ప్రశంసించారు. ఇది తెలుగువారి ప్రత్యేకం అని తెలిసి ఆశ్చర్యపోయారు. హార్వర్డ్ విశ్వవిద్యాయలంలో, న్యూయార్క్‌లోని వేదిక్



దాలిపర్తి ఉమామహేశ్వరి

కాన్ఫరెన్స్ సహా తానా, ఆటా అంటూ ప్రపంచం మొత్తం పర్యటించా. తెలుగులో 800, సంస్కృతంలో 600 ప్రదర్శనలు ఇచ్చాను. ఇక కొత్తతరం పిల్లలూ ఈ కళలని నేర్చుకోవడానికి ఆసక్తితో ముందుకొస్తున్నారు. అమెరికా, ఆస్ట్రేలియాలో ఉన్న పిల్లలకు ఆన్‌లైన్ వేదికగా సంగీత పాఠాలు నేర్పుతున్నా. ఇక పురస్కారాలంటారా.. సంగీత నాటక అకాడమీ, రాష్ట్రపతి అవార్డులతో సహా ఎన్నో వరించాయి. ఈ పద్మశ్రీ మరింత ప్రత్యేకం.

**లేడీ టార్జాన్....** చామీ దేవి ముర్మును ఝార్ఖండ్ లేడీ టార్జాన్‌గానూ పిలుస్తారు. అలాగని ఈమె పులులతో స్నేహం, ఏనుగులూ, కోతుల వంటి జంతువులతో కబుర్లూ చెబుతుందని కాదు. తమ ప్రాంతంలో టింబర్ మాఫియా, మావోయిస్టుల విధ్వంసంతో కోల్పోయిన పచ్చదనాన్ని తిరిగి తీసుకురావడానికి చేసిన ప్రయత్నం వల్లే ఈ పేరొచ్చింది. చామీది సరైకేలా ఖార్సా వాన్‌లోని భుర్‌సాయ్ గ్రామం. కలప అక్రమ రవాణా, పేదరికంతో మగ్గిపోతోన్న ఊళ్లను చూశాక ఈ నిర్ణయం తీసుకున్నారామె. 1996లో మొక్కలు నాటాలనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బెదిరింపులకు లొంగలేదు. భౌతిక దాడులను లెక్క చేయలేదు. ఒక్కొక్కరిగా మహిళలందరినీ ఏకతాటిపైకి తెచ్చారు. మూడు వేలమందితో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశారు. వీరందరి సాయంతో మద్ది,



చామీ దేవి


వేప, తుమ్మ, యూకలిప్టస్, మామిడి, జామ వంటి పండ్ల మొక్కలనూ నాటారు. వాటర్‌షెడ్‌లూ, చెక్‌డ్యామ్‌లూ నిర్మించుకున్నారు. ఫలితంగా పరిసరాల్లో భూగర్భ జలాలు పెరిగాయి. నర్సరీలు ఏర్పాటు చేసుకున్నారు. వీరి ప్రయత్నాన్ని గుర్తించిన ప్రభుత్వం మేకలూ, కోళ్ల పెంపకంతో పాటు సేంద్రియ సాగుని ప్రోత్సహిస్తోంది. వీటన్నింటి ఫలితంగా సుమారు 30,000 మంది మహిళల జీవితాల్లో మార్పు సాధ్యమయ్యింది. అంతేకాదు, చామీ 'సహయోగి మహిళ' పేరుతో ఎన్జీవోను నిర్వహిస్తూ.. సురక్షిత ప్రసవాలు జరిగేలా చూస్తున్నారు. రక్తహీనత, పోషకాహారలేమి, డ్రావుట్లను అడ్డుకోగలుగుతున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే 2020లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తి అవార్డు ఆమెను వరించింది. 36 ఏళ్ల పాటు శ్రమించి 500 గ్రామాల్లో 28 లక్షలకు పైగా మొక్కలను నాటినందుకే చామీని ఈ ఏడాది పద్మశ్రీ అవార్డు వరించింది.

**బద్ధకంగా గడిపేయాలనుకుంది కానీ....** కెరియర్ అంటూ ఎందుకొచ్చిన పరుగు? హాయిగా పెళ్లి చేసుకొని నచ్చినంతమంది పిల్లల్ని కనేయాలి. వాళ్లని చూసుకుంటూ షాపింగ్‌లు చేసుకుంటూ కాలం వెళ్లదీయాలి చిన్న వయసులో కల్పనా మోర్పారియా కలే ఇది. కొన్ని దశాబ్దాల తర్వాత బ్యాంకింగ్ రంగంపై తనదైన ముద్ర వేస్తారని ఆవిడా ఊహించలేదు. ముంబయికి చెందిన ఈమెకు బిఎస్‌సి పూర్తయ్యి ఇంట్లో ఖాళీగా గడిపితేగానీ అదెంత కష్టమో అర్థంకాలేదు. దీంతో టీచర్ అయ్యారు. అదీ నచ్చ 'లా'లో చేరారు. అప్పుడే పెళ్లయ్యింది. అత్తింటివాళ్ల ప్రోత్సాహంతో పూర్తిచేసి, జీతం లేకుండా ఓ లా సంస్థలో చేరారు. తర్వాత ఐసిఐసిఐలోకి మారడం ఆవిడ జీవితాన్నే మార్చింది. చుట్టూ అనుభవం ఉన్నవాళ్లు. తనేమో ఈ రంగానికి కొత్త, పైగా వేరే విద్యానేపథ్యం. వాళ్లలో వెనకపడొద్దని చాలా కష్టపడ్డారు. ప్రతిఫలంగా పదోన్నతులు వరించాయి. ఆ తత్వానికి ఉన్నత బాధ్యతలు వరించాయి. సుఖంగా ఉన్న ప్రాణం. దీన్ని కష్టపెట్టడమెందుకు అనుకున్నా పైవాళ్లు వినిపించుకోలేదు అనే కల్పన క్యాపిటల్ మార్కెటింగ్ గురించి అభ్యసించడమే కాదు న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఐసిఐసిఐ లిస్ట్ అయ్యేలా చేసి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. తర్వాత జెపి మోర్గాన్‌కి మారి, సిఇఓ అయ్యారు. ఒకప్పుడు బద్ధకంగా గడిపేయాలనుకున్న ఆమె తన నిర్ణయాలతో సంస్థలను దూసుకెళ్లేలా చేయడమే కాదు. ఎంతోమందికి మెంటార్‌గానూ మారారు. రెండేళ్ల క్రితం పదవీవిరమణ చేసిన కల్పన ఇప్పటికీ 'పనే నా జీవితం' అంటారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, బెనెట్ అండ్ కోల్‌మన్ వంటి పలు సంస్థలకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఫార్చ్యూన్ 'ద 50 మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ ఇన్ ఇంటర్నేషనల్ బిజినెస్' జాబితాలో చోటు సహ మరెన్నో పురస్కారాలు అందుకున్న ఈమెకు 'పద్మశ్రీ' ఓ కలికితురాయి లాంటిదే అంటారు ఆమెకు తెలిసినవారంతా. 74ఏళ్ల కల్పన సేవలోనూ ముందే! భారతీ ఫౌండేషన్ తరఫున దేశవ్యాప్తంగా కొన్ని పాఠశాలలను దత్తత తీసుకొని, తిరిగి నిర్మిస్తున్నారు.



కల్పనా మోర్పారియా

**నాట్య పద్మం....** భారత అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మవిభూషణ్ అందుకున్న వారిలో చెన్నైకి చెందిన ప్రముఖ భరతనాట్య నృత్యకారిణి పద్మాసుబ్రహ్మణ్యం ఒకరు. మద్రాస్ ప్రెసిడెన్సీలోని కె.సుబ్రహ్మణ్యం, మీనాక్షి దంపతలుకు జన్మించారామె. తల్లి గొప్ప సంగీత విద్యాంసేరాలు. తండ్రి ప్రముఖ చలనచిత్ర దర్శకుడు. ఆయన స్థాపించిన నృత్యోదయ పాఠశాలలో వజువూర్ బి రామయ్య పిళ్లై దగ్గర ఆమె తొలి అడుగులు పడ్డాయి. తర్వాత దండాయుధపాణి, గౌరీ అమ్మాళ్ దగ్గరా శిష్యరికం చేశారు. పలువురు దేవదాసీల దగ్గర సుమారు 150 ముద్రలను నేర్చుకున్నారు. అప్పుడే నృత్య చరిత్ర. థియరీల మధ్య అంతరం ఉందని భావించి దీనిపై పరిశోధన చేయాలనుకున్నారు. ఆపై ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త పద్మభూషణ్ గ్రహీత కూతుర్ రామకృష్ణన్ శ్రీనివాసన్ మార్గదర్శకత్వంలో సంగీతంలో బ్యాచిలర్ డిగ్రీ, ఎథ్నో మ్యూజికాలజీలో మాస్టర్స్ డిగ్రీ, నృత్యంలో 108 భంగిమలపై పిహెచ్‌డి చేశారు. దేశవిదేశాల్లో ప్రదర్శనలెన్నో ఇచ్చారు. పద్మ ప్రతిభను గుర్తించిన జపాన్, ఆస్ట్రేలియా, రష్యా వంటి పలు దేశాలు ఆమె గౌరవార్థం ఎన్నో



పద్మా సుబ్రహ్మణ్యం

డాక్యుమెంటరీలు, చిత్రాలూ నిర్మించాయి. సమాంతరంగా టివి లక్ష్మణ్, సలీల్ చౌదరిల దగ్గర సంగీతంలో తర్ఫీదు పొందారు. గాయనిగా, సంగీత దర్శకురాలిగా దేశ, విదేశీ భాషల్లో పనిచేశారు.

**ఏనుగుల నేస్తం ...** పశ్చిమ్‌బంగాలోని ఓ గ్రామం. 50కిపైగా ఎనుగులు ఊరిమీద పడి బీభత్సం సృష్టించాయి. వాటిని కట్టడి చేయడానికి ప్రయత్నించిన మావటితోపాటు ప్రజలూ ప్రాణాలు కోల్పయారు. పేరున్న మావటులు, అధికారులు శ్రమిస్తున్నా ఫలితం లేదు. ఏం చేయాలో పాలుపోని సమయంలో వారికి తట్టిన పేరు పార్వతి బారువా. కొన్ని గంటల్లోనే పరిస్థితిని అదుపులోకి తెచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాయి. దేశంలోనే తొలి గేనుగు శిక్షకురాలీమె. అసోం, గౌరీపూర్‌లోని రాజకుంటుంబంలో పట్టారు. నాన్నకి ఏనుగులను పట్టి, శిక్షణ ఇవ్వడమంటే సరదా. అదిచూసి ఆమెకీ ఆసక్తి మొదలైంది. కానీ మావటులంతా మగవారే. అప్పుడు తండ్రి దగ్గరికెళ్లి ఏనుగులకు అమ్మాయిలు శిక్షణ ఇవ్వకూడదా అని అడిగారట పార్వతి. 14 ఏళ్లకే ఏనుగును పట్టి, గురుదక్షిణగా నాన్న ముందు నిలబెట్టారు. తర్వాత రాచరికం పోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడ్డప్పుడూ అవే వాళ్లకి ఆసరా అయ్యాయి. అందుకే వాటిని తన స్నేహితులు అంటారీమె. అడవుల నరికివేతతో ఏనుగులు ఊళ్లలోకి వస్తున్నాయి. మానవాళికీ, వాటికీ మధ్య సామరస్యం ఏర్పరచగలిగితే ఎవరికీ ఇబ్బంది ఉండదు.



పార్వతి బారువా

# నిద్రలోకి జారుకోండిలా..



మన దేశ జనాభాలో 36 శాతం మంది మహిళలు నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక ఒత్తిడి, ఆందోళనలతో నిద్రకు దూరమై ఎంతో మంది మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. నిద్రలేమి సమస్యల నుంచి బయటపడి ప్రశాంతమైన నిద్రలోకి జారుకునేందుకు సహకరిస్తుందీ పరికరం.

**ఎలా వాడాలి ..** ఈ మ్యూస్ బ్యాండ్‌ని సాధారణ హెయిర్ బ్యాండ్‌లానే ధరించాలి. స్మార్ట్‌ఫోన్‌తో అనుబసుదానమై పనిచేస్తుందీ పరికరం. యాప్‌లోకి వెళ్లి, నిర్ణీత సమయాన్ని ఎంచుకుని ధ్యానం అనే ఆప్షన్‌లోకి వెళ్తే చాలు. నెమ్మదిగా మనం ధ్యానం లోకి వెళ్లేందుకు సహకరిస్తుంది. అనవసరపు ఆలోచనలు పోగొట్టి, ప్రశాంతంగా నిద్రపట్టేట్టు చేస్తుంది. ❑

# దేవుడి వాగ్దానం

కొత్త సంవత్సరంలో ప్రవేశించి అప్పుడే నాలుగో ఆదివారంలోకి ప్రవేశించాం. దేవుడి మహాకృపను బట్టి నూతన సంవత్సరంలోకి వచ్చాం. చాలామంది వాగ్దానాలను తీసుకునే ఉంటారు. మనం కూడా కొన్ని తీర్మాణాలు తీసుకుని ఉంటాం. ఈ సంవత్సరంలో బాగా ప్రార్థించాలి, మంచి ఆధ్యాత్మిక జీవితాన్ని అనుసరించాలి, దేవుడికి ఇష్టమైనవిధంగా జీవించాలి వంటి ఎన్నో ఆశయాలు, కోరికలు, తీర్మాణాలతో ప్రవేశించి ఉండవచ్చు. మంచి ఆధ్యాత్మిక జీవితాన్ని కలిగి ఉండాలంటే అది మన శక్తి, బలంపై ఆధారపడి కొనసాగించేది కాదు కానీ, దేవుడిపై పూర్తిగా ఆధారపడినప్పుడు మాత్రమే చేయగలం. మన విశ్వాసం దేవుడిపై పరిపూర్ణంగా ఉన్నప్పుడు, దేవుడిలో ఆనందంగా జీవించగలం. సరే, నూతన సంవత్సరంలో మనకు దేవుడు ఇచ్చిన వాగ్దానాలు నమ్మకమైనవి. 'దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే (ఆమేన్) యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై యున్నవి' (2 కొరంథీ 1:20). వాగ్దానాలను తీసుకున్న వారు, మొదటగా ఆ వాగ్దానాలను దేవుడే మనకు అనుగ్రహించాడని నమ్మాలి. అంతేకాదు ఆ వాగ్దానాన్ని ప్రతిరోజూ దేవుడి సన్నిధిలో ప్రార్థించాలి. వాటిని నిత్యం జ్ఞాపకం చేసుకుంటూ, విజ్ఞానం ద్వారా దేవుడికి విన్నవించుకుంటూ ఉండాలి. అప్పుడే ఆ వాగ్దానం మన జీవితంలో నెరవేరుతుంది. చాలామంది అదొక చిలకజోతిష్యం గా భావించి, అలా తీసుకుని, ఇలా చదివేసి, పక్కన పడేస్తుం టారు. తమకు అనుకూలంగా ఉంటే సంతోషిస్తారు. లేకపోతే మరొక వాగ్దానం తీసుకునేందుకు ప్రయత్నిస్తారు. కొందరు చాలాభక్తిశ్రద్ధలతో ఆ వాగ్దానాలను దేవుడి సన్నిధిలో ప్రార్థిస్తుం టారు. దేవుడు ఒక ఉద్దేశం, ప్రణాళిక మనపట్ల కలిగి ఉన్నాడు కాబట్టే, ముందుగానే మనల్ని బలపరిచేందుకు, ధైర్యపరిచేందుకు వాగ్దానం చేస్తాడు. బాధల్లో ఉన్నవారు అదొక సంతోషకరమైన వాగ్దానంగా భావించాలి. బంధకాల్లో, ఇబ్బందుల్లో, అనారోగ్యం బట్టి నిరాశలో ఉన్నప్పుడు మనల్ని ధైర్యపరిచేవి వాగ్దానాలే. కాబట్టి వాగ్దానం ఏదైనా దాన్ని పరిపూర్ణమైన విశ్వాసంతో దేవుడి సన్నిధిలో ప్రతిరోజూ గుర్తు చేసుకుంటూ, ప్రార్తించాలి. అప్పుడే ఆ వాగ్దానం మనజీవితంలో నెరవేరుతుంది. లేకపోతే ఎలా తీసుకున్నామో అలాగే మరచి పోతాం. ఆ వాగ్దానం మన జీవితంలో నెరవేరాలనే ఆశయంతో పట్టు దలతో దేవుడికి మొక్కుబడి పెట్టుకుందాం.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# రుచుల వేపుళ్లు

**వేపుళ్లు బాగానే ఉంటాయి కానీ.. ఎప్పుడూ ఒకేలా నూనెలో వేయించు కుని తినాలంటేనే విసుగు. అందుకే. ఆ వేపుడు కూరల్నే కాస్త మార్చి ఇలాంటి రుచుల్లో చేసి చూస్తే ఎలా ఉంటుందంటారూ..**

## బీన్స్‌పై


**కావలసినవి :** బీన్స్: పావుకేజీ, కందిపప్పు: అరకప్పు, సెనగపప్పు, పావుకప్పు, ఎండుమిర్చి: అయిదు, నూనె: పావుకప్పు, ఆవాలు: చెంచా, మినపప్పు: చెంచా, కరివేపాకు రెబ్బలు: రెండు, జీలకర్ర: చెంచా, కొబ్బరి తురుము: పావుకప్పు, పసుపు: పావుచెంచా, ఉప్పు : తగినంత.

**తయారీ విధానం :** రెండు గంటల ముందుగా కందిపప్పు, సెనగపప్పును నానబెట్టు కోవాలి. ఆ తరు వాత ఈ రెండు పప్పు లూ, ఎండు మిర్చి, జీలకర్ర, కొబ్బరి తురుము, తగినంత ఉప్పు మిక్సీలో వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకుని పెట్టుకోవాలి. సౌటమీద కడాయి పెట్టి రంఎడు చెంచాల నూనె వేసి అందులో రుబ్బిపెట్టుకున్న మిశ్రమాన్ని వేసి పొడిపొడిగా అయ్యేవరకూ వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు మరో కడాయిని స్టౌమీద పెట్టి మిగిలిన నూనె వేసి ఆవాలు, మినపప్పు, కరివేపాకు వేయించి సన్నగా తరిగిన బీన్స్ వేసి ఒసారి కలిపి కాసిని నీళ్ల చల్లి మూత పెట్టాలి. బీన్స్ మగ్గుతున్నప్పుడు పసుపు, కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. అయిదు నిమిషాలయ్యాక చేసిపెట్టుకున్న పప్పు మిశ్రమాన్ని ఇందులో వేసి కలిపి కూ పొడిపొడిగా అవుతున్నప్పుడు దింపేయాలి.



## దొండకాయ పొడికూర

**కావలసినవి :** దొండకాయలు : పావుకేజి, పచ్చిమిరి : ఒకటి, కరివేపాకు రెబ్బలు: రెండు, ఆవాలు : అరచెంచా, జీలకర్ర : చెంచా, సెనగపప్పు: చెంచా, మినపప్పు: చెంచా, నూనె: రెండు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు: రెండు, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, కారం: అరచెంచా, **పొడికోసం :** సెనగపప్పు మినపప్పు- ఎండుకొబ్బరిపొడి- నువ్వులు: ముప్పావు చెంచా చొప్పున, ఎండుమిర్చి: రెండు, వెల్లుల్లి రెబ్బలు : జీలకర్ర: చెంచా.



**తయారీ విధానం :** దొండకాయల్ని శుభ్రంగా కడిగి.. సన్నని ముక్కల్లా కోసి పట్టుకోవాలి. ఇపుడమసాలాకోసంపెట్టుకున్న పదార్థాలను దోరగా వేయించుకుని ఆ తరువాత పొడి చేసుకోఆలి. స్టౌమీద కడాయిని పెట్టినూనె వేసి.. ఆవాలు, జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, పచ్చిమిర్చి తరుగు,కరివేపాకు, వెల్లుల్లి వేయించుకుని దొండకాయ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అయి నిమిషాలయ్యాక తగినంత ఉప్పు, పసుపు వేసి కలపాలి. దొండకాయ ముక్కలు మెత్తగా మగ్గాక చేసి పెట్టుకున్న మసాలాను మూడు చెంచాలు, ఎండుకొబ్బరిపొడి, కారం వేసిబాగా కలిపి స్టౌవ్ కట్టేయాలి.

## బెండకాయ వేపుడు



**కావలసినవి :** బెండకాయలు: అరకేజీ, సెనగపిండి : మూడు టేబుల్ స్పూన్లు, బియ్యపిండి: రెండు టేబుల్ స్పూన్లు, కారం: ఒకటిన్నర చెంచా, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, నూనె: వేయించేం దుకు సరిపడా, పల్లీలు: పావుకప్పు, ఎండుకొబ్బరిపొడి: పావుకప్పు, కరిపేపాకు రెబ్బలు : రెండు

**తయారీ విధానం :** బెండకాయల్ని కాస్త పెద్ద ముక్కల్లా కోసి పెట్టుకోవాలి. ఈ ముక్కలపైన సెనగపిండి, బియ్యప్పిండి, అరచెంచా కారం, పసుపు, తగినంత ఉప్పు, చాలా కొద్దిగా నీళ్ల చల్లి.. ముక్కలకు పిండి పట్టేలా కలుపుకోవాలి. ఈ ముక్కల్ని కాగుతున్న నూనెలో కొద్దికొద్దిగా వేసుకుంటూ ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. అదే నూనెలో పల్లీలూ, కరివేపాకునూ విడివిడిగా వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు బెండకాయ ముక్కలపై పల్లీలు, కరివేపాకు, మరికొంచెం ఉప్పు, మిగిలిన కారం, ఎండుకొబ్బరి పొడి వేసుకుని అన్నింటినీ కలిపితే సరి.

## ఆలూ మసాలా ఫ్రై ..

**కావలసినవి :** ఉడికించిన బంగాళాదుంపలు : మూడు, నూనె: పావుకప్పు, జీలకర్ర: చెంచా, మినప్పప్పు: అరచెంచా, సెనగపప్పు: అరచెంచా, ఉప్పు, తగినంత, కారం: అరచెంచా, కరివేపాకు రెబ్బలు : రెండు, ఆవాలు: అరచెంచా, పసుపు పావు చెంచా.



**మసాలాకోసం :**
దనియాలు-జీలకర్ర
సొంపు- వాము-గసగసాలు: చెంచా చొప్పున,
ఆవాలు-మిరియాలు: అరచెంచా చొప్పున, దాల్చినచెక్క, చిన్నముక్క,యాలకులు: మూడు, ఎండుమిర్చి : నాలుగు

**తయారీ విధానం :** ముందుగా మసాలాకోసం పెట్టుకున్న పదార్థాలను బాణలిలో నూనెలేకుండా వేయించుకుని పొడి చేసుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె వేసి జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, ఆవాలు, కరివేపాకు వేయించుకుని బంగాళాదుంప ముక్కల్ని వేసి కలపాల. అవి వేగుతున్నప్పుడు తగినంత ఉప్పు, పసుపు, కారం వేసి మరోసారి కలపాలి. తరువాత ఇందులో చేసిపెట్టుకున్న మసాలాపొడిని మూడు చెంచాలు వేసి కలిపి.. కూరముక్కలకు ఆ మిశ్రమం పట్టిందనుకున్నాక దింపేయాలి. ❑



## ట్రిపుల్‌సెంచరీ హీరోపై ఐపిఎల్ జట్ల ఆరా

### రంజీట్రోఫీలో తన్మయ్ అగర్వాల్ 366 పరుగులు

**హైదరాబాద్:** రంజీక్రికెట్‌లో హైదరాబాద్ ఆటగాడు తన్మయ్ అగర్వాల్ చరిత్ర లిఖించాడు. ఫస్ట్‌క్లాస్‌నరకికెట్‌లో అత్యంత వేగమైన ట్రిపుల్‌సెంచరీ సాధించి ప్రపంచ రికార్డు సాధించాడు. రంజీట్రోఫీలో అరుణాచలప్రదేశ్‌తో జరుగుతున్న ఈమ్యాచ్‌లో ఈఘనత సాధించాడు. ఆతడి వీర విహారానికి పలు రికార్డులు బద్దలయ్యాయి. దేశవాళీ క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్‌సెంచరీసాధించిన క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. రంజీట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా నిలిచాడు. తన్మయ్ అగర్వాల్ 181 బంతుల్లో 366 పరుగులుచేసాడు. 119 బంతుల్లో డబుల్‌సెంచరీ సాధించిన ఆతడు 147 బంతుల్లోనే ట్రిపుల్‌సెంచరీ అందుకున్నాడు. 34 ఫోర్లు, 26 సిక్సర్లు బాదేశాడు. అయితే ఇటీవల ఐపిఎల్ వేలానికి మాత్రం జాబితా కాలేకపోయాడు. దుబాయి వేదికగా జరిగిన ఐపిఎల్ వేలంలోకి రాలేదు. గతంలో తన్మయ్ అగర్వాల్‌సన్‌రైజర్స్ జట్టులోసభునయడు. ఆఇంటర్‌స్టేట్ టి20 టోర్నీల్లో సత్తాచాటిన ఆతడిని 2017లో సన్‌రైజర్స్ 10 లక్షలకు తీసుకుంది. 2018లో కూడా జట్టులోనే ఉన్నాడు. అయితే ఒక్కజట్టులో కూడా ఆడలేదు. తర్వాత తన్మయ్‌ను ఆరెంజ్ ఆర్మీ వదిలేసింది. 2022 వేలంలో పరీక్షించుకోగా నిరాశే ఎదురయింది. ఎడమచేతి వాటం టాపార్డర్ బానయటర్ అయిన ఆతడిపై ఏజట్టు ఆసక్తిచూపించలేదు. ఇపుడు ట్రిపుల్‌సెంచరీ హీరోను అందరూ ఆరాతీస్తున్నారు. సన్‌రైజర్స్ తన్మయ్‌ను వదిలేసి పొరపాటుచేసిందని కామెంట్లతో సోషల్‌మీడియాలో హోరెత్తిస్తున్నారు.

# మూడోరోజు ఇంగ్లండ్ జోరు

### భారత్‌పై 126 పరుగుల ఆధిక్యం




**ఉప్పల్(హైదరాబాద్):** భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టులో ఇంగ్లండ్ తొలిరెండురోజులు తేలిపోయినా మూడోరోజు మాత్రతం సత్తా చూపించింది. బౌలింగ్, బానయటింగ్‌లో తన పటిమను చాటిచెప్పింది. యంగ్ బ్యాటర్ ఓలీపోప్ అజేయశతకంతో టీమిండియా ముందు పోరాడే లక్ష్యం నిలిపే దిశగా ఇంగ్లండ్ పయనిస్తోంది. ఓవర్‌నైట్ స్కోరు 421/7తో మూడోరోజు ఆటప్రారంభించిన భారత్ మరో 15 పరుగులు మాత్రమే జోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. జట్టు స్కోరు 436 వద్దే చివరి మూడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ అయింది. దీనితో తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 190 పరుగుల ఆధిక్యం లభించింది. రవీంద్రజడేజా 87 పరుగులచేసి సెంచరీమిస్‌చేసుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్; జోరూట్ నాలుగు వికెట్లు తీసాడు. టామ్ హార్ట్లీ రెండు, రెహాన్ అహ్మద్ రెండు, జాక్ లీచ్ ఒక వికెట్‌తీసారు. అనంతరం భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ధాటిగా బ్యాటింగ్‌చేసింది. తమ జట్టుకు అచ్చొచ్చిన బజ్‌బాల్‌తరహాలో ఇంగ్లీష్ బానయటర్లు పరుగులు రాబట్టారు. దీనితో సుమారు ఐదు రన్‌రేట్‌తోపరుగులు వచానచయి.

అయితే జాక్‌క్రాలీ 31ని ఔట్‌చేయడంతో రవిచంద్రన్ అశ్విన్ భారత్‌కు తొలివికెట్ అందించాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఓలిపోప టీమిండియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నాడు. రెండో వికెట్‌కు డకౌట్‌తో కలిసి 57 బంతుల్లోనే68 పరుగులు జోడించాడు. ఈ దశలోబుమ్రా స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లు తీసి టీమిండియాను పోటీలోకి తెచ్చాడు. డనెట్ 47 పరుగులుచేసి క్లీన్ బౌల్డ్ చేసిన బుమ్రా జోరూట్‌ను రెండు పరుగుల తర్వేత ఎల్బీడబ్ల్యుగా పెవిలియన్ చేర్చాడు. రవీంద్ర జడేజా వేసిన అద్భుతమైన బంతికి జానీ బెయిర్‌స్టో 10 పరుగులుచేసి వికెట్ సమర్పించుకున్నాడు. కెప్టెన్ బెన్‌స్టోక్స్ ఆరుపరుగులేచేసిసింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. దీనితో ఇంగ్లండ్ 163/5తో నిలిచింది. ఇంగ్లండ్ ఆలౌట్ కావడానికి ఎంతోసేపు పట్టదని అంతా భావించారు. కానీ ఓలీపోప్ మొండిగా బ్యాటింగ్‌చేసాడు.

ఈ క్రమంలోనే సెంచరీపూరినతచేసుకున్న పోప్ లీడ్‌ను వందపరుగులు దాటించాడు. బెన్‌ఫోక్స్‌తో కలిసి ఆరో వికెట్‌కు 112 పరుగులుజోడించాడు. చివరిలో ఫోక్స్ 34 పరుగులవదనద ఔట్ అయినా రెహాన్ అహ్మద్16 పరుగులతోకలిసి మరో వికెట్‌పడకుండా జాగ్రతనత పడ్డాడు. మూడోరోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ ఆరు వికెట్ల నష్టానికి 316 పరుగులతోనిలిచింది. ఓలీపోప్ 148 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 126 పరుగుల ఆధిక్యంలోకొనసాగుతోంది.



## 43 యేళ్ల వయసులో రోహాన్ బోపన్న రికార్డ్!

**మెల్‌బోర్న్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతున్న భారత వెటరన్ టెన్నిస్ ఆటగాడు రోహాన్ బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సరికొత్త రికార్డు నమోదుచేసాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి ఈ ఏడాది మెన్స్ డబుల్స్ టైటిల్ నెగ్గాడు. ఆదివారం మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో రోహాన్ బోపన్న మాథ్యూ ఎబ్డెన్‌జోడీ 7-6, 7-5 తేడాతో సిమోన్ బొలెలి ఆండ్రియా వవస్సోరిలపై గెలిచి టైటిల్ నెగ్గింది.

బోపన్నకు తన సుదీర్ఘకెరీర్‌లో ఇదే తొలిగ్రాండ్‌స్లామ్ టైటిల్ కావడం విశేషం. భారత్ తరపున మెన్స్ డబుల్స్ విభాగంలో 2012లో లియాండర్‌పేస్ తర్వాత ఈ టోర్నీలో టైటిల్ నెగ్గిన తొలి భారతీయుడిగా బోపన్న రికార్డులు సాధించాడు. ఈ విక్టరీతో బోపన్న టెన్నిస్‌లో పలు ఘనతలు అందుకున్నాడు. 43 ఏండ్లవయసులోమెన్స్ డబుల్స్ టైటిల్ నెగినగన బోపన్న టెన్నిస్ ఓపెన్ ఎరాలో ఈఘనత సాధించిన సీనియర్‌గా రికార్డుల్లో నిలిచాడు. టెన్నిస్ చరిత్రలో ఇప్పటివరకూ అమెరికా టెన్నిస్ ప్లేయర్ మైక్‌బ్రియాన్ పేరిట ఈ రికార్డు ఉంది. ఆసీస్ ఓపెన్ నెగ్గేనాటికి బోపన్న వయసు 43 ఏళ్ల 329 రోజులు. బోపన్నకు ఇది మూడోగ్రాండ్ స్లామ్ ఫైనల్‌కాగా విజేతగా నిలిచింది మాత్రం ఆసీస్ ఓపెన్ 2024లోనే కావడం విశేషం. 2010లో బోపన్న పాక్ ఆటగాడు ఐమ్ ఉల్‌హాక్‌ఖురేషితో కలిసి యుఎస్ ఓపెన్ ఫైనల్‌చేరాడు.



## గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్న రింకూఫాదర్


**కోల్‌కత్తా:** టీమిండియా నయా ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్న రింకూసింగ్ అత్యంత పేదరికంనుంచి వెలుగులోకి వచ్చాడు. ఐపిఎల్, టి20ల్లో చెలరేగుతూ తన స్థానం సుస్థిరంచేసుకున్నాడు. వచ్చేటి20 ప్రపంచకప్‌లో భారత్‌కుప్రధాన ఆయుధంగా సిద్ధమవుతున్నాడు. అయితే రింకూసింగ్ తండ్రి ఖన్‌చంద్రసింగ్‌కు సంబందించి ఒక విడియో వైరల్ అవుతోంది.

రింకూ తండ్రి గ్యాస్ సిలిండర్లు డెలివరీచేసూనత కనిపించాడు. ఖన్‌చంద్ర సింగ్ గ్యాస్ సిలిండంర్ల సరపజాతోనే తన ఐదుగురుపిల్లలను పెంచి పెద్దచేసాడు. వారిలోమూడో కొడుకు రింకూసింగ్ తన ట్యాలెంట్‌తో టీమిండియా తలుపుతట్టాడు. రింకూభారత జట్టులోకి వచ్చాక కూడాఖన్‌చంద్ర తన వృత్తిని కొనసాగించడంపై నెటిజన్లు ఫిదా అయ్యారు. రింకూఫ్యామిలీ గ్రేట్ అంటూ కామెంట్లు కురిపించారు. కష్టాన్ని నమ్ముకునే వాళ్లకు విజయగర్వం ఉందనడానికి ఇదే నిదర్శనమని హార్ట్‌టచింగ్ విడియో అని అంటున్నారు.

## మహిళా ప్రీమియర్‌లీగ్‌పై లండన్ క్రికెటర్ల సందిగ్ధం

**లండన్:** మహిళలప్రీమియర్ లీగ్ రెండోసీజన్ తేదీలు రావడంతో అన్ని ఫ్రాంచైజీలు లీగ్‌కు సన్నద్ధతపై దృష్టిపెట్టాయి. పలువురు విదేశీక్రికెటర్లు జట్టుతోకలిసేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఇంగ్లండ్‌మహిళానరకికెటర్లకు మాత్రం ఇపుడు అనిశ్చితి ఏర్పడింది. డబ్ల్యుపిఎల్ రెండోసీజన్ ఫిబ్రవరి 23నుంచి మార్చి 17వరకూ జరుగుతుంది. 22 మ్యాచ్‌ల ఈ టోర్నీ ముగిసిన రెండురోజులకే న్యూజిలాండ్‌తో టి20 సిరీస్ ఉంది. ఆ తర్వాత అక్టోబరులో మహిళల టి20 ప్రపంచకప్ జరుగుతుంది. ఒకవేళ డబ్ల్యుపిఎల్‌లో ఆడితే నేరుగా కివీస్‌తో పొట్టిసిరీస్‌లో ఆడాల్సి వస్తుంది. అందుకని దేశానికి ఆడాల లేక వుమన్ ప్రీమియర్‌లీగ్‌నుంచి తప్పుకోవాలా అని ఇంగ్లండ్‌క్రికెటర్లకు అయోమయం పట్టుకుంది. దేశానికే తొలిప్రాధాన్యం ఇవ్వాలని కొందరు పేరొనకంటున్నారు. ఇంగ్లండ్ ప్లేయర్ లారెన్‌బెల్ ఇప్పటికే టోర్నీనుంచి వైదొలిగింది. రెండోసీజన్‌లోయూపివారియర్స్ ఫ్రాంచైజీ తరపున ఆడాల్సిన ఆమె న్యూజిలాండ్ సిరీస్‌కోసం జట్టును వదిలేసింది. ఆమెస్థానంలో శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు జట్టుతో కలుస్తోంది. ఇంగ్లండ్ మహిళానరకికెటర్లలో పలువురు డబ్లునయపిఎల్‌లో ఆడుతున్నారు. అలిసే క్యాప్సే, ఇసీ వాంగ్, నాట్ స్కివర్‌బ్రంట్, హీథర్‌నైట్, సోఫీ ఎకిల్‌స్టోన్, డానీ వ్యాట్‌లు రెండోసీజన్‌లోనూ సత్తాచాటేందుకు ఎదురుచూస్తున్నారు. నిరుడు జరిగిన తొలిసీజన్‌లో ముంబయి ఇండియన్స్ విజయాల్లో నాట్ సీనకవర్‌బ్రంట్, ఈసీ వాంగ్‌కీలక పాత్రపోషించారు. దాంతో ముంబయి ఈ ఇద్దరినీ రిటైన్‌చేసుకుంది.

## ఆసీస్ ఓపెన్ విజేతగా అరెనా సబలెంక



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియన్‌ఓపెన్ విజేతగా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అరినా సబలెంక సాధించింది. చైనా క్రీడాకారిణి జెంగ్ క్విన్‌వెన్‌పై సబలెంక 6-3, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. తొలిసెట్‌లో కాసనత పోరాడిన జెంగ్ తర్వాతచేతులెత్తేసింది.

2013నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను వరుసగా రెండోసారి దక్కించుకున్న తొలి మహిళా ప్లేయర్‌గా సబలెంక రికార్డు సాధించింది. లీనా తర్వాత పదేళ్లలో తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న తొలిచైనా అమ్మాయిగా 21 ఏళ్ల జెంగ్ ఘనత సాధించింది. తుదిపోరులో మాత్రం సబలెంకకు ఎదురు నిలవలేకపోయింది. ఇక టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన ప్లేయర్ సబలెంక కావడం గమనార్హం. ఇపుడు సబలెంక విజేతగా నిలిచింది.

# ఈ సారీ డిజిటల్ బడ్జెట్..

### యాప్, వెబ్‌సైట్‌లలో కేంద్ర బడ్జెట్ ప్రత్యక్షం

**న్యూఢిల్లీ, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది ఆరోసారి. గతేడాది మాదిరిగా ఈ సారీ పేపర్‌లెస్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టనున్నారు. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో తయారుచేసిన ట్యాబ్ ద్వారా మంత్రి బడ్జెట్‌ను చదివి వినిపించనున్నారు. పార్లమెంట్‌లో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని సమాచారం సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేందుకు యూనియన్ బడ్జెట్ అనే వెబ్‌సైట్‌తో పాటు, యాప్‌ను కేంద్రం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బడ్జెట్ ప్రతులను ఎలా చూడొచ్చు? అందులో ఏయే వివరాలు ఉంటాయి? ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత యాప్‌లో బడ్జెట్ పిడిఎఫ్ ప్రతులు విడుదల చేస్తారు. వాటితో పాటు మంత్రి పూర్తి బడ్జెట్ ప్రసంగం, డిమాండ్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లులు, కేటాయింపులు సహా మొత్తం బడ్జెట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను ఈ యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో బడ్జెట్ హైలైట్స్ పేరుతో సెక్షన్ ఉంటుంది. ఇందులో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భం గా అందులోకి ముఖ్యాంశాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటారు. మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టడం పూర్తయిన తర్వాత ప్రసంగానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు సైతం ఇందులో అందు బాటులో ఉంటాయి. డిజిటల్ ఇండియా స్ఫూర్తితో ఆర్థిక వ్యవహారాల శాఖ సూచన లతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ బడ్జెట్ యాప్‌ను డిజైన్ చేసింది. ఆరోగ్యసేతు, ఈకోర్ట్ సర్వీసెస్, మై గవర్నమెంట్ వంటి యాప్‌లను ఎన్ఐసి డిజైన్ చేసింది. ఆండ్రాయిడ్, ఐఒఎస్ ఓఎస్‌లకు అనుగుణంగా ఈ యాప్‌ను తీర్చిదిద్దింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఐఒఎస్ వెర్షన్‌లలో అందుబాటులో ఉంది. ప్లేస్టోర్, యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంగ్లిష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసే ముందు ఇది ఎన్ఐసి రూపొందించిన యాప్ అవునా? కాదా? అనేది తప్పనిసరిగా సరి చూసు కోవాలి.



## ఇ-మార్కెట్లో నంబర్-1గా ఫ్లిప్‌కార్ట్

**ముంబై, జనవరి 27:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ 48శాతం మార్కెట్ వాటా తో ఈ రంగంలో దేశంలో అగ్రగామిగా నిలిచింది. ఈ మేరకు అలయన్స్ బెర్న్‌స్టీన్ తాజా నివేదిక పేర్కొంది. అలాగే దేశంలో అత్యం త వేగంగా వృద్ధి చెందుతున్న ఆన్‌లైన్ కామర్స్ పోర్టల్‌గా 'మీషో' నిలిచింది. బెర్న్‌స్టీన్ నివేదిక ప్రకారం వార్షిక ప్రాతిపదికన ఫ్లిప్‌కార్ట్ 21శాతం వృద్ధి చెందింది. అదే సమయం లో మీషో యూజర్ బేస్ 32 శాతం పెరిగింది.

మరో ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా వినియోగ దారుల వృద్ధి 13శాతానికి పరిమితమైంది. ఫ్లిప్‌కార్ట్‌లో మొబైల్స్ 50శాతం, వస్త్రాలు 30శాతం అత్యధికంగా అమ్ముడవుతున్న కేటగిరీలో నిలిచాయి. ఆన్‌లైన్ స్మార్ట్‌ఫోన్ విభాగంలో 48శాతం, ఫ్యాన్ విభాగంలో 60శాతం వాటాను ఫ్లిప్‌కార్ట్ దక్కించుకుంది. నెలకు సరాసరి 12 కోట్ల యాక్టివ్ యూజర్లతో మీషో వేగంగా అభివృద్ధి చెందు తున్న సంస్థగా నిలిచింది. గత యేడాది కాలంలో ఈ ప్లాట్‌ఫాంపై ఆర్డర్లు 43శాతం వృద్ధి సాధించాయి. మళ్లీ మళ్లీ షాపింగ్ చేసే వినియోగ దారులు 80శాతం ఉండగా, రెవెన్యూ 54శాతంపెరిగింది. నీల్సన్ మీడియా అధ్యయనంలో మాత్రం అమె జాన్ ఇండియా ప్రాధాన్యమైన ఇ-కామర్స్ బ్రాండ్‌గా నిలిచింది. రిలయన్స్‌కు చెందిన అజియో కూడా వినియోగదారులను వేగంగా పెంచు కుంటోంది. యూజర్లపరంగా 30శాతం వాటాను కలిగి ఉంది. ఇదే విభాగంలో యాక్టివ్ యూజర్లపరంగా 50 శాతాని కిపైగా మార్కెట్ వాటాతో ఫ్లిప్‌కార్ట్‌కుచెందిన మింత్రా టాప్ ప్లేస్‌లో ఉంది. కిరాణ సరుకుల విక్రయంలో ఇ-గ్రాసరీ ప్లాట్‌ఫాం బ్లింకిట్ 40శాతం, ఇన్‌స్టామార్ట్ దాదాపు 39శాతం, జెప్టో 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకున్నాయి.




## ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్.. ఇవీ ప్రత్యేకతలు

**ముంబై, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టి రికార్డ్ సృష్టించబోతున్నారు. ఎందుకంటే ఇప్పటివరకూ 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరున ఉంది. ఆయన వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఫిబ్రవరి 1న వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టడంద్వారా నిర్మలా సీతారామన్, మొరార్జీ సరసన చేరనున్నారు. అయితే ఇప్పటి వరకూ అరుణ్‌జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మో హన్ సింగ్ వరుసగా ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టా రు. నిర్మలాసీతారామన్ 2019జులైలో తనమొదటి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఈసారి ప్రవేశపెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మత్రమే. ఇందులో కొత్త పథకాలేవీ ఉండవు. చెప్పాలంటే ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో మొదటి 4 నెలలకూ కేంద్రం చెయ్యబోయే ఖర్చుల కు పార్లమెంట్ ఆమోదం తీసుకోవడానికే ఈబడ్జెట్.


ఆ తర్వాత కొత్తగా వచ్చే ప్రభుత్వం మళ్లీ సాధారణ బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. ఒకవేళ మళ్లీ బిజెపి అధి కారంలోకి వస్తే, మళ్లీ సీతారామనే సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలుంటాయి. ఈ బడ్జెట్‌పై ఏ అంచనాలూ పెట్టుకోవద్దని ఆల్రెడీ నిర్మలా సీతారామన్ ఇదివరకే చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల ముందు వస్తున్న బడ్జెట్ కావడంతో దీనిపై ప్రజల్లో ఆసక్తి ఉంది.

# టాటా, ఎయిర్‌బస్ మధ్య హెలికాప్టర్ డీల్!

**ముంబై, జనవరి 27:** టాటాగ్రూప్, ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ హెలికాప్టర్లను తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా తెలిపారు. స్వదేశీ, స్థానికంగా హెలికాప్టర్లు తయారు చేయడానికి ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా చేసిన అనేక వాగ్దానాలలో భాగంగా రెండు సంస్థలు హెచ్125 హెలికాప్టర్లను తయారు చేయడానికి ఈ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ఫ్రాన్స్, భారతదేశం మధ్య పెరుగుతున్న సంబంధాలు, ముఖ్యంగా రక్షణ, అణుశక్తి, అంతరిక్షంలో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడనున్నాయి. 2023లో మోడీ ఫ్రాన్స్‌లో బాస్టిల్ డే వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు జలాంతర్గామి కొనుగోళ్లు, రాఫెల్ యుద్ధ విమానాల ప్రణాళికలను ఆవిష్కరించారు.




వారు వడోదర సౌకర్యం వద్ద కనీసం 40 సి-295 రవాణా విమానాలను తయారు చేయనున్నారు. దీనిని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ పర్యవేక్షించనుంది. ప్రధాన కాంపోనెంట్ అసెంబ్లీలు, ఏవియానిక్స్, మిషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ హార్నెస్‌ల ఇన్‌స్టాలేషన్, హైడ్రాలిక్ సర్క్యూట్‌లు, ఫ్లైట్ కంట్రోల్స్, డైనమిక్ కాంపోనెంట్స్, ఫ్యూయల్ సిస్టమ్, ఇంజన్‌ల అసెంబుల్ చేయనున్నారు. 'దేశ నిర్మాణనికి హెలికాప్టర్లు కీలకం. 'మేడ్ ఇన్ ఇండియా' సివిల్ హెలికాప్టర్ నమ్మకమైన న్యూ ఇండియాకు చిహ్నంగా ఉండడమే కాకుండా దేశంలో హెలికాప్టర్‌మార్కెట్ యొక్క నిజమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుంది' అని ఎయిర్‌బస్ సిఇఒ గుయిలౌమ్ ఫౌరీ అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.